ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

నిజామాబాద్ fb.com/vaartha

PUBLISHED FROM NIZAMABAD, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

6-12-2022 మంగళవారం సంపుటి : 28 సంచిక : 306, పేజీలు : 10+4 వెల : 6.50

విద్యుత్ వినియోగదారులపై
## రూ.21 వేల కోట్ల భారం
యూనిట్‌కు 10 పైసలు పైగా వడ్డింపు
ఏప్రిల్ 1 నుంచి సర్‌ఛార్జీల అమలు
3లో



ఫాం హౌస్ కుట్ర కేసు:
## సంతోష్, జగ్గుస్వామికి హైకోర్టులో ఊరట
### విచారణ 13కు వాయిదా

**హైదరాబాద్, డిసెంబర్ 5, ప్రభాతవార్త:** రాష్ట్రంలో రాజకీయంగా దుమారం రేపిన ఫాం హౌస్ కుట్ర కేసులో సిట్ నుంచి తాఖీదులు అందుకున్న బిజెపి సీనియర్ నేత బిఎల్ సంతోష్, కేరళకు చెందిన వైద్యుడు జగ్గుస్వామిలకు హైకోర్టులో మరింత ఊరట లభించింది. ఈ కేసులో సంతోష్‌కు ఇచ్చిన తాఖీదులపై ఈ నెల ఐదవ తేదీ వరకు విధించిన స్టేను హైకోర్టు 13వ తేదీ వరకు పొడిగించింది. ఇదే సమయంలో కేరళ వైద్యుడు జగ్గుస్వామికి ఇచ్చిన తాఖీదులపైనా హైకోర్టు స్టే ఇచ్చింది. వీరిద్దరిపై తదుపరి ఆదేశాల వరకు సిట్ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోరాదని ఆదేశించింది. ఎమ్మెల్యేలకు ఎరకేసుగా వున్న ఫాం హౌస్ కుట్ర కేసుకు సంబంధించి సిట్ విచారణ ఓ వైపు కొనసాగుతుండగానే ≫2

## జి20 సదస్సుకు సలహాలివ్వండి
2లో సన్నాహక సదస్సులో ముఖ్యమంత్రులతో ప్రధాని మోడీ

# బిజెపితో 'ఢీ'



### పార్లమెంట్‌లో పోరాటం చేద్దాం
### ఎంపీలకు సిఎం కెసిఆర్ దిశానిర్దేశం
### అభ్యంతరకర బిల్లులను అడ్డుకోవాలని సూచన
### సిబిఐ, ఇడి, ఐటి దాడులపై విపక్షాలతో కలిసి ఆందోళనలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబర్5:** టిఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు బిజెపిపై యుద్ధం కొనసాగించనున్నారు. బుధవారం నుంచి ప్రారంభం కానున్న పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహంపై టిఆర్ఎస్ దృష్టి సారించింది. ఇందులో భాగంగా ముఖ్యమంత్రి కెసిఆర్‌తో లోక్‌సభ,రాజ్యసభ పక్ష నేతలు కె.కేశవరావు, నామా నాగేశ్వరరావుతో పాటు అందుబాటులో ఉన్న పలువురు టిఆర్ఎస్ ఎంపీలు సమావేశమయ్యారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో రాష్ట్రం తరఫున, పార్టీ తరఫున లేవనెత్తాల్సిన అంశాలపై ఎంపీలకు కెసిఆర్ దిశానిర్దేశం చేశారు. ఢిల్లీ పరిణామాలపై సమావేశంలో చర్చించినట్లు తెలుస్తోంది. రాష్ట్రం పట్ల కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కక్ష పూరిత విధానాలను సభలో ప్రస్తావించాలని సూచించినట్లు తెలుస్తోంది. తెలంగాణ అభివృద్ధిని ప్రోత్సహించకుండా ద్వేష పూరితంగా వ్యవహరించడాన్ని సభలో ఎండగట్టాలని పిలుపునిచ్చినట్లు సమాచారం. ఇదే సమయంలో కేంద్రం ఏదైనా ప్రజా వ్యతిరేక బిల్లులు ప్రవేశపెట్టినా, బిల్లుల్లో ఏదైన అభ్యంతరాలు ఉన్నా వాటిని ఎండగట్టాలని, పార్లమెంట్‌లోనే ధర్నా చేసి ఆ బిల్లులు ఆమోదంచెందకుండా అడ్డుకోవాలని సూచించినట్లు సమాచారం. ఇదిలా ఉండగా బిజెపితో ఘర్షణ నేపథ్యంలో టిఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కెసిఆర్ సోమవారం సాయంత్రం ఢిల్లీలో ప్రధాని నరేంద్రమోడీ అధ్యక్షతన జరిగిన అఖిల సమావేశానికి హాజరు కాలేదు. ఢిల్లీ మద్యం స్కామ్‌లో కల్వకుంట్ల కవితకు సిబిఐ నోటీసులు ఇవ్వడం, అంతకు ముందు టిఆర్ఎస్ ఎమ్మెల్యేలకు ఎర కేసులో బిజెపి ప్రధాన కార్యదర్శి బిఎల్ సంతోష్‌కు సిట్ ద్వారా నోటీసులు ఇవ్వడంతో బిజెపి,టిఆర్ఎస్ మధ్యం సంబంధాలు ఘర్షణాత్మకంగా మారిన విషయం తెలిసిందే. రెండుపార్టీలమధ్య యుద్ధం కొనసాగుతోంది. ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పర్యటన నేపథ్యంలో వైఎస్సార్‌సీపీ అధినేత,ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి బిజీగా ఉన్నప్పటికీ ఢిల్లీలో జరిగే అఖిల పక్ష సమావేశానికి హాజరయ్యారు. టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు కూడా సమావేశానికి హాజరయ్యారు. పొరుగు రాష్ట్రమైన ఏపీ నుంచి అధికార ≫7

# గుజరాత్‌లో మళ్లీ బిజెపి హవా

### హిమాచల్‌లోనూ బిజెపిదే ఆధిక్యం
### ఢిల్లీ కార్పొరేషన్‌లో ఆప్ అధికారం!
### ఎగ్జిట్ పోల్స్ అంచనా



సోమవారం అహ్మదాబాద్‌లో ఓటు వేసిన సిరా గుర్తు చూపుతున్న ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, డిసెంబరు 5:** రెండురాష్ట్రాలకు జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కేంద్రంలోను, రెండురాష్ట్రాల్లోను అధికారంలో ఉన్న భారతీయ జనతాపార్టీకే అధికార పగ్గాలుచేపట్టే అవకాశాలున్నట్లు ముందస్తు పోల్ సర్వేలు ప్రకటించాయి. ప్రధానంగా నాలుగుసంస్థలు నిర్వహించిన ఎగ్జిట్‌పోల్స్‌లో గుజరాత్‌లో బిజెపికి మెజార్టీ స్థానాలు దక్కించుకుప అవకాశాలు కనిపిస్తునానయి. అలాగే హిమాచల్ ≫2



సోమవారం వికారాబాద్ ధర్నాలో రేవంత్

## లక్ష మంది రైతులను పొట్టన పెట్టుకున్న పాపం కెసిఆర్‌దే
తెలంగాణ బతుకులపై దాడి జరుగుతోంది: వికారాబాద్ మహాధర్నాలో రేవంత్‌రెడ్డి ఫైర్
6లో

## ఎఫ్ఐఆర్‌లో నా పేరు లేదు..



6న విచారణకు రాలేను..
11,12,14,15 తేదీల్లో అందుబాటులో ఉంటా..
సిబిఐకి కవిత లేఖ
బెయిల్ పిటిషన్ వేసిన శరత్‌చంద్రారెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబర్5:** ఢిల్లీ డిప్యూటీ ముఖ్యమంత్రి మనీశ్ సిసోడియాకు సంబంధించిన లిక్కర్ స్కామ్ కేసులో సిబిఐ నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌లో తన పేరు ఎక్కడా లేదని టిఆర్ఎస్ ఎమ్మెల్యే కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. సిబిఐ తన వెబ్‌సైట్‌లో పొందుపరిచిన ఎఫ్ఐఆర్‌ని క్షుణ్ణంగా పరిశీలించాను. అందులో పేర్కొన్న నిందితుల జాబితాను కూడా చూశాను. దానిలో నా పేరు ఎక్కడా లేని విషయాన్ని తెలియజేస్తున్నాను' అని కవిత పేర్కొన్నారు. సిబిఐకి కేంద్ర హోం శాఖ చేసిన ఫిర్యాదు కాపీతో పాటు దాని ఆధారంగా నమోదు చేసిన ఎఫ్ఐఆర్ కాపీని తనకు అందించాలని కోరుతూ ఎమ్మెల్సీ కవిత సిబిఐకి లేఖ రాసిన విషయం తెలిసిందే. దానికి స్పందించిన సిబిఐ అధికారులు ≫2





సోమవారం తిరుమలలో ధ్వజస్తంభం వద్ద మొక్కుతున్న రాష్ట్రపతి ముర్ము



సోమవారం గాంధీనగర్‌లో ఓటు వేసేందుకు వచ్చిన ప్రధాని మోడీ తల్లి హీరాబెన్



అహ్మదాబాద్‌లో ఓటు వేసిన సిరా గుర్తు చూపుతున్న అమిత్‌షా

# హైకోర్టులో ఊరట

≫ మరోవైపు ఈ కేసులో సిట్ నుంచి సిఆర్‌పిసి 41 సెక్షన్ కింద నోటీసులు అందుకున్న వారు వరుసగా కోర్టులను ఆశ్రయించి ఊరట పొందడం కొనసాగుతూనే వుంది. ఈ కేసుకు సంబంధించి సిట్ నుంచి తాఖీదులు అందుకున్న వారిలో న్యాయవాదులు శ్రీనివాస్, ప్రతాప్ గౌడ్, నందకుమార్ సతీమణి చిత్రలేఖ, ఎన్‌జిఓ సంస్థ ప్రతినిధి విజయ్ కుమార్‌లు ఇంతవరకు వి చారణకు హాజరవడం తెలిసిందే. ఇదే సమయంలో ఈ కేసులో కీలక అనుమానితులుగా వుండి ఆ తరువాత నిందితులుగా మారిన బిజెపి సీనియర్ నేత బిఎల్ సంతోష్, కేరళకు చెందిన వైద్యుడు జగ్గుస్వామి, అదే ప్రాంతానికి చెందిన బిడిజెఎస్ అధ్యక్షుడు తుషార్ వెల్లపల్లిలు విచారణకు హాజరు కాకుండా హైకోర్టును ఆశ్రయించడం విది తమే. వీరంతా గత నెల చివరి వారంలోనే విచారణకు రావాల్సి వున్నా అనారోగ్య కారణాలు, రాజకీయ కారణా లను చూపుతూ గడువు కోరడంతో పాటు సిట్ తాఖీ దులపై స్టే ఇవ్వాలని కోర్టులను ఆశ్రయించి ఊరట పొందారు. ఇందులో మొదట సంతోష్‌కు ఊరట లభించగా ఆ తరువాత తుషార్‌కు, చివరగా సోమవారం నాడు జ గ్గుస్వామికి ఊరట లభించింది. సంతోష్, జగ్గుస్వామిల పిటిషన్‌లను హైకోర్టు సోమవారం నాడు విచారించిన సందర్భంగా ఆసక్తికర పరిణామాలు చోటుచేసుకున్నాయి. మొదట సంతోష్‌కు ఇదివరకే ఇచ్చిన స్టేను ఈ నెల 13వ తేదీ వరకు పొడిగించిన హైకోర్టు అనంతరం జగ్గుస్వామికి కూడా స్టే ఇచ్చింది. ఈ కేసులో తుషార్‌కు జగ్గు స్వామి మధ్యవర్తిగా వ్యవహరించినట్లు సిట్ అధికారుల విచారణలో తేలడం తెలిసిందే. అయితే దీనిని జగ్గుస్వామి, తుషార్‌లు ఖండించారు. ఈ నేపథ్యంలోనే వీరికి సిఆర్‌పిసి 41 కింద సిట్ అధికారులు నోటీసులు జారీ చేయగా ఈ నోటీసులను పురస్కరించుకుని విచారణకు వెళితే పోలీసులు ఏవైనా కారణాలు చూపి అరెస్టు చేసే వీ లుందని సంతోష్, జగ్గుస్వామి, తుషార్‌లు హైకోర్టును ఆశ్రయించి ఊరట పొందారు. మరోవైపు ఇదే కేసులో జగ్గుస్వామి అనుచరులు ముగ్గురు కేరళ హైకోర్టును ఆశ్ర యించి ఊరట పొందడం గమనార్హం.

**స్టే ఎత్తివేతకు న్యాయ నిపుణులతో ఉన్నతాధికారుల సమాలోచనలు**

ఇదిలావుండగా ఫాం హౌస్ కుట్ర కేసులో సిఆర్‌పిసి 41 కింద నోటీసులు అందుకున్న వారు వరుసగా హైకోర్టుల నుంచి స్టేలు పొందడంతో దీనిపై తదుపరి ఎలా వ్యవహరించాలనే దానిపై పోలీసు ఉన్నతాధికారులు మల్లగుల్లాలు పడుతున్నారు. హైకోర్టులో స్టే పొందిన ముగ్గురి విషయంలో కోర్టులోనే తేల్చుకునేందుకు ఉన్నతాధి కారులు సిద్ధమవుతున్నారు. వీరికి అందిన స్టేను హైకోర్టులో ఎత్తివేసేలా చర్యలకు వారు ఉపక్రమిస్తున్నారు.

ఈ విషయంలో న్యాయ నిపుణులతో ఉన్నతాధికారులు స మాలోచనలు జరుపుతున్నారు. దీనిపై రెండు మూడు రోజుల్లో హైకోర్టులో పోలీసు శాఖ తరపున పిటిషన్ దాఖలు చేసే వీలుంది. హైకోర్టు సిట్ తాఖీదులపై స్టే విధిం చడంతో పాటు విచారణకు తప్పనిసరిగా హాజరుకావాలని ఆదేశించినా ఇప్పటి వరకు ముగ్గురు రాకపోవడంపై ఉన్నతాధికారులు తీవ్రంగా పరిగణిస్తున్నారు. ఇదే విషయా న్ని హైకోర్టు దృష్టికి తెచ్చేందుకు ఉన్నతాధికారులు నిర్ణయించారు. స్టే పొందిన వారు తప్పకుండా సిట్ విచారణకు హాజరయ్యేలా హైకోర్టు నుంచి ఆదేశాలు పొందేందుకు ఉన్నతాధికారులు కసరత్తులు చేయసాగారు.

**గుజరాత్ మొత్తంస్థానాలు 182**

| సంస్థసర్వే | బిజెపి | కాంగ్రెస్ | ఆప్ |
|---|---|---|---|
| న్యూస్‌ఎక్స్ జన్‌కీబాత్ | 117:140 | 34:51 | 6:13 |
| రిపబ్లిక్‌టివి, పిమార్క్ | 128:148 | 30:42 | 2:10 |
| టివి9 గుజరాతి | 125:130 | 40:50 | 3:5 |
| మొత్తం సగటు | 131ప్లస్32 | 41 మైనస్37 | 7 ప్లస్7 |

**హిమాచల్‌ప్రదేశ్: మొత్తంస్థానాలు 68**

| సంస్థ సర్వే | బిజెపి | కాంగ్రెస్ | ఆప్ |
|---|---|---|---|
| న్యూస్‌ఎక్స్ జన్‌కీబాత్ | 32:40 | 27:34 | 0 |
| రిపబ్లిక్‌టివి పిమార్క్ | 34:39 | 28:38 | 0:1 |
| టైమ్స్‌నౌ: ఇటిజి | 34:32 | 28:33 | 00 |
| జీన్యూస్ బార్క్ | 35:40 | 20:25 | 0:3 |
| పోల్‌సర్వే సగటు | 37 | 28 | 0 |

**ఢిల్లీ మున్సిపల్ ఎన్నికలు: మొత్తం వార్డులు 250**

| సంస్థ సర్వే | బిజెపి | కాంగ్రెస్ | ఆప్ |
|---|---|---|---|
| ఆజ్‌తక్,యాక్సిస్ మై ఇండియా | 69:91 | 3:7 | 149:171 |
| న్యూస్ ఎక్స్,జన్‌కీబాత్ | 70:92 | 04:07 | 159:175 |
| టైమ్స్‌నౌ, ఇటిజి | 84:94 | 6:10 | 146:156 |

# మళ్లీ బిజెపి హవా

≫ ప్రదేశ్‌లో కూడా బిజెపికే అధికారం చేపట్టే అవకాశాలు మెండుగా ఉన్నాయి. ఇక ఢిల్లీ మున్సిపల్ ఎన్నికల్లో మాత్రం ఆమ్ ఆద్మీపార్టీ తన జెండా ఎగురవేస్తోంది. రెండురాష్ట్రాల్లోను బిజెపి తర్వాత ఆప్ పనితీరు అంతగా కనిపించలేదు. ఎన్నికల్లో కూడా ఆమ్ ఆద్మీకి ఓటర్లలో ఆదరణ తక్కువగానే ఉన్నట్లు కనిపిస్తోంది. గుజరాత్‌లో మొత్తం 182 స్థానాలకుగాను మెజార్టీ 92 స్థానాల్లో ఉంటుందని, హిమాచల్‌ప్రదేశ్‌లో 68 స్థానాలకుగాను 35స్థానాల్లో ఆధిక్యం ఉంటుందని తెలుస్తోంది. ఇక ఢిల్లీ మున్సిపల్ ఎన్నికల్లో 250 స్థానాలకుగాను ఆమ్ ఆద్మీపార్టీకి 155 స్థానాలుంటాయని తేలింది. ప్రధాని నరేంద్రమోడీ, హోంమంత్రి అమిత్‌షాల స్వరాష్ట్రం అయిన గుజరాత్‌లో ఈసారికూడా బిజెపికే అకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. మొత్తం 182 స్థానాల్లో 92స్థానాలు దక్కించుకోగలదని అంచనా.

వివిధసంస్థలన్నీ సగటున చేసిన పోల్‌షర్వేలో 131స్థానాలు బిజెపికే వస్తాయని, 41 స్థానాలు కాంగ్రెస్‌పార్టీకి ఏడుస్థానాలు ఆమ్ ఆద్మీపార్టీకి ఇతరులు మూడుస్థానాలు దక్కించుకుంటాయని తెలుస్తోంది. ఢిల్లీ మున్సిపల్ ఎన్నికల్లో మాత్రం ఆమ్ ఆద్మీపార్టీకి మెజార్టీస్థానాలు లభిస్తున్నాయి.

మొత్తం 250 వార్డుల్లో 155కిపైగా వార్డుల్లో ఆప్ గెలుస్తుందని, బిజెపికి 84 స్థానాలు మాత్రమే లభిస్తాయని చెపుతున్నారు. హిమాచల్‌ప్రదేశ్‌లో ఎప్పుడూ కాంగ్రెస్ బిజెపిలకే అధికారం కట్టబడెతూ వచ్చారు. ఈసారి ఆమ్ ఆద్మీపార్టీ పోటీలోనిలిచింది. దీనితో ఇక్కడ ముఖాముఖీ పోటీ అనివార్యం అయింది. వివిద సంస్థలునిర్వహించిన ఎగ్జిట్‌పోల్స్ వివరాలు ఇలా ఉన్నాయి.

# 16న నడ్డా రాక

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబర్5:** ఈనెల 16న రాష్ట్రానికి బిజెపి జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా రానున్నారు. కరీంనగర్‌లో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ పాదయాత్ర ముగింపు సభలో నడ్డా పాల్గొనున్నారు. రాష్ట్ర బిజెపి నాయకులు నడ్డా అపాయింట్మెట్ కోరడంతో 16న ఫిక్స్ చేసినట్లు తెలుస్తోంది. మరోవైపు రాష్ట్రంలోని జిల్లాల బిజెపి నేతలతో బండి సంజయ్ వరుస సమీక్షలు నిర్వహిస్తున్నారు.

# ఎఫ్ఐఆర్‌లో నా పేరు లేదు..

≫ ఈ-మెయిల్ ద్వారా సమాధానం ఇస్తూ ఎఫ్ఐఆర్ కాపీ వెబ్‌సైట్‌లో ఉదని సమాధానం ఇచ్చారు. దీంతో తాను ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్న నిందితుల పేర్లతో సహా అన్ని అంశాలను క్షుణ్ణంగా పరిశీలించానని,కానీ అందులో తన పేరు ఎక్కడా లేదని కల్వకుంట్ల కవిత సోమవారం ఉదయం సిబిఐ అధికారి రాఘవేంద్ర వస్తకు లేఖ రాశారు. ముందే ఖరారైన కార్యక్రమాల వల్ల ఈనెల 6వ తేదీనా తాను సిబిఐ అధికారులను కలుసుకోలేనని సమాచారం ఇచ్చారు. ఈనెల 11,12,14,15వ తేదీల్లో మీకు అనువైన ఏదైనా ఒక రోజు హైదరాబాద్‌లో తన నివాసంలో సమావేశం కావడానికి అందుబాటులో ఉంటానని తెలిపారు. తేదీని ఖరారు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా తాను చట్టాన్ని గౌరవించే వ్యక్తినని, దర్యాప్తునకు సహకరిస్తానని ఎమ్మెల్సీ కవిత పునరుద్ఘాటించారు. దర్యాప్తునకు సహకరించడానికిగానూ పైన పేర్కొన్న తేదీల్లో ఒక రోజు సమావేశం అవుతానని లేఖలో తెలిపారు.

ఢిల్లీ లిక్కర్ పాలసీ విషయంలో తాను కోరిన డాక్యుమెంట్లు సిబిఐ నుంచి అందిన తర్వాతే సంస్థ అధికారులను కలిసే తేదీని ఖరారు చేయాలని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నిర్ణయించుకున్నారు. సిబిఐ నోటీసులు,ఇతర పరిణామాలపై ప్రగతి భవన్‌లో శనివారం ముఖ్యమంత్రి కెసిఆర్‌తో సుదీర్ఘంగా భేటీ అయిన కవి,అదివారం మరోమారు సిఎంను కలిశారు. సిబిఐ నుంచి కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు అంది. న్యాయ నిపుణులతో చర్చించిన తర్వాతే తేదీపై ఒక నిర్ణయానికి రావాలని ఆమె బావిస్తున్నట్లు సమాచారం. కాగా కవిత రాసిన లేఖకు ఆదివారం రాత్రి వరకు సిబిఐ నుంచి ఎలాంటి తిరుగు సమాధానం రాలేదని టిఆర్ఎస్ వర్గాలు వెల్లడించాయి. కెసిఆర్‌తో భేటీ తర్వాత కవిత... ఆలేరు నియోజకవర్గ కేంద్రంలో జరిగిన ఓ వివాహ వేడుకకు హాజరయ్యారు. కాగా సోమవారం ఉదయం సిబిఐ నుంచి తిరుగు సమాధానం వచ్చింది. కవిత అడిగిన ఎఫ్ఐఆర్ కాపీ వెబ్‌సైట్‌లో ఉందని ఈ-మెయిల్ ద్వారా ఆమెకు సమాధానం ఇచ్చారు.దీంతో ఆమె ఎఫ్ఐఆర్ కాపీని చూసిన తర్వాతే స్పందిస్తూ ఎఫ్ఐఆర్ కాపీలో పేర్కొన నిందితుల జాబితాలో తన పేరు ఎక్కడా లేదని, అందుకనే మంగళవారం తాను సిబిఐ విచారణకు హాజరు కాలేదనని పేర్కొన్నారు. దానికి బదులుగా మరో తేదీలలో హాజరై విచారణకు సహకరిస్తానని పేర్కొన్నారు.

**ఢిల్లీ లిక్కర్ స్కాం: బెయిల్ పిటిషన్ వేసిన శరత్‌చంద్రారెడ్డి**

ఢిల్లీ లిక్కర్ స్కాంలో వ్యాపారవేత్త శరత్‌చంద్రారెడ్డి ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టులో బెయిల్ పటీషన్ దాఖలు చేశారు. ఇక ఈ కేసులో నిందితులుగా ఉన్న బినోయ్‌బాబు, శరత్‌చంద్రారెడ్డి జ్యుడీషియల్ కస్టడీ గడువు ముగిసింది.దీంతో వారిద్దరిని సోమవారం కోర్టులో హాజరుపరిచారు. కేసును విచారిస్తున్న న్యాయమూర్తి ఎంకే నాగ్‌పాల్ సెలవులో ఉన్నందన... ఇద్దరిని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మరో జడ్జి వికాసు ధుల్ ఎదుట ప్రవేశపెట్టారు. శరత్‌చంద్రారెడ్డి విచారణ పెండింగ్‌లోఉందని,ఆయనపై ఇంకా చార్జిషీట్ దాఖలు చేయలేదని కోర్టుకు ఈడీ తెలిపింది. వాదనలు విన్న న్యాయమూర్తి..... బినోయ్‌బాబు, శరత్‌చంద్రారెడ్డిల జ్యుడీషియల్ కస్టడీ గడువును డిసెంబర్ 19 వరకు పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. డిసెంబర్ 13న మధ్యాహ్నం 2 గంటగలకు రౌస్ అవెన్యూ కోర్టులో కేసు తదుపరి విచారణ జరుగుతుందని తెలిపారు.

**SINGAM KUIL YELLOW MONDAY**
DrawDate on:05/12/22

DAY - SINGAM SERIES Dr No:164
1st Prize Rs.100000/- 259837
2nd Prize Rs.7000/- 97176
3rd Prize Rs.3500/-
21539 39562 41082 44511 54919
55549 59312 76429 83430 96494
4th Prize Rs.200/-
0191 1709 3279 5192 5290 6413 6805
8059 9027 9826
5th Prize Rs.100/-
0813 1881 2960 3012 3387 4240 4564
7804 8725 9599
6th Prize Rs.50/-
0013 1644 3040 4517 6125 7175 8781
0021 1678 3144 4610 6147 7221 8807
0205 1735 3198 4658 6182 7265 8912
0407 1924 3351 4708 6222 7370 8960
0441 1959 3564 4761 6291 7433 9416
0800 2112 3573 4787 6321 7633 9543
0824 2134 3652 5250 6360 7961 9596
0877 2141 3654 5397 6477 7963 9689
0907 2290 3827 5644 6660 8024 9720
1136 2357 3975 5668 6823 8051 9847
1170 2405 4068 5739 6846 8314
1196 2562 4152 5946 6963 8432
1392 2718 4187 5969 6972 8520
1413 2810 4189 6004 6982 8525
1420 2955 4467 6110 6985 8748

DAY - KUIL SERIES Dr No:164
1st Prize Rs.100000/- 728395
2nd Prize Rs.7000/- 36978
3rd Prize Rs.3500/-
15516 36604 44859 61478 64531
69113 69169 92862 94665 98631
4th Prize Rs.200/-
2038 2149 4195 4448 6040 6073 8066
8345 8801 9659
5th Prize Rs.100/-
0836 1487 3056 3262 4255 4835 6936
7261 7683 9382
6th Prize Rs.50/-
0077 1263 2080 3537 5626 7741 8940
0118 1376 2116 3732 5747 7832 8953
0152 1501 2389 3997 5911 7866 9072
0261 1576 2483 4251 6088 7867 9330
0282 1579 2557 4276 6210 7878 9341
0297 1603 2597 4278 6216 7936 9528
0403 1618 2803 4329 6360 7981 9697
0694 1639 2870 4494 6460 7995 9735
0785 1744 2898 4554 6484 8042 9774
0812 1764 3057 4776 6850 8149 9904
0906 1768 3219 4951 7105 8156
0941 1786 3245 5162 7533 8526
0959 1800 3377 5209 7567 8718
0992 1900 3385 5328 7642 8808
1223 2036 3442 5408 7715 8815

**ROSA DEER ROYAL MONDAY**
DrawDate on:05/12/22

DAY - ROSA SERIES Dr No:164
1st Prize Rs.100000/- 962426
2nd Prize Rs.7000/- 67567
3rd Prize Rs.3500/-
04334 04812 09427 37741 49343
60880 65138 70807 74427 89441
4th Prize Rs.200/-
0247 2982 4182 4685 4964 6004 7293
7600 9136 9293
5th Prize Rs.100/-
1004 1544 1685 2845 4187 4244 5925
6783 7921 8892
6th Prize Rs.50/-
0002 2237 3212 4054 6160 8032 9463
0003 2273 3247 4061 6521 8097 9552
0212 2324 3332 4120 6535 8230 9564
0276 2378 3339 4314 6577 8326 9640
0489 2604 3551 4488 6639 8456 9677
0808 2643 3560 4600 6650 8601 9765
0849 2648 3589 4897 6652 8660 9786
0970 2726 3608 4920 6850 8752 9839
1152 2740 3712 4938 6979 8784 9923
1406 2772 3728 5102 7140 8794 9927
1827 2926 3741 5117 7173 8958
1916 3058 3852 5494 7260 9139
1966 3080 3867 5563 7539 9242
1998 3083 3870 5779 7683 9305
2045 3183 4014 5997 7693 9359

DAY - DEER SERIES Dr No:164
1st Prize Rs.100000/- 689879
2nd Prize Rs.7000/- 10849
3rd Prize Rs.3500/-
09853 15447 28133 40973 43768
56957 57438 58403 61355 97659
4th Prize Rs.200/-
0173 0354 2692 3388 4261 4302 4847
5563 6194 8363
5th Prize Rs.100/-
1292 1453 2100 2830 3146 3151 4052
5592 8425 9544
6th Prize Rs.50/-
0047 1038 2110 2989 5016 6921 9005
0076 1102 2136 3228 5093 6944 9024
0134 1154 2246 3580 5144 7045 9045
0358 1243 2374 3668 5194 7151 9058
0369 1274 2465 3675 5426 7539 9148
0445 1317 2528 4060 5729 7936 9195
0477 1336 2576 4144 5778 8178 9353
0484 1358 2753 4163 5895 8277 9359
0506 1485 2789 4347 5967 8334 9484
0706 1489 2794 4380 6040 8495 9662
0722 1571 2849 4581 6235 8502
0762 1816 2895 4690 6314 8766
0829 1915 2931 4852 6338 8778
0835 1935 2945 4876 6385 8823
0840 2021 2946 4914 6441 8958

**THANGAM VAIRAM LUCK MONDAY**
DrawDate on:05/12/22

DAY - THANGAM SERIES Dr No:164
1st Prize Rs.100000/- 315352
2nd Prize Rs.7000/- 87424
3rd Prize Rs.3500/-
04356 08843 20335 35120 39729
64362 85180 87201 88139 96069
4th Prize Rs.200/-
1219 1332 1779 3422 3920 4647 6986
7098 8235 9879
5th Prize Rs.100/-
0293 2030 2983 3761 4216 5709 7985
8596 9021 9999
6th Prize Rs.50/-
0049 1322 2831 4110 6034 7209 8661
0145 1359 3010 4238 6226 7221 9188
0172 1504 3050 4247 6296 7352 9216
0380 1578 3130 4624 6305 7442 9280
0383 1648 3211 4681 6363 7454 9284
0684 1687 3246 4961 6398 7663 9377
0704 1781 3258 5173 6488 7836 9460
0855 1793 3364 5273 6497 7948 9489
0904 1850 3445 5394 6529 8021 9563
0908 2025 3593 5416 6744 8081 9784
0931 2171 3657 5564 6772 8129
0967 2196 3728 5601 6923 8218
1014 2270 3932 5842 6969 8231
1207 2611 3933 5929 7009 8399
1313 2719 3977 5944 7127 8570

DAY - VAIRAM SERIES Dr No:23
1st Prize Rs.50000/- 117954
2nd Prize Rs.7000/- 08809
3rd Prize Rs.3500/-
02293 02657 08783 09204 11603
27930 34674 39629 45317 92775
4th Prize Rs.200/-
2712 3197 4250 4913 5353 6054 7844
8974 9810 9955
5th Prize Rs.100/-
0324 1232 1665 1927 3743 3757 6222
7696 8792 9438
6th Prize Rs.50/-
0031 0767 2826 4234 6268 7413 8877
0124 1045 2930 4418 6280 7425 8912
0131 1151 2946 4554 6339 7509 9015
0338 1274 2963 4566 6408 8093 9061
0376 1343 3019 4777 6543 8182 9413
0404 1361 3055 4901 6595 8223 9431
0422 1366 3085 4978 6717 8332 9440
0451 1626 3223 5000 6774 8399 9679
0460 1743 3238 5168 6831 8422 9782
0489 1796 3465 5241 6895 8506 9921
0514 1948 3484 5297 6972 8528
0575 2061 3941 5866 7056 8553
0638 2373 4005 5875 7101 8649
0664 2710 4025 5895 7157 8709
0754 2736 4048 5917 7274 8806

**NALLANERAM MANI LUCK MONDAY**
DrawDate on:05/12/22

DAY - NALLANERAM SERIES Dr No:164
1st Prize Rs.50000/- 177296
2nd Prize Rs.7000/- 23242
3rd Prize Rs.3500/-
03822 07270 36057 40064 46369
51936 60813 77383 81981 95458
4th Prize Rs.200/-
0908 2827 3141 3531 4669 5329 6164
6641 8075 8857
5th Prize Rs.100/-
0738 1144 2331 3079 3789 3998 4487
6567 8415 8998
6th Prize Rs.50/-
0020 1095 3137 4639 5470 7033 8995
0133 1198 3447 4734 5601 7069 9158
0165 1305 3518 4737 5609 7453 9332
0264 1352 3656 4889 5696 7591 9356
0304 1407 3731 4903 5753 7633 9420
0403 1777 3791 4908 5952 7660 9479
0476 1874 3854 4925 6015 7868 9503
0487 1918 3893 4977 6477 7930 9627
0531 1921 3894 5131 6796 8043 9923
0623 2145 3954 5133 6840 8086 9984
0784 2373 3979 5175 6879 8157
0816 2509 3993 5252 6951 8201
0866 2867 4009 5291 6971 8503
0939 3019 4120 5321 6975 8664
0977 3086 4297 5398 6984 8747

DAY - MANI SERIES Dr No:23
1st Prize Rs.50000/- 462973
2nd Prize Rs.7000/- 84555
3rd Prize Rs.3500/-
07472 15956 42464 49667 57586
60663 65358 69323 83637 92143
4th Prize Rs.200/-
0339 1583 2559 4201 5319 5505 5650
5819 8194 9510
5th Prize Rs.100/-
0076 0360 1327 3163 3946 4617 5608
6092 8466 9552
6th Prize Rs.50/-
0029 1639 3142 4771 6538 7670 8992
0138 1773 3280 4913 6578 7855 9190
0142 1926 3376 5006 6601 8048 9264
0178 2188 3455 5008 6759 8275 9289
0181 2237 3458 5205 6804 8283 9332
0204 2438 3472 5340 6826 8312 9584
0367 2443 3484 5500 6836 8316 9594
0508 2637 3822 5578 6942 8482 9656
0783 2654 4032 5737 7028 8501 9787
0843 2706 4080 5964 7065 8584 9860
0901 2731 4136 5974 7077 8585
1081 2743 4179 5981 7188 8804
1459 2800 4361 6055 7554 8893
1487 2904 4468 6110 7600 8949
1607 3120 4584 6471 7602 8950

**KUMARAN VISHNU SUN MONDAY**
DrawDate on:05/12/22

DAY - KUMARAN SERIES Dr No:164
1st Prize Rs.50000/- 935198
2nd Prize Rs.7000/- 22970
3rd Prize Rs.3500/-
02241 03377 40884 41952 46369
72316 77028 87147 88101 88718
4th Prize Rs.200/-
0338 3547 3802 5609 6210 6304 6793
7461 7564 9689
5th Prize Rs.100/-
0668 1013 1015 1124 1338 1696 2196
2872 8969 9813
6th Prize Rs.50/-
0175 1599 2546 4090 6196 7687 9228
0231 1610 2565 4265 6213 7699 9299
0262 1620 2765 4330 6357 7714 9367
0318 1626 3014 4526 6441 7788 9446
0403 1645 3035 4701 6517 7812 9537
0534 1882 3220 4854 6588 7839 9646
0607 2085 3462 5070 6625 8125 9667
0684 2115 3477 5128 6626 8196 9751
0702 2226 3506 5167 6953 8366 9754
0804 2228 3653 5349 7284 8494 9871
0897 2304 3682 5413 7306 8579
1064 2389 3838 5587 7320 8752
1075 2416 3884 5613 7398 8820
1153 2444 4021 5747 7516 8888
1518 2533 4050 6195 7598 9217

DAY - VISHNU SERIES Dr No:164
1st Prize Rs.50000/- 757455
2nd Prize Rs.7000/- 32648
3rd Prize Rs.3500/-
10445 20858 31541 33209 36871
40241 51016 67580 75526 84238
4th Prize Rs.200/-
0986 3182 4076 6088 6841 7541 8006
9142 9888 9935
5th Prize Rs.100/-
0837 4398 4788 4976 5878 6316 8929
9818 9834 9898
6th Prize Rs.50/-
0043 2273 3330 4932 6242 7833 9221
0134 2291 3436 4960 6254 7853 9329
0166 2365 3527 4969 6304 7956 9365
0256 2393 3577 5142 6374 7972 9532
0529 2495 3673 5151 6504 8287 9533
0582 2542 3682 5157 6572 8442 9553
0654 2559 3832 5184 6701 8498 9604
0749 2571 3995 5292 6736 8745 9625
1018 2589 4024 5311 6774 8859 9723
1045 2760 4058 5394 6782 8913 9857
1349 2948 4087 5764 7254 9006
1427 2951 4288 5873 7473 9029
1511 2982 4409 6016 7527 9050
1560 3154 4556 6101 7649 9115
1978 3171 4687 6175 7702 9197

**SWARNALAXMI LION PEARL MONDAY**
DrawDate on:05/12/22

DAY - SWARNALAXMI SERIES Dr No:164
1st Prize Rs.50000/- 169337
2nd Prize Rs.7000/- 71405
3rd Prize Rs.3500/-
14218 25314 36400 47613 58540
58730 69803 71976 82142 93337
4th Prize Rs.200/-
0440 3864 4228 4884 5287 5456 7528
7993 8347 9325
5th Prize Rs.100/-
0220 0891 3000 3116 3753 4070 6036
8935 9332 9512
6th Prize Rs.50/-
0026 1561 2572 3695 5497 7184 8812
0260 1621 3114 3734 5956 7356 8839
0299 1633 3152 3849 5980 7426 9108
0320 1648 3164 4072 6224 7585 9285
0748 1651 3213 4099 6274 7698 9390
0978 1654 3231 4245 6540 7711 9729
1053 1662 3298 4363 6605 7814 9786
1071 1795 3357 4374 6717 7818 9797
1119 1859 3392 4573 6786 7851 9820
1318 1882 3477 4714 6996 7923 9914
1332 1940 3508 4719 7030 7964
1350 1958 3534 5041 7034 8032
1396 1972 3613 5044 7064 8065
1501 2193 3636 5071 7102 8504
1512 2260 3652 5234 7171 8544

DAY - LION SERIES Dr No:23
1st Prize Rs.50000/- 357870
2nd Prize Rs.7000/- 92977
3rd Prize Rs.3500/-
13376 24415 24966 35808 46149
57291 68803 79562 81458 92380
4th Prize Rs.200/-
0166 0343 0617 2574 2760 3043 4389
4429 7554 8328
5th Prize Rs.100/-
0135 2897 3023 4245 4271 4432 4523
6561 7950 8813
6th Prize Rs.50/-
0068 1486 2986 4922 6581 8229 9191
0241 1628 3250 4972 6614 8283 9259
0282 1698 3664 5054 6748 8360 9270
0291 1790 3778 5261 6795 8515 9283
0720 1822 3820 5316 6953 8544 9552
0739 1943 3904 5361 6997 8725 9582
0807 2164 3933 5655 7177 8854 9644
0888 2276 4075 5747 7231 8883 9816
1063 2322 4247 5788 7315 8891 9852
1099 2370 4424 5856 7623 8924 9856
1134 2451 4677 6025 7750 9022
1214 2621 4745 6128 7878 9108
1220 2747 4793 6153 7940 9148
1335 2888 4803 6183 7990 9171
1396 2946 4912 6395 8064 9183

# జి20 సదస్సుకు సలహాలివ్వండి

## సన్నాహక సదస్సులో ముఖ్యమంత్రులతో ప్రధాని మోడీ



జి20 సన్నాహక సదస్సులో చంద్రబాబుతో ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, డిసెంబరు 5:** భారత్‌లో వచ్చే ఏడాది నిర్వహించనున్న జి20 దేశాల కూటమి సద స్సు నిర్వహణలో అన్నివర్గాలు సలహాలు సూచనలు తెలియజేయాలనిప్రధానిమోడీ సూచించారు. రాష్ట్రపతి భవన్‌లో సోమవారం జరిగిన జి20 సన్నాహక సదస్సుకు దేశంలోని అన్ని రాష్ట్రాల సిఎంలు, కీలక రాజకీయ పార్టీల నాయకులను కూడా ఆహ్వానించారు. జి20 సదస్సులో చర్చించాల్సి న అంశాలు, అనుసరిం చాల్సి న వ్యూహాలపై సలహాలు, సూచనలను కేంద్ర ప్రభుత్వం ఈ సమావేశంలో స్వీకరిం చేందుకు ఈప్రముఖులతో సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆయన అన్నారు. జి20 సమావేశాలు విజయవంతం కావడానికి సహకరించాలని ప్రధానిమోడీకోరారు. సమావే శంలో సుమారు 40 రాజకీయ పార్టీలకు చెందిన అధినేతలు,రాష్ట్రాలముఖ్యమంత్రులను కూడా కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్ జోషి ఆహ్వానాలు పంపించారు. జి20 కీలకసద స్సు వచ్చే ఏడాది సెప్టెంబరులో జరుగుతుంది. కాగా ఈ సమావేశంలో బెంగాల్ సీఎం మమతా బెనర్జీ,ఒడిశా సిఎం నవీన్‌పట్నా యక్, సిక్కింనుం చి ప్రేమ్‌సింగ్ తమాంగ్, మహారాష్ట్రనుంచి ఏక్‌నా థ్‌షిండేలు హాజరయ్యారు. ఢిల్లీ సిఎం అరవింద్‌కేజ్రీవాల్, ఆంధ్రప్రదేశ్‌సిఎం జగన్‌మోహన్‌రెడ్డి, తమిళనాడు నుంచి ఎంకె స్టాలిన్‌లు కూడా పాల్గొన్నారు. బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపినడ్డా, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్‌ఖర్గే, మాజీ ప్రధాని హెచ్‌డి దేవేగౌడ; సిపిఐఎం ప్రధాన కార్యదర్శి సీతారామ్‌ఏచూరి, సిపిఐ కార్యదర్శి డి.రాజా, తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వం నుంచి కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్, విదేశాంగ వ్యవహారాలమంత్రి ఎస్‌జైశంకర్, రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్; కేంద్ర వాణిజ్యమంత్రి పియూష్‌గోయల్ తదితరులు పాల్గొన్నారు. సమావేశంలో విదేశాంగశాఖ వచ్చేఏడాది సదస్సుకు సంబంధించి చేసిన ఏర్పాట్లు, కార్యక్రమాలపై నివేదిక ఇచ్చింది. ఈనెల 1న భారత్ జి20 దేశాలకూటమికి అధ్యక్షస్థానం స్వీకరించింది. సుమారు 200కిపైగా సన్నాహక సమావేశాలను భారత్ నిర్వహిస్తోంది. తదుపరి జి20 నేతల సదస్సు లేదా ప్రభుత్వ అధినేతలు పాల్గొనే కీలక సదస్సు సెప్టెంబరు తొమ్మిది,10తేదీల్లో న్యూఢిల్లీలో జరుగుతుంది.

## వారం - వర్జ్యం

**6-12-2022 మంగళవారం**
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
మార్గశిర మాసం, శుక్ల పక్షం, కార్తె జ్యేష్ఠ
చతుర్దశి పూర్తి; భరణి ఉ.09-20
వర్జ్యం రా.09-41 ల 11-19
రా.కా. మ.3-00 ల 4-30 వ
యమగండం ఉ.9-00 ల 10-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
రా.10-48 - 11-36

## వార్తాఫలం

**మేషం:** కుటుంబంలో స్వల్ప మనస్పర్థలు. చిరు వ్యాపారులకు బాగుంటుంది.

**వృషభం:** వివాదాలకు దూరంగా వుంటే మంచిది. స్త్రీలకు ఆరోగ్య సమస్యలు.

**మిథునం:** ఆలోచనలు ఫలిస్తాయి. వృధా ఖర్చులను నియంత్రించడంలో విఫలం.

**కర్కాటకం:** బ్యాంకు రుణాలు మంజూరు. ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు.

**సింహం:** ధర్మ రక్షణకై పాటుపడతారు. ఉద్యోగులకు పదోన్నతి లభిస్తుంది.

**కన్య:** విలాసవంతమైన జీవితం పట్ల ఆసక్తి ఏర్పడుతుంది. విద్యార్థులకు శుభ యోగం.

**తుల:** ప్రారంభించిన పనులు పూర్తవు తాయి. శుభ కార్యాలకు హాజరవుతారు.

**వృశ్చికం:** అనూహ్యంగా మొండి బకాయిలు వసూలు. ఉద్యోగ ప్రయత్నం ఫలిస్తుంది.

**ధనుస్సు:** సాహస యాత్రలు చేస్తారు. శ్రమకు తగిన ప్రతిఫలం లభించకపోవచ్చు.

**మకరం:** ఉత్సాహంగా గడుస్తుంది. వాక్చాతుర్యంతో ముఖ్యమైన పనులు పూర్తి.

**కుంభం:** వ్యవసాయ భూమి కొనుగోలు. శత్రువులు మిత్రులవుతారు.

**మీనం:** సేవా కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఆకస్మిక ప్రయాణం చేయాల్సి వస్తుంది.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# 10న కేబినెట్ భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబర్5:** రాష్ట్ర కేబినెట్ భేటీకి ముహూర్తం ఫిక్స్ అయింది. ఈనెల 10న మధ్యాహ్నం 2 గంటలకు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశే ఖరరావు అధ్యక్షతన రాష్ట్ర కేబినెట్ సమావేశం జరుగనున్నది. ఈ సందర్భంగా ధాన్యం కొను గోళ్లు,రైతుబంధునిధుల విడుదల,సొంత జాగా లు ఉన్న బలహీన వర్గాలకు గృహ నిర్మాణం అంశం,దళిత బంధు అమలు,తదితర అంశా లపై కేబినెట్ చర్చించే అవకాశం ఉన్నది. డిసెంబర్‌లో అసెంబ్లీ సమావేశాలు నిర్వహించే అంశంపై కూడా నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. ఆర్థిక పరిస్థితులు,కేంద్రం ఆంక్షలపైనా చర్చించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# చంద్రబాబు చిక్కిపోయారు

## బాబుతో మోడీ 10 నిమిషాలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబర్5:** రాజధాని ఢిల్లీ వేదికగా సోమ వారం జరిగిన జీ-20 సన్నాహకంపై అఖిలపక్ష సమావేశానికి ప్రధాని నరేంద్రమోడీ అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులతో పాటు పలువురు కీలక రాజకీయ నేతలు పాల్గొన్నారు.ఏపి సిఎం జగన్ మోహన్‌రెడ్డి, టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు,పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీతో పాటు పలువురు కేంద్ర మంత్రులు హాజరయ్యారు. ఈ సమావేశంలో సిఎం జగన్,చంద్రబాబు ఒకే వరుసలో కూర్చున్నారు. టిడిపి అధినేత చంద్రబాబు చిక్కిపోయారని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. జీ-20 సన్నాహకంపై అఖిలపక్ష సమావేశానికి హాజరైన చంద్రబా బుతో ప్రధాని ప్రత్యేకంగా మాట్లాడారు. విడిగా 10 నిమిషాల పాటు ముచ్చటించారు. ఆరోగ్యం,కుటుంబ సభ్యుల గురించి మోదీ వాకబు చేశారు. మరోవైపు సమావేశానికి హాజ రైన చంద్రబాబుకు కేంద్ర మంత్రులు ఘనస్వా గతం పలికారు. పీయూష్ గోయల్ దగ్గరుండి మరీ సమావేశ మందిరానికి తీసుకెళ్లారు. సమావేశంలో భాగంగా చంద్రబాబు డిజిటల్ నాలెడ్జ్ అంశంపై మాట్లాడారు. భారతదేశం భవిష్యత్ ప్రయాణంపై వచ్చే 25 ఏళ్లకు విజన్ డాక్యుమెంట్ సిద్ధం చేసుకోవాలని సూచించా రు. వచ్చే 25 ఏళ్లలో భారత్ నంబర్ 1 దేశంగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. చంద్రబాబు సూచించిన డిజిటల్ నాలెడ్జ్ అంశాన్ని ప్రధాని నరేంద్ర మోడీ తన ప్రసంగంలో ప్రత్యేకంగా ప్రస్తావించారు. మరోవైపు పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ చేసిన సూచనలు ఉపయోగకరంగా ఉన్నాయని చంద్రబాబు అన్నారు. ఈ భేటీలో చంద్రబాబు,మమతా బెనర్జీ స్పీచ్‌లు అందర్నీ ఆకర్షించాయి.

# ఒకేసారి 10వేల మంది కాంట్రాక్ట్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ!

## స్వయంగా సిఎం కెసిఆర్ ప్రకటించే అవకాశం
## రెగ్యులరైజ్ ఉద్యోగుల వివరాలను సిఎంఒకి పంపిన ఆర్థిక శాఖ

**హైదరాబాద్, డిసెంబరు 5, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులు, సిబ్బందిని రెగ్యులరైజ్ చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో ముఖ్యమంత్రి కేసీఆర్ స్వయంగా రెగ్యులైజరేషన్ ప్రకటన చేసే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. వివిధ శాఖల్లోని 11,600 మంది కాంట్రాక్ట్ ఉద్యోగులు, సిబ్బందికి సంబంధించిన రెగ్యులరైజేషన్ చేయాల్సి ఉండగా.. వాటిలో సుమారు 10 వేల మందికి సంబంధించిన రెగ్యులరైజరేషన్ ప్రకటనను ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావు స్వయంగా ప్రకటించే అవకావం ఉంది. ఇందుకు సంబంధించిన వివరాలను ఆర్థిక శాఖ ఆమోదించి సీఎంవోకి పంపించింది. 11,600 పోస్టుల్లో ఎక్కువ శాతం విద్య శాఖకు సంబంధించినవే ఉన్నాయి. వాటిలో సగం పోస్టులు విద్యా శాఖకు సంబంధించి కాంట్రాక్ట్ లెక్చరర్ల పోస్టులే ఉన్నాయి. ఇవి కాకుండా వైద్య, ఆరోగ్య శాఖ, వివిధ సంక్షేమ శాఖలు, పంచాయతీరాజ్ శాఖ, మున్సిపల్ అడ్మిషనిస్ట్రేటీవ్ శాఖలో ఉన్నాయి. రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో రెగ్యులర్, ఒకేషనల్ కలిపి 3568 పోస్టులు రెగ్యులరైజ్ చేయాల్సి ఉంది. ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లో 812 డీఎల్ పోస్టులు, అలాగే ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీల్లో 450 లెక్చరర్ పోస్టులు రెగ్యులరైజ్ చేయాల్సినవి ఉన్నాయి.

వైద్య, ఆరోగ్య శాఖలో సుమారు 3వేల వరకు ఉన్నాయి. ఇవి కాకుండా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖల్లోనూ రెగ్యులరైజ్ చేయాల్సిన పోస్టులు ఉన్నాయి. అయితే వీటిలో సుమారు 10 వేల వరకు రెగ్యులరైజ్ చేస్తూ ఆర్థిక శాఖ ఉత్తర్వులు జారీ చేసి వాటి వివరాలను ముఖ్యమంత్రి కార్యాలయానికి పంపించినట్టు సమాచారం. తెలంగాణ రాష్ట్రంలో ఏడాదిలోపు సాధారణ ఎన్నికలు రానున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగాల భర్తీపై దృష్టి పెట్టినట్టు కనిపిస్తోంది. అందులో భాగంగానే ఇప్పటికే రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉన్న ప్రభుత్వ ఉద్యోగాల ఖాళీల భర్తీకి ప్రభుత్వం అనుమతి ఇచ్చిన సంగతి తెలిసిందే. అందులో భాగంగా ఇప్పటికే వివిధ ప్రభుత్వ శాఖల్లోని 503 గ్రూప్-1 స్థాయి ఉద్యోగాల భర్తీకి టీఎస్‌పీఎస్‌సీ నోటిఫికేషన్‌ను జారీ చేసి ప్రిలిమ్స్ పరీక్షను నిర్వహించిన సంగతి తెలిసిందే. వాటితోపాటు పోలీస్ శాఖలో కానిస్టేబుల్, ఎస్ఐ పోస్టులు 16వేలకు పైగా నోటిఫికేషన్‌ను పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు ద్వారా జారీ చేసి ప్రిలిమ్స్ పరీక్షను నిర్వహించి డిసెంబర్ 8 నుంచి ఫిజికల్ ఎఫిషియన్స్ టెస్టులను నిర్వహించనున్నారు. ఈ నెల 1న రాష్ట్రంలోని 9168 గ్రూప్-4 పోస్టుల భర్తీ కోసం తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్‌సీ) నోటిఫికేషన్‌ను జారీ చేసింది. త్వరలోనే మరో 6100 పోస్టుల భర్తీకి అనుమతి ఇవ్వనున్నట్టు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వారం రోజుల క్రితం ప్రకటించారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం అనుమతి వస్తే మరో నోటిఫికేషన్‌ను కూడా టీఎస్‌పీఎస్‌సీ జారీ చేసే అవకాశం ఉండే ఉండనుంది. ఈ నేపథ్యంలో ఇటు ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లను జారీ చేస్తూనే.. ఇప్పటికే కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న వారిని రెగ్యులరైజ్ చేస్తూ ఉత్తర్వులు ఇస్తే.. రెండు పద్ధతుల్లోనూ ఉద్యోగాల భర్తీ చేపట్టినట్టు అవుతుందని ప్రభుత్వ వర్గాలు భావిస్తున్నట్టు సమాచారం. అందులో భాగంగానే 10 వేల మంది కాంట్రాక్ట్ ఉద్యోగులు, సిబ్బందిని రెగ్యులరైజర్ చేసే అంశాన్ని సీఎం కేసీఆర్ స్వయంగా ప్రకటించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. అయితే ఈ ప్రకటన డిసెంబర్ 15లోపుగా ఉండే అవకాశం ఉంటుందని.. అలాకాని పక్షంలో సంక్రాంతి పండుగ తరువాత రెగ్యులరైజేషన్ ప్రకటన వెలువడే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది.

**61 సంవత్సరాల వయోపరిమితి కాంట్రాక్ట్ వారికి లేదు..**

రాష్ట్రంలోని ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న ఉద్యోగుల పదవీ విరమణ వయస్సును 58 సంవత్సరాల నుంచి 61 సంవత్సరాలకు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చిన సంగతి తెలిసిందే. అయితే ఇది ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులు, సిబ్బందికి వర్తింప చేయలేదు. రాష్ట్రంలోని కాంట్రాక్ట్ ఉద్యోగులు, సిబ్బంది తమకు కూడా వర్తింప చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినప్పటికీ ప్రభుత్వం ఇప్పటి వరకు దానిపై నిర్ణయం తీసుకోలేదు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో పనిచేస్తున్న 17 మంది కాంట్రాక్ట్ లెక్చరర్లు 58 సంవత్సరాలు నిండటంతో వారు పదవీ విరమణ చేయాల్సి వచ్చింది. అయితే కాంట్రాక్ట్ జూనియర్ లెక్చరర్లను రెగ్యులరైజ్ చేస్తే వారు కూడా అందులో ఉంటారా? లేదా? అనేది సందిగ్ధంగా మారింది. ఇప్పటికే రెగ్యులరైజ్ జరిగి ఉంటే వారికి లాభం చేకూరేది.. ఇప్పుడు వారి రిటైర్ అయిన నేపథ్యంలో వారి పరిస్థితి ఏమిటనేది ప్రభుత్వం చెప్పాల్సి ఉంటుందని రిటైర్ అయిన కాంట్రాక్ట్ లెక్చరర్లు చెబుతున్నారు.

## వసుధైక కుటుంబ దృక్పథాన్ని అందించిన మహనీయుడు బిఆర్ అంబేద్కర్

### ఆయన సేవలను స్మరించుకున్న సిఎం కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 5:** ఆధిపత్య ధోరణులకు, వివక్షకు తావివ్వకుండా... సమస్త మానవులు స్వేచ్ఛా స్వాతంత్ర్యాలతో, పరస్పర గౌరవంతో పరోప కారం ఫరిడవిల్లేలా కలిసి మెలిసి జీవించాలనే, వసుధైక కుటుంబ ధృక్పథాన్ని తన రాజ్యాంగం ద్వారా పౌర సమాజానికి అందించిన మహనీయుడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు అన్నారు. అంబేద్కర్ వర్ధంతి (డిసెంబర్ 6) సందర్భంగా ఆయన జాతికి చేసిన సేవలను సిఎం కెసిఆర్ స్మరించుకున్నారు. తాను అనుభవించిన సామాజిక వివక్షను సవాల్‌గా తీసుకుని విజయం సాధించి విశ్వమానవ సౌభ్రాతృత్వానికి దిక్సూచిగా నిలిచి, ప్రపంచ మేధావిగా ఎదిగిన అంబేద్కర్ జీవితం సదా ఆచరణీయమైందని సిఎం అన్నారు. జీవిత పర్యంతం సమాజిక అసమానతల నిర్మూల నకు పోరాడుతూనే, అన్ని వర్గాల వారికి సమన్యాయం జరగాలనే దార్శనికతతో రాజ్యాం గాన్ని రూపొందించిన అంబేద్కర్, భారత దేశ అస్తిత్వపు ప్రతీకగా సిఎం పేర్కొన్నారు. ప్రతి మనిషి ఆత్మగౌరవంతో జీవించాలనే అంబేద్కర్ స్ఫూర్తితో తెలంగాణ ప్రభుత్వం సకల జనుల సాధికారత దిశగా కృషి చేస్తున్నదన్నారు. తరతరాలుగా సామాజిక ఆర్థిక వివక్షకు గురవుతున్న ఎస్సీ కులాల అభ్యున్నతికి కనీవినీ ఎరుగని రీతిలో అమలు చేస్తున్న దళితబంధు పథకానికి ప్రేరణ, స్ఫూర్తి అంబేద్కర్ మహాశయుడేనని సిఎం అన్నారు. రాజ్యాంగంలో ఆర్టికల్ 3 ద్వారా తెలంగాణ ఏర్పాటుకు కారణమైన అంబేద్కర్ మూర్తి మత్వాన్ని విశ్వానికి చాటే దిశగా తెలంగాణ ప్రభుత్వం కార్యాచరణ చేపట్టిందని సిఎం అన్నారు. తెలంగాణ కొత్త సచివాలయానికి 'డాక్టర్ బిఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం' అని పేరు పెట్టుకున్నామన్నారు. దేశంలోనే అతి పెద్దదైన 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని రాష్ట్ర రాజధానిలో ప్రతిష్టిస్తున్నట్లు సిఎం తెలిపారు. అంబేద్కర్ ఆశయాలు, విలువలను అనుసరిస్తూ, దళిత బహుజన పేదవర్గాల అభ్యున్నతికి పాటు పడటమే ఆ మహానుభావునికి మనమిచ్చే అసలైన నివాళి అని సిఎం కెసిఆర్ స్పష్టం చేశారు. అదే దిశగా రాష్ట్ర ప్రభుత్వం పాలన సాగిస్తున్నదని సిఎం అన్నారు.

తెలంగాణ ప్రభుత్వం
రోడ్లు మరియు భవనముల శాఖ
టెండరు ప్రకటన
ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్ ఫాం క్రింద 10 జిల్లాలలో 74 పనులకు 2022-23 సంవత్సరానికి ఇంజనీర్-ఇన్-చీఫ్ (R&B) స్టేట్ రోడ్స్ & CRN నిట్ నం. 3215-3/ నాన్ ప్లాన్ 2022-23/DCE(R)/EE-R/DEE-3/AEE-1/2022-23 తేది: 03-12-2022 ప్రకారం ఆన్‌లైన్ టెండర్లు కోరుతున్నారు. తదుపరి వివరాలు https://tender.telangana.gov.in. వద్ద 06-12-2022 తేదీ నుండి పొందవచ్చును. చివరి తేదీ: 14-12-2022.
సం/-. ఇంజనీర్-ఇన్-చీఫ్ (R&B), స్టేట్ రోడ్స్ మరియు CRN.
DIPR.No.2542-DP/CL/Advt/1/2022-23
తేదీ: 05.12.2022

Form No.3
See Regulation-15 (1)(a)/16(3)
DEBTS RECOVERY TRIBUNAL
1st FLOOR, TRIVENI COMPLEX, ABIDS, HYDERABAD
Case No. I.A. NO. 695 OF 2020
IN
OA/528/2018
Summons under Sub-Section(4) of Section 19 of the Act, read with Sub-Rule(2A) of Rule 5 of the Debts Recovery Tribunal(Procedure) Rules, 1993
Exh.No.2301
Oriental Bank of Commerce
Vs
M/s. Transstroy Karnataka-Kerala-Kannur tollways private Limited
3. Dr. G.V. Narasimha Rao
Official Liquidator for Transstroy (India) Limited
C/o. EY Restructuring LLP Oval Office, 18, iLabs Centre, Hiteh City Madhapur, Hyderabad - 500 081, Telangana.
9. The AllBank Finance Limited
(wholly owned subsidiary of Allahabad Bank), In Its Capacity as Security Trustee, Acting as the Security Trustee for the benefit of the Senior Lenders as listed in Schedule-I, Having its Regd. Address at 14, India Exchange Place, 1st Floor, Kolkata - 700 001.
SUMMONS
Whereas, I.A. No.695 of 2020 in OA No.528 of 2018 was listed before Hon'ble Presiding Officer on 09-11-2022.
Whereas, this Hon'ble Tribunal is pleased to issue summons/ notice on the said Application under Section 19(4) of the Act, (OA) filed against you for recovery of debts of ₹18,28,40,036-00 (application along with copies of documents etc. annexed).
In accordance with sub-section (4) of section 19 of the Act, you, the Defendants are directed as under:
i) To show cause within thirty days of the service of summons as to why relief prayedfor should not be granted;
ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;
iii) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties;
iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest is created and/ or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
You are also directed to file Written Statement with a copy thereof furnished to the Applicant and to appear before the Registrar, DRT on 23-01-2023 at 10.30am failing which, the Application shall be heard and decided in your absence. Given under my hand and seal of the Tribunal on this the 11th day of November, 2022.
(BY ORDER OF THE TRIBUNAL)
Sd/-
Officer Authorized to issue Summons

## రాష్ట్రంలో కరోనా తాజా కేసులు -7

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 5:** రాష్ట్రంలో కరోనా పాజటీవ్ కేసులు మెల్లగా తగ్గుతున్నాయి.సోమవారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 7 కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 8,41,137 పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు.రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది.ఒక్క రోజులో 4701 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,81,43,611 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు కరోనా నుంచి 8,36,965మంది కోలుకోగా (99.50శాతం) సోమవారం ఇద్దరు కోలుకున్నారు. మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 61కు చేరింది. సోమవారం నమోదైన కేసుల్లో జిహెచ్ఎంసి పరిధిలో4 కరోనా పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి.

## అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా బన్సీలాల్‌పేట్ మెట్ల బావి

● ప్రారంభించిన మంత్రి కెటిఆర్

**హైదరాబాద్ (కంటోన్మెంట్), డిసెంబరు 5, ప్రభాతవార్త:** చారిత్రాత్మక పురాతన మెట్ల బావిని అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా మార్చేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొని రూ.10 కోట్ల వ్యయంతో మెట్ల బావిని నిర్మించడం జరిగిందని రాష్ట్ర ఐటీ, మునిసిపల్ శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు (కేటిఆర్) తెలిపారు. హెచ్ఎండిఏ, జిహెచ్ఎంసి, సాషేస్ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు కల్పనా రమేశ్, గండిపేట్ వెల్ఫేర్ సొసైటీ నిర్వాహకులు రాజశ్రీల సహాయ సహకారాలతో నిర్మించిన రూ.10 కోట్ల వ్యయంతో నిర్మించిన మెట్ల బావిని సోమవారం సనత్ నగర్ నియోజకవర్గం బన్సీలాల్‌పేట్‌లోని మెట్ల బావిని రూ.10 కోట్ల వ్యయంతో అధునాతంగా నిర్మించిన మెట్ల బావిని రాష్ట్ర పశుసంవర్ధక, సినిమాటోగ్రాఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, గ్రేటర్ మేయర్ గద్వాల విజయ లక్ష్మిలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి కేటిఆర్ మాట్లాడుతూ నిజామ్ ప్రభుత్వంలో 80 యేండ్ల క్రితం నిర్మించిన మెట్ల బావి పూర్తిగా చెత్తా, చెదారంతో శిథిలావస్థకు చేరిన మెట్ల బావిలో పూడుకుపోయిన 3,900 మెట్రిక్ టన్నుల చెత్తను తొలగించి 13 నెలల్లో అందమైన మెట్ల బావిగా అంతర్జాతీయ పర్యాటక ప్రాంతంగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మన పిల్లల భవిష్యత్తుకు, భావి తరాలకు ఎంతోఉపయోగపడుతుందన్నారు. ఈ మెట్ల బావిని చూస్తుంటే, ఆశ్చర్యం, ఆనందం అనుభూతి కలిగిస్తుందన్నారు. అదే విధంగా నగరంలో పురాతన శిథిలావస్థలో ఉన్న కులీకుతూబ్‌షా, మీరాలమండి, మోజం జాహీ మార్కెట్, గోల్కొండ వంటి 43 పురవస్తు కేంద్రాలను ఇదే తరహాలో నిర్మించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. హైదరాబాద్‌ను యునెస్కో నగరంగా మార్చేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. శిథిలా వస్థలో ఉన్న మెట్ల బావిని తవ్వే సమయంలో బయటపడ్డ మట్టిలో మాణిక్యాలను మ్యూజియంలో పొందుపర్చడం జరిగిందన్నారు. బన్సీలాల్‌పేట్ మెట్ల బావి హైదరాబాద్ మహా నగరంలో ఆదర్శంగా అపురూపంగా నిలిచిందన్నారు. కార్యక్రమంలో కంటోన్మెంట్ నియోజకవర్గం ఎమ్మెల్యేలు జి.సాయన్న, కాలేరు వెంకటేశ్, ముఠా గోపాల్, ఎమ్మెల్సీలు సురవి వానిదేవి, ప్రభాకర్ రావ్, డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి, బన్సీలాల్‌పేట్ కార్పోరేటర్ కురుమ హేమలత లక్ష్మీపతి, స్పెషల్ ఛీఫ్ సెక్రటరీ అరవింద్ కుమార్, జిహెచ్ఎంసి కమిషనర్ లోకేశ్‌కుమార్, జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, బేవరేజెస్ కార్పోరేషన్ చైర్మన్ గజ్జల నాగేశ్ తదితరులు పాల్గొన్నారు.



సికింద్రాబాద్‌లోని మెట్లబావిని ప్రారంభించిన తర్వాత మంత్రి తలసాని తదితరులతో కలిసి పరిసరాలను పరిశీలిస్తున్న మంత్రి కెటిఆర్

## ఆర్టీసి బస్సుల్లో ఐ టీమ్స్

**హైదరాబాద్, డిసెంబరు 3, ప్రభాతవార్త :** తెలంగాణ రోడ్డు రవాణా సంస (టిఎస్ ఆర్టీసీ) కీలక నిర్ణయం తీసుకుంది. త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ఆర్టీసీ బస్సుల్లో ఇంటెలిజెంట్ టికెట్ జారీ యంత్రాలను (ఐ టీమ్స్) ప్రవేశపెట్టనుంది. ఇప్పటికే ప్రయోగాత్మకంగా రాష్ట్రంలోని 600 బస్సుల్లో ఈ ఐ టీమ్స్ యంత్రాలను వినియోగిస్తోంది. ఈ బస్సుల్లో సత్ ఫలితాలు రావడంతో రాష్ట్రం మొత్తం మీద దీన్ని అన్ని బస్సుల్లోనూ అమలు చేయాలని అధికారులు ప్రతిపాదించారు. అన్ని సిటీ బస్సులతో పాటు, జిల్లాలకు వెళ్లే సర్వీసుల్లో కూడా ఈ టెక్నాలజీని అందుబాటులోకి తీసుకు రానున్నారు. ప్రస్తుతం యాప్, వెబ్సైట్, ఆన్‌లైన్‌లో బస్సు బయలుదేరే గంట ముందే టిక్కెట్ బుకింగ్‌లు నిలిచిపోతాయి. కానీ ఈ ఐ టీమ్స్ మిషన్ల ద్వారా తమ ప్రయాణానికి 15 నిముషాల ముందు ప్రయాణీకులు కౌంటర్ల వద్ద టికెట్‌ను బుక్ చేసుకునే వెసులు బాటు కలుగుతుంది ప్రస్తుతం బస్‌లో టిమ్స్ యంత్రాల ద్వారా ప్రయాణీకులకు టికెట్లు జారీ చేస్తుండగా, వీటికి బదులుగా ఐ టీమ్స్ మిషన్లను వినియోగించ నున్నారు. ఐ టీమ్స్ యంత్రాలు, స్మార్ట్ కార్డులు, మొబైల్ యాప్ నిమిత్తం ఆర్టీసీ అధికారులు ఇటీవల టెండర్లను కూడా ఖరారు చేశారు.

## విద్యుత్ వినియోగదారులపై రూ.21 వేల కోట్ల భారం

### యూనిట్‌కు 30 పైసలుపైగా వడ్డింపు
### ఏప్రిల్ 1 నుండి అమలుకానున్న సర్‌చార్జిలు

**హైదరాబాద్, డిసెంబరు 3, ప్రభాతవార్త :** వచ్చే 2023-24 ఆర్థిక సంవత్సరంలో కరెంటు చార్జీలు పెంచేది లే అన్న తెలంగాణ పంపిణీ సంస్థలు (ఎస్పీడీసీఎల్, ఎన్పీడీసీఎల్) అడ్డ దారిలో వినియోగదారులపై భారీగా 21 వేల కోట్ల రూపాయల మేర భారాన్ని మోపనున్నాయి. ఇంధన ధరల సర్దుబాటు (ఎఫ్‌సిఎ) పేరుతో ఈ బాదుడుకు రంగం సిద్ధం చేశాయి.

యూనిట్‌కు గరిష్టంగా 30 పైసల చొప్పున ఈ సర్దుబాటు చార్జీలను వసూలు చేయనున్నాయి. ఏప్రిల్ నెల 1వ తేదీ నుండి ఈ ఇంధన ధరల సర్దుబాటు చార్జీలు అమల్లోకి రానున్నాయి. ఇప్పటికే దీనికి సంబంధించిన డ్రాఫ్ట్ ఆర్డరును విద్యుత్ పంపిణీ సంస్థలు జారీ చేశాయి. కాగా 2023-24 ఆర్థిక సంవత్సరానికి గాను తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థలు నిర్వహణకు సంబంధించిన వార్షియ లావాదేవీలు, ఆదాయం, వ్యయం, అవసరాలు, తదితర అంశాలతో కూడిన ప్రతిపాదనలను విద్యుత్ నియంత్రణ కమిషన్‌కు ఇటీవలే సమర్పించాయి. ఈ ప్రతిపాదనల్లో వచ్చే ఆర్థిక సంవత్సరంలో 71618 మిలియన్ యూనిట్లు వినియోగం జరుగుతుందని అంచనా వేశాయి. ఇంధన ధరల సర్దుబాటు చార్జీల కింద యూనిట్‌కు గరిష్టంగా 30 పైసలు చొప్పున ఏడాదికి 71618 యూనిట్లకు మొత్తం 21,500 రూపాయల మేర అదనపు ఆదాయం విద్యుత్ పంపిణీ సంస్థలకు సమకూరుతుంది. ఆ మేరకు వినియోగదారులపై భారీగా భారం పడనుంది.

పైగా ఇంధన ధరల సర్దుబాటు చార్జీలు అనేది ఇంధనం లేదా బొగ్గు ధరల ఆధారంగా విద్యుత్ బిల్లులకు జోడించబడుతుంది. ఇది విద్యుత్ డిమాండ్, సరఫరా ఆధారంగా మారుతూ ఉంటుంది. థర్మల్ పవర్ ప్లాంట్ల కోసం పెరుగుతున్న బొగ్గు ధర, ఇండియా ఎనర్జీ ఎక్స్చేంజ్ నుండి ప్రతీ రోజూ విద్యుత్ సేకరణ కారణంగా విద్యుత్ పంపిణీ సంస్థలపై భారం పడుతోంది. దీన్ని సబ్సిడీగా ప్రభుత్వాలు భరించకుండా ఈ భారాన్ని వినియోగదారుల నెత్తిన రుద్దేందుకు పంపిణీ సంస్థలు సిద్ధపడుతున్నాయి. దీనికి సంబంధించిన ఫైలు ప్రభుత్వం వద్ద ప్రస్తుతం పరిశీలనలో ఉన్నట్లు విద్యుత్ అధికార వర్గాలు వెల్లడించాయి.

మరోపక్క విద్యుత్ పంపిణీ సంస్థలు వినియోగదారుల నుండి వసూలు చేసే ఇంధన ధరల సర్దుబాటు చార్జీల సొమ్మును ప్రత్యేకంగా బ్యాంకు ఖాతాల్లో జమ చేయాలని తెలంగాణ విద్యుత్ నియంత్రణ కమిషన్ పంపిణీ సంస్థలకు స్పష్టం చేసింది.

## హైదరాబాద్‌లో ఢిల్లీ లిక్కర్ స్కాం ప్రకంపనలు


### సెటిల్‌మెంట్ చేస్తానన్న ఎంపి సోదరుడు..
### రంగంలోకి దిగిన సిబిఐ, ఇడి అధికారులు?

**హైదరాబాద్, డిసెంబరు 5, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ మద్యం కుంభకోణం కేసు హైదరాబాద్‌లో మరోసారి ప్రకంపనలు రేపుతోంది. ఈ కేసు కు సంబంధించి ఇప్పటికే టిఆర్ఎస్ ఎంఎల్‌సి, సిఎం కెసిఆర్ తనయ కవితకు సిబిఐ తాఖీదులు ఇవ్వడం తెలిసిందే. సిఆర్‌పిసి 160 కింద కవితకు సిబిఐ నోటీసులు జారీ చేసి, ఆమెను విచారించేందుకు సిద్ధమవుతున్న తరుణంలో ఈ కేసుకు సంబంధించి మరో సంచలన వార్త హల్‌చల్ చేయసాగింది. లిక్కర్ స్కాం కేసును తాను సెటిల్ చేస్తానని, ఇందుకుగానూ 200 కోట్ల రూపాయలు తనకు ఇవ్వాలని, దీంతో ఈ కేసును విచారిస్తున్న ఈడీ, సిబిఐ అధికారుల నోళ్లను తాను మూయిస్తానని తెలంగాణ కు చెందిన ఓ పార్లమెంట్ సభ్యుడి సోదరుడు రంగంలో దిగినట్లు వార్తలు రాసాగాయి. ఇది ఎంతవరకు వెళ్లిందంటే ఇందులోని నిజానిజాలను వెలికితీసేందుకు ఢిల్లీకి చెందిన సిబిఐ, ఈడీ అధికారులు సోమవారం హైదరాబాద్‌కు వచ్చారని సమాచారం. ఈ క్రమంలో సిబిఐ, ఈడీ అధికారులు మంగళవారం నుంచి నాలుగైదు రోజుల పాటు హైదరాబాద్‌లోనే మకాం వేసి లిక్కర్ స్కాం వ్యవహారం, దీనిని సెటిల్ చేస్తానన్న ఎంపి సోదరుడి వ్యవహారం లెక్కలు తేల్చేందుకు సిద్ధమవుతున్నారని తెలుస్తోంది.

ఈ కేసులో ఇప్పటికే తెలంగాణకు చెందిన బోయినపల్లి అభిషేక్ రావుతో పాటు అరబిందో డైరక్టర్ శరత్‌చంద్రారెడ్డిలు అరెస్టవడం తెలిసిందే. ఇదే సమయంలో శరత్‌చంద్రా రెడ్డి సతీమణి ప్రైవేట్ చార్టెడ్ విమానయాన సంస్థ అధిపతి కనికా రెడ్డిని ఈడీ విచారించడం విదితమే. లిక్కర్ స్కాంలో చేతులుమారిన 250 కోట్ల రూపాయలు హైదరాబాద్‌లోని బేగంపేట్ విమానాశ్రయం నుంచి కనికారెడ్డికి చెందిన చార్టెడ్ విమానాలలో ఢిల్లీకి తరలించారని ఈడీ అనుమానించింది. ఈ నిధులు తెలంగాణతో పాటు ఎపికి చెందిన ప్రముఖ మద్యం వ్యాపారులు సమకూర్చారని ఈడీ అధికారులు కోర్టుకు కూడా వెల్లడించారు. ఢిల్లీ లిక్కర్ స్కాంలో తెలుగు రాష్ట్రాలకు చెందిన వారు వున్నారని, ఇందులో కొందరిని తాము ఇప్పటికే విచారించామని ఈడీ కోర్టుకు వెల్లడించింది. ఈ స్కాంపై ఓవైపు ఈడీ మరోవైపు సిబిఐ విచారిస్తుండగా ఈడీ ఛార్జిషీట్ లో ఎంఎల్‌సి కవిత పేరు వుండడం సంచలనం రేపింది. దీని తరువాత రెండు రోజులకు సిబిఐ కవితకు నోటీసులు జారీ చేసింది. సిబిఐ తాఖీదులకు కవిత స్పందించి తనకు మరింత సమాచారం కావాలని కోరగా అందుకు ప్రతిగా సిబిఐ వీటిని అందించింది. సిబిఐ స్పందనకు కవిత సోమవారం మరోమారు స్పందించారు. ఇలా ఈ కుంభకోణంపై ఈడీ, సిబిఐ విచారణ దూకుడుగా సాగుతున్న క్రమంలో వున్నట్లుండి ఎంపి సోదరుడి వ్యవహారం తెరపైకి వచ్చింది.

ఈ వ్యవహారాన్ని తాను సెటిల్ చేస్తా నని, ఇందుకుగానూ తనకు 200 కోట్ల రూపాయలు ఇవ్వాలని ఆయనగారు కోరినట్లుగా వార్తలు వచ్చాయి. ఇందులో నిజానిజాలు ఏమిటన్నదీ తెలియకున్నా దీనిపై నిగ్గు తేల్చేందుకు సిబిఐ, ఈడీ అధికారులు వెంటనే ఢిల్లీ నుంచి హైదరాబాద్‌కు వచ్చారని తెలుస్తోంది. దీనిపై ఒకటి రెండు రోజుల్లో మరింత సమాచారం వెలుగుచూసే వీలుంది.

# పేదోళ్ల సమస్యల పరిష్కారానికే పాదయాత్ర



● ప్రజలను అప్పుల పాల్జేసింది కెసిఆరే
● ఇక్కడ జరుగుతున్న అభివృద్ధి అంతా కేంద్రం నిధులతోనే
● మొత్తం 14.3 కి.మీ. మేర సాగుతున్న ప్రజాసంగ్రామ యాత్ర

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :** 5వ రోజు ప్రజాసంగ్రామ యాత్రలో భాగంగా సోమవారం రోజు నిర్మల్ మండలంలోని కాండ్లి, రత్నాపూర్‌కాండ్లి, కనకాపూర్, నర్సాపూర్(డబ్లు), వడ్డెపల్లి, బోరేగావ్ మీదుగా మామడ వరకు పాదయాత్ర కొనసాగింది. రత్నాపూర్‌కాండ్లిలో బండి సంజయ్‌కు ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. చెందిన బండి సంజయ్‌తో ఫోటోలు దిగేందుకు యువకులు పోటీపడ్డారు. ప్రతీ ఒక్కరిని కలుసుకుంటూ, వారి సమస్యలను తెలుసుకుంటూ ఆప్యాయంగా పలకరించి నేనున్నానే భరోసాను వారికి కల్పించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ.. హైదరాబాద్, బెంగుళూరు డ్రగ్స్ కేసును రీ ఓపెన్ చేయాల్సిందేనని, డ్రగ్స్ దందాలో కేసీఆర్ కుటుంబానికి లింకు ఉందన్నారు. దోషులను నడిబజార్లో నిలబెట్టాలన్నారు. సీబీఐ విచారణకు పోతే కేసీఆర్ బిడ్డ కవితను అరెస్ట్ చేస్తారేమోనని భయం పట్టుకుందన్నారు. అందుకే విచారణకు వెళ్లకుండా కొత్త డ్రామాలకు కేసీఆర్ స్కెచ్ వేస్తున్నాడన్నారు. కేసీఆర్ ఎందుకీ అర్థం పర్థం లేని మాటలు.. నీ ప్రభుత్వాన్ని కూల్చాలంటే 57 మంది ఎమ్మెల్యేలు కావాలి, బీజేపీకి ఉన్నది ముగ్గురు ఎమ్మెల్యేలే.. అదేలా సాధ్యమవుతుందని అన్నారు. 37 మంది ఎమ్మెల్యేలను తీసుకుని ప్రతిపక్షాలను, ప్రజాస్వామ్యాన్ని కూల్చింది నువ్వేనని కేసీఆర్‌పై మండిపడ్డారు. కేసీఆర్‌కు బిడ్డను అరెస్ట్ చేస్తారేమోనని భయం పట్టుకుందన్నారు.అరెస్ట్ నుంచి తప్పించుకోవడానికి కొత్త డ్రామాలు స్టార్ట్ చేస్తున్నారన్నారు. లిక్కర్ దందాలో కేసీఆర్ బిడ్డను అరెస్ట్ చేస్తే మీరెందుకు ధర్నాలు చేయాలే అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని బీజేపీ కూల్చే ప్రయత్నం చేస్తుందని ప్రధాని నరేంద్రమోడీపై కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై బండి సంజయ్ మండిపడ్డారు.

కంత్రీ, మంత్రి.. నీ అవినీతి కబ్జాల చిట్టా నా దగ్గర ఉంది.. పిచ్చిపిచ్చిగా మాట్లాడితే అంతు చూస్తామని అన్నారు. చాలన్ల పేరుతో నిర్మల్‌లో పోలీసులు రోజుకు లక్ష రూపాయల వరకు వసూలు చేస్తున్నారని అన్నారు. 11 ఏళ్లుగా ఇక్కడి డీఎస్పీ తిష్టవేసి కిందిస్థాయి సిబ్బందిపై వేధింపులకు గురిచేస్తున్నాడని పేర్కొన్నారు. కనకాపూర్‌లో బీజేపీ స్టేట్ చీఫ్, ఎంపీ బండి సంజయ్ ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ.... కేంద్ర ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వాన్ని కూల్చాలని చూస్తోందా? కేసీఆర్ ఎం మాట్లాడుతున్నాడో ఆయనకే తెలియడం లేదన్నారు. 57 మంది ఎమ్మెల్యేలు కేసీఆర్‌పై అసమ్మతితో ఉన్నట్టు ఆయనే చెప్పుకున్నాడని అన్నారు. బీజేపీకి ముగ్గురు ఎమ్మెల్యేలతో కేసీఆర్ ప్రభుత్వాన్ని కూల్చి బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామా? సంతలో పశువుల్లాగా 37 మంది ఎమ్మెల్యేలను కొన్నోడు కేసీఆర్ అని విరుచుకుపడ్డాడు. కేసీఆర్ బిడ్డ సారా దందా చేసిందని, లక్ష కోట్లు పెట్టి ఢిల్లీకఇ పోయి దొంగసారా దందా చేశారన్నారు. దొంగ దందాలు చేసిన వాళ్లని గుంజుకుపోవాల్నా వద్దా..? అని ప్రశ్నించారు. దమ్ముంటే డ్రగ్స్, క్యాసినో, లిక్కర్ దందాల్లో విచారణకు హాజరై తమ నిజాయితీ ఏంటో నిరూపించుకోవాలని సవాల్ విసిరారు. తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ దొంగ దీక్ష చేసిండు. తెలంగాణ అమరవీరులు కేసీఆర్‌కు ఇప్పుడు గుర్తుకు వచ్చారా? ఇన్ని రోజులు కేసీఆర్‌కు అమరవీరులు ఎందుకు గుర్తు రాలేదు? డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు, నిరుద్యోగభృతి, రుణమాఫీ, హామీలు ఏమయ్యాయి అని మండిపడ్డారు. రైతులకు ఎరువులపై సబ్సిడీ ఇస్తున్నది కేంద్ర ప్రభుత్వమే అని, ఒక్కఎకరానికి.. ఒక్క పంటకు రైతుకు సబ్సిడీపై 30 వేల రూపాయలను మోదీ ఇస్తున్నారన్నారు. రైతు సమ్మాన్ నిధి కింద రైతులకు పైసలిస్తున్నామన్నారు. దళితబంధు, దళితులకు మూడెకరాల భూమి హామీ ఏమైందన్నారు. ఇక్కడ మంత్రి, అతని అల్లుడు కబ్జాలకు అంతే లేదని, మంత్రిపై విచారణ జరపాల్సిందేనని, విడిచిపెట్టే ప్రసక్తే లేదన్నారు. వైన్‌షాపుల నుంచి కేసీఆర్‌కు కమీషన్‌లు పోతున్నాయని అన్నారు. నిర్మల్‌పై ప్రత్యేక దృష్టి పెట్టి.. నిర్మల్ సంగతేంటో నేనే చూస్తా.. పేదోళ్ల కోసమే పాదయాత్ర చేస్తున్నానని తెలిపారు. కేసీఆర్ అవినీతి, అరాచకాలు, మంత్రి, టీఆర్ఎస్ నాయకుల భూ కబ్జాలను బయటపెడుతామని బండి సంజయ్ హెచ్చరించారు. ఈ పాదయాత్రలో బీజేపీ నాయకులు రావుల రాంనాథ్, అయ్యన్నగారి భూమయ్య, అప్పాల గణేష్ చక్రవర్తి, డాక్టర్ మల్లికార్జున్‌రెడ్డి, మెడిసెమ్మ రాజు, శ్రావణ్‌రెడ్డి, ప్రజలు,యువకులు, మహిళలు పాల్గొన్నారు.

sbicap securities
ఒక నమ్మకమైన సంప్రదాయం
SBICAP సెక్యూరిటీస్ లిమిటెడ్
అమిత్ ప్లాజా, 3వ అంతస్తు, రాజ్ భవన్ రోడ్, దుర్గా నగర్ కాలనీ, సోమాజీగూడ, హైదరాబాద్, తెలంగాణ -500082
టెండరు ఆహ్వాన ప్రకటన (NIT)
బ్రాంచ్ కార్యాలయం కోసం ప్రాంగణం అవసరం
1. SBICAP సెక్యూరిటీస్ లిమిటెడ్ వారికి హైదరాబాదు, సోమాజీగూడ యందు ప్రాంతీయ కార్యాలయం కోసం లీజు, అద్దె ప్రాతిపదికన సుమారుగా 2500-2850 చ॥అడుగుల కార్పెట్ ఏరియాతో (మరుగుదొడ్డి, లిఫ్ట్, లాబీ మొ॥నవి లేకుండా) కార్యాలయం కోసం యజమానులు/పవర్ ఆఫ్ అటార్నీ హోల్డర్ల నుండి వాణిజ్య/కార్యాలయ ప్రాంగణాల కోసం రెండు బిడ్ల పద్ధతిన ఆఫర్లు ఆహ్వానింపబడుచున్నవి.
2. అట్టి ప్రాంగణము ప్రధానంగా హైదరాబాద్‌లోని సోమాజీగూడ సమీపంలో (500 మీ॥ రేడియస్ యందు) ప్రధాన రోడ్డుపై సరిపడినంత స్వంత పార్కింగ్ ప్రదేశము మరియు ప్రధానంగా వాణిజ్య సంస్థలు నెలకొని యుండి సత్వరమే స్వాధీనం చేసుకొనేందుకు వీలుగా తయారుగా/తయారు చేయబడే విధంగా ఉండవలెను.
3. నిర్దేశిత నమూనా యందు బిడ్‌లను మా యొక్క కార్యాలయము నుండి పొందవచ్చును లేదా మా వెబ్‌సైటు www.sbisecurities.in > నుండి అభ్యర్థన మీదట పొందవచ్చును. సీలు వేయబడిన బిడ్‌లను పై చిరునామా యందు సమర్పించవచ్చును. బిడ్‌ల సమర్పణకు చివరి తేది 14.12.2022న సా.4.00 గం.లు. సాంకేతిక బిడ్లు అదే రోజున నుండి సా.4.30 గం.ల నుండి సా.5.00 గం.ల మధ్య తెరువబడతాయి.
4. కంపెనీ వారికి ఏదేని లేదా అన్ని బిడ్‌లను ఎటువంటి కారణము చూపకుండా తిరస్కరించు అధికారము కలదు.
రీజినల్ హెడ్

స్పష్టత లేకుండా దారితప్పి మాట్లాడటం కంటే మౌనం పాటించడం ఉత్తమం.

-రమణ మహర్షి

# ఈ చావులను ఆపలేమా?

యుద్ధానికి వెళుతున్న వీరుడు విజయమో వీరస్వర్గమో అన్నట్లు కదనరంగంలో దూకుతాడు. అయితే యుద్ధంలో విజయం సాధించి తిరిగిరావడమో, లేక ఆ పోరులో అమరులు కావడమో జరుగుతుంది. అలా యుద్ధంలో అసువులు బాసిన దానికి ఒక లక్ష్యం, అర్థంపరమార్థం ఉంటుంది. వీటన్నింటికంటే మించి దేశంకోసం ప్రాణత్యాగం చేశామని మాటలకు అందని సంతృప్తి ఉంటుంది. మన దేశం కోసం ఉద్యమంలో అసువులు బాసిన మన వీర జవానులను ఇప్పటికీ మనం మననం చేసుకుంటూనే ఉన్నాం. జోహార్లు అర్పిస్తూనే ఉంటాం. కానీ ఏలక్ష్యం లేదు. అన్నెం పున్నెం ఎరుగని వేలాది మంది అమాయకులు రోడ్డు ప్రమాదాల్లో బలైపోతూనే ఉన్నారు. లక్షలాదిమంది అంగవికలురుగా మారి కుటుంబాలకు భారమై జీవితాంతం నరకం అనుభవిస్తూనే ఉన్నారు. ఒకరో ఇద్దరో కాదు. ఒకరోజు, రెండు రోజులు కాదు. యేటా వేలాదిమంది అసువులు బాస్తున్నారు. 2021లో దేశంలో నాలుగు లక్షలకుపైగా జరిగిన రోడ్డు ప్రమాదాల్లో లక్షన్నర మంది మరణించగా మూడులక్షల డెబ్బైఒక్కవేల మంది గాయపడ్డారు. యేడాదియేడాదికి పెరుగుతుండడం ఆందోళన కలిగిస్తున్నది. నిన్న ఆదివారం ఒక్కరోజే తెలంగాణలో వేర్వేరు ప్రమాదాల్లో పదిమంది మరణించారు. ఆ కుటుంబాల్లో తీరని విషాదఛాయలు నిండాయి. ఆదివారంసెలవు కావడంతో బంధువుల ఇంటికి బయలుదేరిన తండ్రీ కొడుకులు, మరొక చోట బంధువుల ఇంట పెళ్లికి వెళ్లితిరిగి వస్తున్న ఇద్దరుయువకులను మృత్యువు కబళించింది. ఇక రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్, కడియాల కుంటకు చెందిన దంపతులు ఇద్దరూ కుమార్తెతో కలిసి తమ పెద్ద కుమార్తెను చూసేందుకు గిరిజన గురుకుల పాఠశాలకు వెళ్తున్న సమయంలో వెనుక నుండి వస్తున్న వాహనం మరొక వాహనాన్ని ఢీకొని ఆ వాహనం వీరి మోటార్ బైక్‌ను ఢీకొట్టడంతో ముగ్గురు అక్కడికక్కడే ప్రాణాలు వదిలారు. తల్లిదండ్రుల మృతితో మిగిలిన ముగ్గురుపిల్లలు అనాథలు అయ్యారు. ఇలా ఎన్నో కుటుంబాలకు ఈ ప్రమాదాలు తీరనివ్యథను మిగిలిస్తున్నాయి. ప్రపంచ ఆరోగ్యసంస్థ లెక్కల ప్రకారం యేటా ప్రపంచవ్యాప్తంగా పన్నెండు లక్షలమంది చనిపోతున్నారు. మరో ఐదు కోట్లమందికి పైగా క్షతగాత్రులవుతున్నారు. గత పదేళ్లలో తెలుగు రాష్ట్రాల్లోనే లక్షాయాభై వేలమందికి పైగా మరణించగా దాదాపు అరవై లక్షలకుపైగా గాయపడ్డారు. పోలీసుల రికార్డుల్లోకి రానివి, అందనివి ఎన్ని ఉన్నాయో చెప్పలేం. ఈ చనిపోయేవారిలో అధికశాతం పద్దెనిమిదేళ్ల నుంచి ముప్పైఐదు ఏళ్ల వయస్సు ఉన్నవారే. సంపాదన చేస్తున్న భర్తో, లేక కుమారుడో చేతికి అందివస్తున్న బిడ్డలను కోల్పోయిన ఆ కుటుంబాల పరిస్థితి మనసు పెట్టి పెద్దలు ఒక్కసారి ఆలోచించాలి. ఒకటి, రెండు కుటుంబాలు కాదు యేటా వేలాది కుటుంబాలు వీధిన పడుతున్నాయి. వారి పరిస్థితులు ఎలా ఉంటాయో ఒక్కసారి ఆ కుటుంబ సభ్యుల విషాదగాధలు వింటే ద్రవించని హృదయం ఉండదు. యేటా వేలాదిమంది రోడ్డు ప్రమాదంలో అసువులు బాస్తుంటే పట్టించుకోకపోవడం క్షంతవ్యంకాదు. ఈప్రమాదాల గురించి పాలకులకు తెలియందికాదు. ప్రమాదాల్లో ప్రముఖులు ఎవరైనా చనిపోయినప్పుడో లేక పెద్దఎత్తున మరణాలు సంభవించినప్పుడో ప్రమాదాలను నివారిస్తామని, బాధ్యులపై చర్యలు తీసుకుంటామని భవిష్యత్తులో అవి జరగకుండా చూసుకుంటామని భారీగా ప్రకటనలు ఇవ్వడం ఆతర్వాత మరిచిపోవడం సంప్రదాయంగా మారింది. గతంలో విజయవాడలో రోడ్డు ప్రమాదంలో అప్పటి ముఖ్యమంత్రి ముఖ్యకార్యదర్శిరాఘవేంద్రరావు మరణించినప్పుడు దాదాపు రాష్ట్ర యంత్రాంగం అంతా విజయవాడకు వెళ్లింది. అప్పటికప్పుడు కొన్ని నిర్ణయాలు తీసుకునేందుకు అంకురార్పణ జరిగింది. రోడ్డు భద్రతాసంస్థను ఏర్పాటుచేశారు. ఆతర్వాత కొన్ని మార్పులతో మరింత పటిష్టంగా పర్యవేక్షించేందుకు పోలీసు డైరెక్టరేట్ జనరల్ స్థాయి అధికారిని ఆ విభాగానికి అధిపతిగా నియమించారు. తెలుగు రాష్ట్రాలు విడిపోయిన తర్వాత ఈ భద్రతావిభాగం కూడా రెండుగా ఏర్పడింది. అప్పటినుండి ఇప్పటివరకు ఆ ఉన్నతాధికారులకు జీతభత్యాలు ఇస్తున్నారేతప్ప పని కల్పించ లేదు. వ్యక్తులమీద కోపంతో వ్యవస్థను కూలదోశారనేందుకు ఇదొక ప్రత్యక్ష ఉదాహరణ. రాష్ట్రంలోనే కాదు రోడ్డుప్రమాదాల తీవ్రతను గుర్తించిన కేంద్రప్రభుత్వం2005లో కేబినెట్ సబ్ కమిటీ సూచన మేరకు రహదారిభద్రత, ట్రాఫిక్ నిర్వహణపై ఎస్.సుందరం నేతృత్వంలో ఒక కమిటీనినియమించింది. దేశవ్యాప్తంగా జరుగుతున్న రోడ్డుప్రమాదాలను సమగ్రంగా అధ్యయనంచేసిన ఆ కమిటీ 2007లో ఒకనివేదికను సమర్పించింది. ఎనభైశాతం ప్రమాదాలు డ్రైవర్ల నిర్లక్ష్యం, మద్యం సేవించడం తదితర కారణాలవల్లనే జరుగుతున్నాయని చాలాస్పష్టంగా పేర్కొంది. ఆ తర్వాత ఎన్నో అధ్యయనాలు జరిగాయి. చట్టాల్లో మార్పులు తెచ్చారు. ఎందరి మీదనో చర్యలు తీసుకుంటున్నామని చెప్తున్నారు. కానీ ప్రమాదాలు అంతకంతకు పెరుగుతున్నాయే తప్ప తగ్గడంలేదు. భారత్‌లో నడిచేవాహనాల సంఖ్య మొత్తం ప్రపంచ వాహనాల్లో కేవలం ఒకశాతం మాత్రమే. కానీ దేశంలో జరుగుతున్న రహదారి ప్రమాదాల్లో మొత్తం ప్రపంచ రోడ్డు ప్రమాదాల్లో పదకొండు శాతానికిపైగా ఆక్రమిస్తున్నాయంటే పరిస్థితి అర్థంచేసుకోవచ్చు. అన్నింటికంటే ముఖ్యంగా మద్యంమత్తులో వాహనాలు నడిపి ప్రాణాలుతీసే వాహన చోదకులకు కఠినమైన శిక్షలతో పాటు మళ్లీ జీవితంలో వాహనం నడపడానికి వీల్లేకుండా పటిష్టమైన చట్టాన్ని రూపొందించాలి. ప్రమాదాల నివారణకు, నియంత్రణకు అన్ని చర్యలు చేపట్టాలి. అంతేకానీ సమీక్షలు, సమావేశాలు, పత్రికా ప్రకటనలతో కాలం గడిపితే ప్రమాదాలు మరింత పెరగకమానవు.

మితభాషి ఎక్కువగా వినగలుగుతాడు గనుక అతనే అధికంగా నేర్చుకుంటాడు.




లాల్ సాంగ్‌రపా

ప్రపంచం మొత్తం మన నుండి తొలగినప్పుడు, మన ప్రపంచంలోకి అడుగు పెట్టినవాడే నిజమైన మిత్రుడు.



నేతాజి

## ప్రజావాక్కు



### యధేచ్ఛగా గోవుల అక్రమ రవాణా

తూర్పుగోదావరి జిల్లా గొల్లప్రోలు జాతీయ రహదారి మీదుగా రాష్ట్రంలో ఇతర ప్రాంతాలనుండి నిత్యం ట్రావెలర్స్ టెంపోలో వందల కొద్ది గోవులను అక్రమంగా రవాణా చేస్తున్నా సంబంధితఅధికారులు పట్టించుకోకపోవడం బాధాకరం. కొంత మంది అక్రమ వ్యాపారస్తులు అన్ని నిబంధనలకు నీళ్లొదిలి ఒడిశా, మధ్యప్రదేశ్‌ల నుండే కాకుండా రాష్ట్రంలో కొత్త వలస, పార్వతీపురం, శ్రీకాకుళం, నర్సీపట్నం, పాడేరు మున్నగు ప్రాంతాల నుండి టెంపోవాహనాలలో వందలసంఖ్యలో గోవులను తాళ్లతోకట్టేసి, చోటులేకపోయినా కుక్కేసి అమానవీయంగా సామర్లకోట, పిఠాపురం ప్రాంతాల్లో ఉన్నపశువుల కబేళాలకు అక్రమంగా తరలిస్తున్నారు. ఇక్కడ పశువులను అతికిరాతకంగా వధించి మాంసాన్ని ప్యాకింగ్ చేసి తరలిస్తున్నారు. పరమ పవిత్రమైన పుణ్యక్షేత్రాలకుఆలవాలమైన పిఠాపురం, సామర్లకోట ప్రాంతాలలో గోవధ జరుగుతుండడం బాధాకరం.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### ప్రజాధనం వృధా కాదా?

రాష్ట్రంలో ప్రధానమంత్రి సభల నుంచి ప్రభుత్వ అధికార సమావేశాలకు అధికారపార్టీ గర్జనలకు ప్రజలను బలవంతంగా తరలిస్తున్నారు. ఈతరలింపులో బెదిరింపులు, ప్రలోభాలు చోటు చేసుకోవడం అవే ప్రసార మాధ్యమాల్లో విస్తృతంగా ప్రచారం అవుతుండడంతో ప్రజల్లో పాలకులపై చులకన భావం ఏర్పడుతుంది. అధికారదుర్వినియోగం, జనాల తరలింపునకు వాహనాలఏర్పాట్లకు కోట్లరూపాయలు ఖర్చుచేస్తున్నారు. గత ప్రభుత్వం విభజన హామీల్లో భాగంగా ప్రత్యేక హోదా సాధనకు ధర్మపోరాట సభలు నిర్వహిస్తే ప్రజాధనం వృధా చేస్తున్నారని గగ్గోలు పెట్టిన వైకాపాఇప్పుడు చేస్తున్నదేమిటి? ముఖ్యమంత్రి భద్రత పేరుతో ఆయా ప్రాంతాల్లో జనజీవనాన్ని పూర్తిగా స్తంభింపచేస్తున్నారు. పేదల పరిస్థితి దయనీయం.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### ఎవరిని నమ్మాలి?

పలువురు అధికార వైకాపానేతలు మోసం చేశారంటూ ఆత్మహత్యలకు పాల్పడుతున్న వార్తలు నిత్యంపత్రికల్లో వస్తున్నాయి. కొన్ని నియోజకవర్గాల్లో సొంతపార్టీ కార్యకర్తలే హత్యలకు గురవుతున్నారు. కొందరు పోలీసులను ఆశ్రయిస్తున్నారు. ఎమ్మెల్యేల కుటుంబ సభ్యులే బాధితులుగా వీధులకెక్కడం తాజాగా చూస్తున్నాం. ఇక్కడి పరిస్థితులతో తలబొప్పికట్టి పలువురు నేతల కుటుంబ సభ్యులు పక్క రాష్ట్రాలకు తరలిపోతుండడం అసలు ఎవరిని నమ్మాలో తెలియని అయోమయ పరిస్థితి.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### ఉపాధ్యాయులలో తీవ్ర నిరాశ

ఎపిలో ప్రభుత్వ ఉపాధ్యాయులు తీవ్ర నిరాశలో ఉన్నారు. గత వేసవి సెలవులలోనే ఉపాధ్యాయ బదలీలు చేస్తామన్నారు. ఇంతవరకు ఉత్తర్వుల ప్రకటన విడుదల చేయలేదు. జిల్లాల పునర్విభజన తర్వాత దూరప్రాంతాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులుబదలీ ఉత్తర్వులకొరకు ఎదురుచూస్తున్నారు. అక్టోబర్‌లో పదోన్నతులు పొందిన ఉపాధ్యాయులు, 1998 డిఎస్సీ అర్హత పొందిన ఉపాధ్యాయు కూడా నియామక ఉత్తర్వుల కోసం చూస్తున్నారు. ఖాళీ పోస్టులను భర్తీ చేయకపోవడంతో పలు పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత వేధిస్తోంది. పదో తరగతి పరీక్షలు దగ్గర పడుతుండడం, పాఠశాలల విలీనంతో టీచర్ల కొరతను గుర్తించిన ప్రభుత్వం ఉపాధ్యాయుల సర్దుబాటుకు కసరత్తు ప్రారంభించింది. అలాకాక తక్షణమే బదలీలు జరిపి ఖాళీలను భర్తీ చేయాలని ఉపాధ్యాయులు కోరుకుంటున్నారు.

-చల్లాచంద్రశేఖర్ రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### నమ్మేదెలా?

ముఖ్యమంత్రిగారు ఇటీవల కాలంలో ప్రభుత్వవేదికలపై నుంచి నన్ను నమ్మండి, నన్నేనమ్మండి అనిప్రజలను వేడుకుంటున్నారు. అయితే బాబాయి హత్య కేసులో రాష్ట్రంలో విచారణ సరిగా జరగడం లేదని, సాక్షులను, చివరకు సి.బి.ఐ.ని కూడా బెదిరిస్తున్నారని, విచారణ ప్రక్రియను రాష్ట్రం వెలుపల జరపాలని వివేకానంద రెడ్డి కుమార్తె సుప్రీంకోర్టును ఆశ్రయిస్తే అందరి వాదనలను పరిగణనలోకి తీసుకున్న సుప్రీంకోర్టు రాష్ట్రంలో విచారణ సరిగా జరగడం లేదని కేసును పక్క రాష్ట్రానికి తరలించారు. ముఖ్యమంత్రిని కుటుంబ సభ్యుల నుంచి సుప్రీంకోర్టు వరకు ఎవరూ నమ్మడం లేదు. పెట్టుబడిదారులు ఎప్పుడో రాష్ట్రం వైపు చూడటం మానేశారు. కోడి కత్తి కేసు అతీగతీ లేదు. ప్రజలు ఈ వాస్తవాలని గమనిస్తున్నారు. నా వెంట్రుకలు ఎవరూ పీకలేరు అని సవాల్ విసిరిన ముఖ్యమంత్రి గారు నన్నే నమ్మండి అని వేడుకోవడం విచిత్రంగా ఉంది.?

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### పాలకులకు బుద్ధి చెప్పాలి

అమ్మోపులి కథలోని బాలుడి పరిస్థితిని నేటి పాలకులు ఏదో ఒకనాడు ఎదుర్కోనవలసి వస్తుంది. పాలకులు చెప్పే అబద్ధాలనుప్రజలు మొదటిసారి నమ్ముతారు. రెండోసారి నమ్ముతారు. మూడోసారీ నాలుగోసారి ఇలా కొంతకాలం నమ్ముతారు. ప్రతీసారి ఇచ్చిన హామీ మళ్లీ ఇస్తుండటంతో ఓట్ల కోసం అబద్ధాలు చెబుతూ తమని మోసం చేస్తున్నారనే నిజం తెలుసుకుంటారు. చివరకు బాలుడికి అయినట్టే వీరికి అవుతుంది.

-మిథునం, హైదరాబాద్

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఉగ్రవాద నియంత్రణకు ఆర్థిక వనరుల కట్టడి

**ఉగ్రవాద విధ్వంసం, పర్యవసానాలు పాకిస్థాన్‌కి ఇప్పుడిప్పుడే తెలిసివస్తున్నాయి. భారతదేశం, శాంతి, సౌభ్రాతృత్వానికి ప్రతీక. ప్రపంచ శాంతికై బుద్ధుని బోధనలు, సత్య,అహింసతో మహాత్ముడు బోధనలు, ప్రపంచశాంతి, భద్రతకు ప్రతిపౌరుడు కృషిచేయాలని రాజ్యాం గంలో పొందుపరిచిన 51అధికరణంతో ప్రపంచ పటంలో భారత దేశం తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంది. అలాంటి మనదేశం నేడు తీవ్రవాద, వేర్పాటువాద, దాడులతో అతలాకుతలమవుతోంది. మత మౌఢ్యంతో,రాజ్య భూ ఆక్రమణపై కొన్ని ఉగ్రవాద సంస్థలు ఏర్పడితే, మరికొన్ని ఉగ్రవాద సంస్థలు దేశాల ఆర్థిక, రాజకీయ వ్యవస్థలను కూల్చివేస్తున్నాయి.**

డాక్టర్ ఎ.కుమారస్వామి

నేడు ప్రపంచం ఎదుర్కొంటున్న అనేకమైన సవాళ్లలో ఉగ్రవాదంపెను సవాలుగా మారింది. నానాటికీ అనేక రూపాలలో రూపాంతరం చెందుతున్న ఉగ్రవాదం నేడు ప్రపంచంలోని అన్ని దేశాల ఆర్థిక, రాజకీయవ్యవస్థలను, ప్రజల జీవనాన్ని చిన్నాభిన్నం చేస్తూ దేశ సార్వభౌమాధికారానికి సవాలుగామారింది. ఒకప్పుడు ఉగ్రవాదాన్ని పెంచి పోషించిన ఉగ్రవాద దేశాలునేడు అదే ఉగ్రవాదం చెరలో బందీలై ప్రాణాలు కోల్పోతున్న సంఘటనలు నేడు ప్రపంచం గమనిస్తోంది. దీనికి పాకిస్థాన్, అఫ్ఘానిస్థాన్లే చక్కని ఉదాహరణ. అఫ్ఘానిస్థాన్‌లోని ఉగ్రవాద తాలిబన్లకి, పాకిస్థాన్‌కి చెందిన తెహ్రీక్ ఇ పాకిస్థాన్ అనే ఉగ్రవాద సంస్థ సహకారం అందించింది. 2021 ఆగస్టులో అఫ్ఘానిస్థాన్ తాలిబన్ల వశమవడంతో అది పాకిస్థాన్ విజయంగా పాకిస్థాన్ సంబరాలు జరిపింది. ఇది ఇస్లాం విజయంగా అభివర్ణించింది. కానీ సంవత్సరం కూడా తిరగకముందే అఫ్ఘానిస్థాన్, పాకిస్థాన్‌కు సరిహద్దు ప్రాంతమైన చమన్ సరిహద్దు ప్రాంతాన్ని పాకిస్థాన్ నవంబర్ నెలలో మూసివేసింది. ఈ ప్రాంతం ఇరు దేశాల మధ్య వాణిజ్యం రవాణాకి, ప్రజల రాకపోకలకి ప్రధాన మార్గం. చమన్ ప్రాంతం మూసివేతతో పాకిస్థాన్‌లో ఆహార సరుకుల కొరతఏర్పడింది. దీంతోపాటుగా పాకిస్థాన్ ఆర్మీ జవాను గుర్తు తెలియని అఫ్ఘానిస్థాన్ పౌరుడు హత్య చేశాడు. ప్రతీకారంగా పాకిస్థాన్‌లోని ఖైబర్ ఫఖ్తున్‌ఖ్వాలోని లాకీమర్వత్ అదే పోలీసుస్టేషన్ పరిధిలోని పోలీసు వాహనంపైనా అఫ్ఘానిస్థాన్‌కి చెందిన ఉగ్రవాదులు దాడి చేయడంతో పోలీసు సిబ్బంది మరణించారు. 2022 నవంబర్ నాటికి ఉగ్రవాదాన్ని పెంచి పోషించిన పాకిస్థాన్‌లో 250 ఉగ్రదాడులు జరుగగా 433 మంది ప్రజలు,పోలీసు సిబ్బంది ప్రాణాలు కోల్పోయారు. దీంతో పాకిస్థాన్ ప్రధాన షహబాజ్ షరీఫ్ దేశం ఉగ్రవాద సమస్యను ఎదుర్కొంటుందని గగ్గోలు పెడుతున్నారు. ఉగ్రవాద విధ్వంసం, పర్యవసానాలు పాకిస్థాన్‌కి ఇప్పుడిప్పుడే తెలిసి వస్తున్నాయి. భారతదేశం, శాంతి, సౌభ్రాతృత్వానికి ప్రతీక. ప్రపంచ శాంతికై బుద్ధుని బోధనలు, సత్య,అహింసతో మహాత్ముడు బోధనలు, ప్రపంచశాంతి, భద్రతకు ప్రతిపౌరుడు కృషిచేయాలని రాజ్యాంగంలో పొందుపరిచిన 51అధికరణంతో ప్రపంచ పటంలో భారత దేశం తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంది. అలాంటి మనదేశం నేడు తీవ్రవాద, వేర్పాటువాద, దాడులతో అతలాకుతలమవుతోంది. మత మౌఢ్యంతో,రాజ్య భూ ఆక్రమణపై కొన్ని ఉగ్రవాద సంస్థలు ఏర్పడితే, మరికొన్ని ఉగ్రవాద సంస్థలు దేశాల ఆర్థిక, రాజకీయ వ్యవస్థలను కూల్చివేస్తున్నాయి. దేశంలో ప్రధానంగా 1993లో ముంబై వరుస బాంబు పేలుళ్లు, 2001 భారత పార్లమెంటుపైన దాడి, 2003లో ఢిల్లీలో బాంబు పేలుళ్లు, ఆ తర్వాత 2005 సంవత్సరంలో ఉత్తరప్రదేశ్ వారణాసిలో బాంబు పేలుళ్లు, 2007 హైదరాబాద్ గోకుల్ చాట్‌లో బాంబు పేలుడు, 2008లో ముంబై తాజ్‌హోటల్‌పై దాడి, 2016 పఠాన్ కోట్‌పై దాడులతోపాటు అనేక జన సమూహప్రాంతాల్లో బాంబులను అమర్చి వేలాదిమంది ప్రాణాలను బలితీసుకుంది. కొన్ని దశాబ్దాలుగా ఉగ్రవాద దాడులకు బలవుతున్న మన భారతదేశం ఉగ్రవాద చర్యలను ఎదుర్కొంటూ, నిర్విరామంగా ఉగ్రవాద నియంత్రణకు కృషి చేస్తుంది. అనేక సందర్భాల్లో అంతర్జాతీయ వేదికలపైన ఉగ్రవాద నియంత్రణకు ప్రపంచ దేశాలు కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చింది. ఉగ్రవాద, తీవ్రవాద నిర్మూలనకు ప్రధానంగా ఐక్యరాజ్యసమితి, అమెరికా,ఫ్రాన్స్,ఆస్ట్రేలియా లాంటి దేశాలు నడుం బిగిస్తున్నాయి. ఐక్యరాజ్యసమితిలోని యూఎన్



సెక్యూరిటీ కౌన్సిల్ ఫర్ రిజల్యూషన్ ద్వారా 1999,2001 యూఎన్ ఆఫీస్ ఆఫ్ ది కౌంటర్ టెర్రరిజం, టెర్రరిజం ప్రివెన్షన్ బ్రాంచ్ ద్వారా తీవ్రవాద కార్యకలాపాలను నియంత్రిస్తుంది. 1989 సంవత్సరంలో పారిస్‌లో జరిగిన జి-7దేశాల సమావేశంలో ఇస్లామిక్, స్టేట్ ఆల్‌ఖైదా వంటి ఉగ్రవాద సంస్థలకు అందే నిధుల నియంత్రణకై ఫైనాన్షియల్ యాక్షన్ టాస్క్‌ఫోర్స్‌ను కూడా ఏర్పాటు చేసింది. ఈ ఉగ్రవాద విజృంభణకు కారణమవుతున్న ఆర్థిక మూలాలను, ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న సంస్థలను నియంత్రించినట్లయితే కొంతమేరకు ఉగ్రవాదాన్ని నియంత్రిచవచ్చు ననే అంశాలని గమనించిన ప్రపంచ దేశాలు ఉగ్రవాద చర్యల నియంత్రణకై కలిసికట్టుగా నడుం బిగించాయి. ఇందులో భాగంగా నవంబర్ 18,-19, 2022 నాడు జరిగిన 'నో మనీ ఫర్ టెర్రర్' అనే అంశంపై న్యూఢిల్లీలో తీవ్రవాదం వ్యతిరేకంగా సమావేశం నిర్వహించడం జరిగింది. మొట్టమొదటి తీవ్రవాద నియంత్రణ సమావేశం పారిస్‌లో 2018, ఏప్రిల్ 25,26న అంతర్జాతీయ స్థాయిలో 'కం బ్యాటింగ్ ది ఫైనాన్స్ ఆఫ్ డైష్ అండ్ ఆల్‌ఖైదా' అనే పేరుతో ఫ్రాన్స్‌లో సమావేశం నిర్వహించగా 70 దేశాలు సమావేశంలో పాలుపంచుకున్నాయి. తీవ్రవాద సంబంధిత సమాచారాన్ని మార్పిడి చేసుకోవాలని, తీవ్రవాదం నియంత్రణకు అన్ని దేశాలు కృషి చేయాలని తీర్మానించుకున్నాయి. ఆ తర్వాత2019లో ఆస్ట్రేలియా రాజధాని మెల్‌బోర్న్‌లో రెండవ అంతర్జాతీయ స్థాయిలో తీవ్రవాదం నియంత్రణకు సమావేశం నిర్వహించడంజరిగింది. ఇందులో 65 దేశాలు, 15అంతర్జాతీయ సంస్థలు పాలుపంచుకున్నాయి. మూడవ అంతర్జాతీయ వ్యతిరేక సమావేశానికి సమావేశం భారత్ వేదికైంది. ఈ సమావేశం తీవ్రవాద ఆర్థిక కార్యకలాపాలను నార్కోటిక్స్, బిట్‌కాయిన్, క్రిప్టోకరెన్సీ ద్వారా ఎక్కువ మొత్తంలో డబ్బు కూడబెట్టి దాన్ని తీవ్రవాద కార్యకలాపాలకు ఉపయోగిస్తున్నారు. వీటిని దృష్టిలో ఉంచుకొని ఈ ఆర్థిక మూలాలను కట్టడి చేసినట్లయితే కొంత మేరకు తీవ్రవాదాన్ని నియంత్రించవచ్చుననే భావనకు ప్రపంచ దేశాలు వచ్చాయి. ఆధునిక సాంకేతికతను ఉగ్రవాదులు దుర్వినియోగం చేస్తూ ఆన్‌లైన్ ద్వారా అనేక నేరాలకు పాల్పడుతున్నారు. ఈ నేరాల ద్వారా సంపాదించిన డబ్బును కూడబెట్టి వీటిని తీవ్రవాద కార్యకలాపాలు కొనసాగించడానికి ఆయుధాల కొనుగోలుకు, కాశ్మీర్, పంజాబ్, అసోం లాంటి కొన్ని ప్రాంతాలలో ఉగ్రవాద చర్యలను ప్రేరేపిస్తూ, పోలీసులపైన, ఆర్మీ సిబ్బందిపైనా రాళ్ల రువ్వడం, పెట్రోల్ బాంబు విసరడం, డ్రోన్ల కొనుగోలు, ప్రభుత్వ కార్యాలయాలను తగులబెట్టడం ఇలాంటి అనేక దుశ్చర్యలకు పాల్పడుతూ దేశ అంతర్గత భద్రతకు భంగం కలిగిస్తున్నారు. తీవ్రవాద ముఠాలు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి అంతర్జాలంలో వివిధ దేశాలను రహస్యాలను సేకరిస్తూ చిన్నాభిన్నం చేస్తున్నాయి. ఉగ్రవాద కార్యకలాపాల నిర్వహణకు సుమారు ఐదువేల వెబ్‌సైట్‌లను తీవ్రవాద సంస్థలు ఏర్పాటు చేశాయి. ఇందులో ముఖ్యంగా ట్విట్టర్, ఫేస్‌బుక్, యూట్యూబ్‌ల ద్వారా ఉగ్రవాద కార్యకలాపాలకు సంబంధించిన అంశాలను, ప్రసంగాలను మార్పిడి చేసుకుంటున్నారు. ఆధునిక,ఆర్థికవ్యవస్థకు పేరుగాంచిన డిజిటల్ చెల్లింపులద్వారా నిధులను సేకరించి, వీటి ద్వారా అత్యాధునిక కమ్యూనికేషన్ వ్యవస్థను, ఆయుధాలను కొనుగోలు చేస్తున్నారు. డ్రోన్లతో విధ్వంసం సృష్టించడం తీవ్రవాదులు కొత్తగా ఎంచుకున్న పంథా. భారత్, పాకిస్థాన్ సరిహద్దుల ఈ డ్రోన్ల ద్వారా ఉగ్రవాదులకు సమాచారాన్ని అందించడం, ఆయుధాలు, మారకద్రవ్యాలు, ఇతర సామాగ్రిని చేరవేస్తున్నారు. 2021 జమ్మూకాశ్మీర్‌లోని వైమానిక స్థావరంపైన డ్రోన్లను ప్రయోగించారు. నియంత్రణకు భారతదేశం అనేక చట్టాలను రూపొందించింది. ఇందులో ప్రధానంగా చట్ట వ్యతిరేక కార్యకలాపాల చట్టం 1967 (యుఎపిఎ), ఉగ్రవాద నిరోధక చట్టం 2002 (పిఒటిఎ) ప్రివెన్షన్ ఆఫ్ మనీలాండరింగ్ యాక్ట్ 2002 వీటితో అనేక తీవ్రవాద చట్టాలను ప్రభుత్వాలు రూపొందిస్తున్నాయి. ఇందులో ప్రధానంగా మోడీ ప్రభుత్వం దేశ భద్రతలు చర్యలుఅభినందనీయం. దేశ భద్రతవిషయంలో ప్రపంచ దేశాలతోపాటుగా మనదేశంలోని ప్రతి పౌరుడు దేశ సార్వభౌమాధికారాన్ని, లౌకికతత్వాన్ని, ప్రపంచ శాంతిని కాపాడుతూ ఉగ్రవాద, తీవ్రవాదనిర్మూలనకు తనవంతుగా కృషి చేయాలి. ●

# ప్రతి పౌరునికి సమ న్యాయం జరగాలి!

రామ కిష్టయ్య సంగనభట్ల

రాజ్యాంగ రూపకర్త అంబేద్కర్ భిన్నత్వ సమ్మేళితమైన దేశానికి రాజ్యాంగాన్ని రూపొందించడంలో ప్రముఖ పాత్రలో ఎంతగానో శ్రమించారు. ప్రభుత్వ విధి విధానాలు, శాసనసభల రూపకల్పనతోపాటు కోట్లాది మంది పీడిత ప్రజల ఆశయాలను ప్రతిబింబించేలా రాజ్యాంగాన్ని లిఖించారు. కులాలు, విభిన్నమతాలు, రకరకాల కట్టుబొట్టు ఆచార వ్యవహారాల సంఘటిత భారతావనికి స్వపరిపాలనా రూపకల్పనను రాజ్యాంగబద్ధం చేశారు. రాజ్యాంగం అంటే దేశానికి ప్రజలకు, ప్రభుత్వానికి కరదీపిక వంటిది. ఆ దీపస్తంభపు వెలుగుల్లో సర్వసత్తాక సౌర్వభౌమాధికార దేశంగా ప్రగతివైపు అడుగులు వేయాలి. అందుకనే రాజ్యాంగానికి ఆధునిక ప్రజాస్వామ్య చరిత్రలో అంతటి విశిష్టమైన స్థానముంది. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మనదేశం కంటే ముందు అనేక దేశాలు రాజ్యాంగాలను రచించాయి. భారతతొలి రాష్ట్రపతి బాబు రాజేంద్రప్రసాద్ నేతృత్వంలో డా.బాబా సాహెబ్ అంబేద్కర్ అధ్యక్షతన డ్రాఫ్టింగ్ కమిటీని ఏర్పాటు చేశారు. రాజ్యాంగాన్ని తయారు చేసుకోవడానికి దేశంలోని సుప్రసిద్ధ నాయకులు, అనుభవజ్ఞులు, విద్యావేత్తలు, న్యాయ కోవిదులు, వివిధరంగాల ప్రముఖులతో రాజ్యాంగ నిర్మాణ సభను నిర్వహించుకున్నారు. రాజ్యాంగమంటే కేవలం ప్రభుత్వ విధివిధానాలు, శాసనసభల రూపకల్పనే కాదు కోట్లాది పీడిత ప్రజల ఆశయాలను ప్రతిబింబించాలన్నది బాబా సాహెబ్ ప్రధానాశయం. ఆయన కృషి ఫలితంగానే ప్రపంచంలోనే కొత్తదైన రాజ్యాంగం రూపుదిద్దుకుంది. అందుకనే ప్రపంచంలోని అనేక దేశాల రాజ్యాంగాల కంటే భారత రాజ్యాంగం ఉన్నత విలువలు కలిగిందంటూ మన్ననలు పొందింది. రాజ్యాంగ మౌలిక లక్ష్యం సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని అందరికీ అందించడం. ఈలక్ష్యం ప్రజల హక్కులకు రూపాన్నిచ్చింది. ప్రజాస్వామ్య సంప్రదాయాలను పరిరక్షించేందుకు స్వతంత్ర ప్రతిపత్తిగల సమర్థవంతమైన న్యాయాన్ని ఇవ్వగల వ్యవస్థ రూపకల్పనే రాజ్యాంగం. చట్టం ముందు సమాన పరిగణన, వ్యక్తిగత స్వేచ్ఛ వంటి అంశాల అధ్యయనం ద్వారా భారతీయ న్యాయవ్యవస్థ పాత్రను బలోపేతం చేయడం జరిగింది. రాజ్యాంగం అమలు ద్వారా పౌర హక్కుల అవగాహనను వివిధ దశల్లో విస్తృతపరిచారు. ప్రాథమిక హక్కులకు పెద్దపీట వేశారు. వీటన్నింటికి రక్షణ న్యాయవ్యవస్థ కాబట్టి రాజ్యాంగ మూసాయిదా సంతకాల రోజును జాతీయ న్యాయదినోత్సవాన్ని జరపడానికి ఎంచుకున్నారు. ప్రభుత్వాలు చట్టాలు ప్రజావ్యతిరేకంగా ఉన్నా,రాజ్యాంగాన్ని అతిక్రమించేవిగా ఉన్నా, అవి చెల్లవని చెప్పే అధికారం రాజ్యాంగ ధర్మాసనాలకు ఉన్నది. సుప్రీంకోర్టు ఇచ్చే తీర్పులకు కూడా చట్టహోదా ఉంటుంది. అయితే కోర్టుల లో కేసుల నమోదు రేటు రానురాను పెరుగుతున్నది. న్యాయ మూర్తుల కొరత ఉన్నందున కేసుల పరిష్కారం సత్వరం జరు గక, చాలా కాలవ్యవధి పడుతున్నది. ఒక్క అమాయకుడికి కూడా అన్యాయం జరగకూడదన్న సూత్రం న్యాయవ్యవస్థకు పునాది. అందుకే న్యాయం అందడంలో జాప్యం కారణంగా చాలా మంది కోర్టుల్ని ఆశ్రయించడానికి సందేహిస్తున్నారనేది వాస్తవం. అయితే న్యాయవాద వృత్తిలో ఉన్నవారంతా చట్టబద్ధంగా సమస్యలను పరిష్కారించుకోవాల్సిందిగా, ప్రజల్ని చైతన్యపర్చాల్సిన అవసరం ఉన్నది. ఈ మేరకు ప్రజల్లో విశ్వాసం పెంపొందించగలగాలి. బాధితుల హక్కులను కాపాడ టం, తీవ్రమైన నేరాలను నివారించడం, ప్రపంచంలోని శాంతి,భద్రతలకు భంగం వాటిల్లకుండా చేయడానికి ప్రతి ఒక్కరి భాగస్వామ్యయుత కృషి జరగాలి.●

# పేద దేశాలపై కనికరం లేదా?

బి.లలితానంద ప్రసాద్

పాకిస్థాన్‌లో రోజుకు ఆరు గంటలు పైగా విద్యుత్ సరఫరా ఉండటం లేదు. ఘనా ప్రభుత్వం చెల్లింపులు నిలిపివేయడంతో అక్కడి కాంట్రాక్టర్లు రహదారి నిర్మాణాలు స్తంభింపచేశారు. దీంతో అక్కడి బడి పిల్లలు మధ్యాహ్న భోజన సరఫరాను సాగే అవాంతరాలతో ఆపేయాల్సి వచ్చిందని హెచ్చరిస్తున్నారు. ఎల్ సాల్వడార్‌లోని వైద్యశాలల్లో వృద్ధుల సేవలకు వారికి సంబంధించిన ఇతర కార్యక్రమాలకు పరిమితులు విధిస్తున్నారు. ఇలాంటివి ఇంకెన్నో వెలుగు చూడనివి ప్రపంచవ్యాప్తంగా అనేక అల్పాదాయ కడు పేద దేశాలలోనూ మానవాళిని పట్టి పీడిస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా అభివృద్ధి చెందుతున్న అనేక దేశాలలో ప్రభుత్వాలు పలురూపాల ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోనడం నిత్యకృతమైంది. వారు ద్రవ్యకొరతతో అవసర వ్యయాలను, పెట్టుబడులను తగ్గిస్తున్నారు. కోతలు విధిస్తున్నారు. దీనికి కారణం వారిపై నానాటికీ పెరుగుతున్న రుణభారం, చెల్లింపుల ఒత్తిడి లాంటివి. పులిమీద పుట్రలా ఫెడరల్ రిజర్వుపెంచిన, పెంచుతున్న వడ్డీల భారం చెల్లింపులు బరువు ఎక్కువ అవుతుంది మరింతగా ఈ దేశీయ వ్యయంలో విపరీత కోతలతో ప్రపంచవ్యాప్తంగా అతి పేద దేశాల ప్రజలు నానా ఇక్కట్ల పాలవుతున్నారు. అందునా ఉక్రెయిన్‌పై రష్యాదాడి కారణంగా పలు విధాల ఏర్పడిన విపత్తులు ఒకవక్క,గతంలో మహమ్మారి కొవిడ్-19 పరిణామాలు అక్కడి ప్రభుత్వాన్ని పేదలని ఉమ్మడిగా పీడిస్తున్నాయి. గత దశాబ్దంలో అతి తక్కువ వడ్డీతో పశ్చిమదేశాలు, చైనా లాంటివి అనేక వర్ధమాన అభివృద్ధి చెందుతున్న దేశాలకు ఉదారంగా రుణాలిచ్చాయి. దానితో ఆయా దేశాల రుణభారం అనూహ్యంగా ఎన్నడూ లేనంతగా పెరిగిపోయింది. అది 2022 చివరకు ప్రపంచ జిడిపిలో 64.5శాతం ఉన్నట్లు ఐఎంఎఫ్ అంచనా వేసింది. అదే 2008లో అదే దేశాలలో ప్రభుత్వం రుణం అప్పటిజిడిపిలో 33.3 శాతంగా ఉంది. ఇంచుమించుగా ఇటీవల ఇది దాదాపు రెట్టింపు అయినట్లు తెలుస్తోంది. చెల్లింపులప్పుడు ఈ రుణభారం మరింత వ్యయంతో కూడుకున్నది. ఇందుకు ముఖ్య కారణం స్వదేశీ కరెన్సీలన్ని డాలర్ మారకపు విలువతో బలహీనపడటం వలన. ఆయా దేశాలు వారి వారి అత్యవసర ఆహార, ఇంధన లాంటి వాటి దిగుమతులపై అదనంగా చెల్లించాల్సి వస్తోంది. వీటిలో కొన్ని ఆయా దేశాల్లోని పేదలకి సబ్సిడీలతో తగ్గింపు ధరకు సరఫరా చేస్తుంటారు. వాటిపై ఈ దుష్ప్రభావం అపారంగా పడుతుంది. దానితో వారి బతుకు భారం మరింత దుర్భరం అవుతుంది. దినదినం గడపటం గగనమవుతోంది. అధిక వడ్డీలకు గడువుతీరుతున్న బాండ్ల చెల్లింపులకు అనేక పేదదేశాలు కష్టాలు ఎదుర్కొనక తప్పడంలేదు. బాండ్ల వారికి అసలుతోపాటు వడ్డీచెల్లించాల్సి వస్తుంది. వీటి పర్యవసానాలుఆయా దేశాల ప్రజల్ని అన్నివిధాల పీల్చిపిప్పి చేస్తున్నాయి. జెపిమోర్గాన 69 దేశాల ఎమర్జింగ్ మార్కెట్ బాండ్ల సూచికలో మూడింట ఒకవంతు దేశాల బాండ్లవ్యాపారం పది శాతంపైగా ఆదాయం ఇస్తున్నట్లు పేర్కొంది. ఈ రేట్ల ప్రకారం కొత్త బాండ్ల జారీకి సంసిద్ధం అవ్వలేక అనేక దేశాలు కొట్టుమిట్టాడుతున్నాయి. వివిధ పరిణామాల కొత్త బాండ్ల అమ్మకాలు అత్యల్పం. అల్ప,కింది మధ్యస్థ ఆదాయం కలిగిన ప్రభుత్వాలు 2022 మొదటి తొమ్మిది నెలల్లో గత సంవత్సరం కన్నా 70శాతం తగ్గాయి. కిందిస్థాయి ఆదాయ దేశాలు రుణాల చెల్లింపుల్లో తీవ్ర వైఫల్యం చెందినట్లు మరిన్ని ఆ దిశగా పయనిస్తున్నట్లు ప్రకటించడం ప్రస్తుతం నెలకొన్న దారుణ పరిస్థితికి అద్దంపడుతుంది. ఈ విపత్కర దుర్భర పరిస్థితులకు వారితో పాటు సహా ప్రపంచబ్యాంకు పాత్ర ఉమ్మడిగా, విడివిడిగా ఎంత అన్నది వారెన్నడూ పట్టించుకోరు. ఆర్థికవేత్తలు అనేకులు విశ్వసించేది ప్రపంచ ఆర్థికవ్యవస్థలని వర్ధమాన దేశాల పరిణామాలు పరిమితంగానే ప్రభావితం చేస్తాయి. అతి తీవ్రంగా ప్రభావితమై ప్రజలు పడరాని పాట్లుపడేది పేదదేశాల చిన్న చిన్న ఆర్థిక వ్యవస్థలు మాత్రమే. ఇటీవల ఫెడరల్ రిజర్వు వడ్డీ రేట్ల పెంపుదలలో నిదాన సూచిక, అలాగే ఇటీవల డాలర్ విలువలు కొంత స్థిరత్వం ఈ ఒత్తిళ్ల కొంతమేరకైనా తగ్గించవచ్చునేమో అని కొందరు భావిస్తున్నారు. అయినప్పటికీ ఇంకా ఈ రుణభారం అనేక వర్ధమాన దేశాలపై దీర్ఘకాల ప్రభావంచూపుతాయి. అదే సమయంలోఅత్యంత పేద దేశాలలో ప్రజలు ఏ దామాషాలకు అందని రీతిలో ఆర్థిక విపత్తులు పాలుకానున్నారు. ఐక్యరాజ్యసమితికి చెందిన యుఎన్డిపి ఇటీవల విశ్లేషణలో 54 వర్ధమాన దేశాల అధిక రుణభారం గత మూడుశాతం ప్రపంచ జిడిపి కన్నా ఎక్కువ కలిగినవిగా గుర్తించారు. కానీ అత్యంత పేదరికంలో మగ్గుతున్న 600 మిలియన్లలో సగం పైగా అక్కడ జీవిస్తున్నారు. ప్రపంచ బ్యాంకు అధికారికంగా చెప్పిన ప్రకారం వీటికారణంగా అంటే అధిక రుణభారం, అప్పులు అసలు వడ్డీలు చెల్లింపులు వలన అంతర్జాతీయ లక్ష్యమైన ఈ దశాబ్ది చివరకూ తప్ప దారిద్ర్యనిర్మూలన అసాధ్యంగా భావిస్తున్నారు. అనేక దేశాలలో అధికంగా రుణాలు, వాటిపై అధిక వడ్డీల చెల్లింపులకై జిడిపి మొత్తంలో తమ కోశాగారాలు ఉపయోగిస్తున్నాయి. పర్యవసానంగా ఆయా అల్పాదాయ పేదదేశాల్లో ప్రజానీకానికి అత్యవసరమైన విద్య,వైద్యం, ఆకలి మంటలు ఆర్పడం, దారిద్ర్య నిర్మూలన, నిరుద్యోగ సమస్య పరిష్కారం లాంటి అనేక అత్యవసర సేవలు బలవుతున్నాయి. అక్కడి ప్రజలంతా దిక్కుతోచక అనేక సంపన్న దేశాలలో పేదల లాగానే లేక అంతకుమించి అనుదినం తల్లడిల్లిపోతున్నారు. అక్కడ వీటికి ముగింపుఎప్పుడో అంతుబట్టడం లేదు. ఘనాలో రుణం చెల్లింపులు అక్కడి ఆదాయానికి 129శాతంగా ఉన్నాయి. 2020లో ఐ.ఎం.ఎఫ్ ప్రకారం ఆ దేశం రుణాలు సేకరించింది. ప్రస్తుతలోన్లు,బాండ్లపై వడ్డీలు చెల్లించడానికి అంగీకరించింది. ఈ సంవత్సరం వడ్డీ రేట్లపెంపుతో అక్కడి కరెన్సీ డాలర్ మారకం విలువ మార్పుతో 60 శాతంపైగా పడిపోయింది. ఈ విపత్కర పరిస్థితి నుండి బయట పడటానికి అక్కడ ఆర్థిక మంత్రి ఇటీవల ఈ పరిస్థితుల్లో మార్పుకై ప్రస్తుత బాండ్లనీ నూతన మెరుగైన షరతులతో పునర్వ్యవస్థీకరణ చేస్తూ ఉన్నట్లు వెల్లడించారు. ఇంతకన్నా మరొక మార్గం లేదంటున్నారు. ఇలాంటి అనేక దేశాల్లో సేకరించిన రుణాల్లో అధిక భాగం తిరిగి రుణాలు చెల్లింపులకి అధిక వడ్డీల చెల్లింపులకే సరిపోతుంది. దీంతో అక్కడ నుండి ఆ దేశం,అక్కడ ప్రజలు ఈ అప్పుల ఊబి నుండి ఎన్నడూ బయటపడే పరిస్థితులు కనిపించడం లేదు. సంపన్న దేశాలకు, సంపన్నులకు సంబంధించిన విషయాలకు, క్రిప్టోకరెన్సీ లాంటి అవాంఛితాలకు, ట్రంప్, మస్క్ లాంటి వారికి, నానా రూపాల సంఘవిద్రోహులకు, అవినీతిపరులకు, అసమర్థులకు మీడియాలో లభించే అనన్య ప్రాధాన్యత ఇలాంటి మానవీయ అంశాలకు, దయనీయ విషయాలకు దక్కకపోవడం, లభించకపోవడం మానవాళి పయనం ఏ దిశలో ఉన్నది తెలియపరుస్తుంది. వీటికి సంబంధించిన వార్తలు, వ్యాఖ్యలు, వ్యాసాలు, సంపాదకీయాలు లాంటివి అత్యంత అరుదుగా వాల్‌స్ట్రీట్ జర్నల్, వాషింగ్టన్ పోస్ట్, న్యూయార్క్ టైమ్స్ లాంటి వాటిలో తప్ప వెలుగు చూడవు. అధికార లాలసతో తహతహలాడిపోయే దేశాల ప్రభుత్వాలన్ని తమ కర్తవ్యాన్ని బాధ్యతలనీ ఈ నిరంతర వెన్నంటు ఆర్థిక విపత్తుల నివృత్తికై ప్రజల కడగండ్ల రూపుమాప దానికి తప్పక కృషి చేయాలి. అప్పుడే వారి అధికారాలకు, సార్థకత, ప్రజానీకానికి స్వస్థత చేకూరేది. ●

# ఢిల్లీ మున్సిపాలిటీలో ఇక ఆమ్ ఆద్మీపాలన!
## 155నుంచి 175 వరకూ వస్తాయని ఎగ్జిట్‌పోల్‌సర్వేలు

**న్యూఢిల్లీ, డిసెంబరు5:** ఢిల్లీమున్సిపల్ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీపార్టీ మెజార్టీస్థానాలు కైవసం చేసుకుంటుందని ముందస్తు పోల్‌సర్వేలు స్పష్టంచేస్తున్నాయి. మొత్తం 250 వార్డులు మున్సిపల్‌కార్పొరేషన్ ఆఫ్ ఢిల్లీ (ఎంసిడి)లో ఉంటే పోల్‌సర్వేల ప్రకారం ఆప్ 155 స్థానాలు దక్కించుకుంటుందని అంచనా. ఆప్ 149నుంచి 171 వార్డులరకూ గెలుచుకుంటుందని వివిధ సంస్థలు ప్రకటించాయి. ఆజ్‌తక్, టైమ్స్‌నౌ సర్వేలు ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్‌కేజ్రీవాల్ పార్టీ 146 నుంచి 156 స్థానాలవరకూ గెలుస్తుందని అంచనావేసింది.




ఆజ్‌తక్ సగటున బిజెపి 69 నుంచి 91 వార్డులు గెలుస్తుందని, టైమ్స్‌నౌ సర్వేలో బిజెపి 84 నుంచి94స్థానాలు గెలుస్తుందని తేల్చింది. న్యూస్‌ఎక్స్ పోల్‌సర్వే ప్రకారం ఆప్ 159నుంచి 175 స్థానాలు గెలుచుకోగలదని తెలిపింది. బిజెపికి 70నుంచి ,92 స్థానాలవరకూ వస్తాయి. మొత్తం మూడుఛానళ్ల ఎగ్జిట్‌పోల్స్ కాంగ్రెస్‌కు పది లేదా అంతకంటే తక్కువ వార్డులే లభిస్తాయని తేల్చాయి. గడచిన 15 ఏళ్లుగా బిజెపి అధీనంలో ఉన్న ఎంసిడి ఈసారి ఆమ్ ఆద్మీపార్టీ చేతుల్లోకి వస్తోంది. కేజ్రీవాల్‌ప్రచారం ఆయన ఇచ్చిన హామీలు వంటివి మంచి ఫలితాలిచ్చాయి. అంతేకాకుండా అవినీతిని సమూలంగా నిర్మూలిస్తామన్న హామీలు కూడా జనంలోకి బలంగా చొచ్చుకుపోయాయి. ఎగ్జిట్‌పోల్స్ అంచనాలు నిజం అయితే ఆమ్ ఆద్మీపార్టీ ఢిల్లీ ఎన్నికల్లో శక్తివంతమైన పార్టీగా నిలుస్తుంది. కేంద్రంలోని బిజెపి మంత్రులు, ఇతర ప్రముఖులందరినీ ప్రచారానికి పంపినా ఆప్‌కే ప్రజలు ఓటేసారని రుజువు అవుతుంది. ఢిల్లీ స్థానిక ఎన్నికలను జాతీయ అంశాలతోముడిపెట్టింది. ప్రధానిమోడీ అందరికీ అభివృద్ధిసందేశం ఢిల్లీ ప్రజల ముంగిట్లోకి వెళ్లలేదు. అంతేకాకుండా ఆప్ ఆదరణను కూడా అడ్డుకోలేకపోయింది.

ఆప్ ఇపుడు ఢిల్లీ రాష్ట్రప్రభుత్వం, మున్సిపాలిటీని కూడా నియంత్రించేందుకు సిద్ధం అవుతోంది. ప్రాథమిక మౌలికవనరులప్రాజెక్టులను మరింతగాచేపట్టేందుకు ఆప్ ముందుకువస్తోంది.

ఎంసిడిని గతంలో మూడు జోన్లుగా విభజించారు. ఉత్తరం, దక్షిణం, తూర్పు జోన్లుగా విభజించారు. ఎన్నికలకు ముందే ఒకే సంస్థగా మొత్తంమూడు జోన్లను విలీనంచేసారు.




# ఎన్నికలపై బిజెపి 'ముందస్తు' వ్యూహం
## జాతీయ సమావేశాలను ప్రారంభించిన ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ,డిసెంబర్ 5 :** బిజెపి జాతీయ పదాధికారుల సమావేశాలను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సోమవారం మధ్యాహ్నం ఢిల్లీలో ప్రారంభించారు. ఈ నెల 5,6 తేదీల్లో ఈ సమావేశాలు జరుగుతున్నాయి. బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా సమక్షంలో జరుగుతున్న ఈ సమావేశాలకు అన్ని రాష్ట్రాల అధ్యక్షులు, పదాధికారులు, ప్రధాన కార్యదర్శులు, ఉపాధ్యక్షులు, రాష్ట్రాల ఇంచార్జ్‌లు హాజరయ్యారు. ప్రజా సంగ్రామ యాత్రలో ఉండటంతో బండి సంజయ్ ఈ సమావేశాలకు హాజరు కాలేకపోయారు. కాగా, తెలుగు రాష్ట్రాల నుంచి పురంధేశ్వరి, డికె అరుణ, రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్, సత్యకుమార్, మురళీధరరావు, పొంగులేటి సుధాకర్‌రెడ్డి, సోము వీర్రాజు ఈ సమావేశాలకు హాజరయ్యారు. ఈ సమావేశాల్లో ఆయా రాష్ట్రాల్లో పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించి, పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేయనున్నారు. గుజరాత్ ఎన్నికలు ముగియడంతో..వచ్చే ఏడాది ఎన్నికలు జరిగే తెలంగాణ, కర్నాటక, రాజస్థాన్, మధ్యప్రదేశ్, త్రిపుర, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలపై కమలనాథులు ఫోకస్ చేయనున్నారు. ఎన్నికల కోసం అను సరించాల్సిన వ్యూహం, ఎత్తుగడలపై చర్చించనున్నారు. ఆయా రాష్ట్రాల్లోని ప్రత్యేక పరిస్థితులపై స్థానిక నేతలు సమర్పించే నివేదికల ఆధారంగా నిర్ణయాలు తీసుకోనున్నారు. తెలంగాణలాంటి ప్రాంతీయ సెంటిమెంట్లు బలంగా ఉన్న రాష్ట్రాల్లో ఎన్నికల ప్రచారం, అనుసరించాల్సిన వ్యూహంపై ప్రత్యేకంగా చర్చించనున్నట్లు తెలుస్తోంది. అంతేగాక 2024 లోక్‌సభ ఎన్నికల వరకెల్లా పార్టీని మరింత పటిష్టంగా జనాల్లోకి తీసుకువెళ్లేందుకు అనుసరించాల్సిన జాతీయ వ్యూహంపైనా ఈ సమావేశాల్లో చర్చించనున్నారు. 2019 లోక్‌సభ ఎన్నికల్లో తగినంత ప్రభావం చూపని రాష్ట్రాల్లో సంస్థాగతంగా ఎలా చొచ్చుకు వెళ్లాలిలాంటి అంశాలపైనా చర్చించ నున్నట్లు ఆ పార్టీ వర్గాలు తెలిపాయి. ఆయా రాష్ట్రాల పార్టీ ఇంచార్జ్‌లతోపాటు కేంద్ర మంత్రులు, ఎంపీల నుంచి ఇందుకు సంబంధించిన ఫీడ్ బ్యాక్‌ను బిజెపి అధిష్ఠానం ఎప్పటికపుడు తీసుకుంటూనే ఉందన్నది గమనార్హం. తెలంగాణలో గతంలో ఎన్నడూ లేనంత శత్రుత్వ భావం ఇక్కడి అధికార టిఆర్‌ఎస్‌కూ, కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపికి మధ్య నెలకొన్న దృష్ట్యా ఈ సమావేశాల్లో తీసుకునే నిర్ణయాలపై ఆసక్తి నెలకొన్నది. ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో ఎంఎల్‌సి కల్వకుంట్ల కవితకు సిబిఐ ఇటీవలే నోటీసు జారీ చేసింది. మరోవైపు టిఆర్‌ఎస్ ఎమ్మెల్యేలను తమవైపు లాక్కునేందుకు ఎర వేశారంటూ బిజెపి ప్రధాన కార్యదర్శి బిఎల్ సంతోష్‌కు తెలంగాణ పోలీసుల ఆధ్వర్యంలోని సిట్ నోటీస్ జారీ చేసింది. దాంతో, ఈ రెండు పార్టీల మధ్య వైరం ముదురు తోందన్న భావన కలుగుతోంది. ఇంత జరుగు తున్నా ఇదంతా టిఆర్‌ఎస్, బిజెపిలు కలిసి ఆడు తున్న డ్రామా అంటూ కాంగ్రెస్ విమర్శిస్తున్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణలో వేళ్లూనుకోవడం తేలికేమీ కాదని టిఆర్‌ఎస్‌పై గట్టిగా పోరాడటంతో పాటు తెలంగాణ సెంటిమెంట్‌కు అనుగుణంగా నిర్ణయాలు తీసుకునే పార్టీనే ఇక్కడి ప్రజలు ఆదరిస్తారని స్థానిక నేతలు తమ పార్టీ అధిష్ఠానానికి ఇప్పటికే ఫీడ్‌బ్యాక్ ఇచ్చినట్లు తెలుస్తోంది.

# కత్తితో బెదరించి తల్లీ కూతుళ్లపై లైంగిక దాడి

**చెన్నై, డిసెంబరు 5:** తల్లీకుమార్తె ఇరువురినీ బెదిరించి ఇద్దరిపైనా లైంగిక దాడికి పాల్పడిన ఒక గంజాయి వ్యాపారిని పోలీసులు అరెస్టు చేసారు. రాణిపేట జిల్లా ఆర్కాట్ మాసపేటకు చెందిన భాస్కర్ గంజాయి వ్యాపారి, భార్య దుర్గ అదే ప్రాంతంలో వివాహిత ఒకరు భర్తతో విడిపోయి తన 17 ఏళ్లకుమార్తెతో కలిసి ఉంటోంది. ఈమె ఆర్కాట్‌లోని ఓ షూకంపెనీలో పనిచేస్తుండగా కుమార్తె ప్లస్‌టు చదువుతోంది. భాస్కర్‌భార్య దుర్గగకు ఆమహిళతో అప్పుడప్పుడూ ఘర్షణలు జరిగేవి. కొద్దినెలల క్రితం భాస్కర్ గంజాయి కేసులో అరెస్టు అయి వేలూరుజైలులో ఉన్నాడు. గత వారంజైలునుంచి విడుదలయ్యాడు. భాస్కర్ భార్యతో కలిసి మహిళ ఇంటికి వెళ్లాడు. దుర్గ బయటినుంచి తలుపు తాళంవేసి నిలుచుంది. భాస్కర్ మహిళను భాత్‌రూమ్‌లోకి తోసి బయట తలుపువేసి ఆమె కుమార్తెను కత్తితో బెదిరించి అత్యాచారంచేసాడు. నగ్నంగా నిలబెట్టి సెల్‌ఫోన్‌లో ఫోటోలు విడియోలు తీసాడు. ఆ తర్వాత బాత్‌రూమ్‌లో ఉన్న వివాహితను కూడా కత్తితో బెదిరించి అత్యాచారానికి పాల్పడ్డాడు. జరిగిన విషయం చెబితే ఇద్దరినీ చంపేస్తానని బెదిరించాడు. తరచూ విడియో చూపించి మహిళను బెదిరించి లైంగిక దాడికి పాల్పడేవాడు. మనస్తాపానికి గురైన మహిళ శనివారం రాణిపేట మహిళా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదుచేసింది. పోలీసులు పోక్సో చట్టం కింద భాస్కర్‌తోపాటు ఆతని భార్యపైనా కేసునమోదు చేసి అదుపులోకి తీసుకున్నారు.



# సెనెగల్ పార్లమెంట్‌లో కుర్చీలు విసురుకున్న ఎంపిలు

**డకార్, డిసెంబర్ 5:** సెనెగల్ పార్లమెంట్‌లో ఎంపీల ఘర్షణ తీవ్రరూపం దాల్చింది. ఒకరిపైకి ఒకరు కుర్చీలు విసురుకున్నారు. దీనికి సంబంధించిన వీడియో ఇప్పుడు వైరల్ అయింది. సెనెగల్ ప్రతిపక్షపార్టీ నేత మస్సాట సాంబ్.. అధికార పక్షం పార్లమెంట్ సభ్యురాలు అమీ నదియేను తొలుత చెంపదెబ్బ కొట్టారు. దాంతో, పార్లమెంట్‌లో ఒక్కసారిగా ఉద్రిక్తత నెలకొన్నది. అమీ అక్కడే ఉన్న కుర్చీ తీసుకొని సాంబ్‌వైపు విసిరారు. దాంతో, మరికొందరు సభ్యులు వీరిద్దరినీ దూరంగా జరిపేందుకు యత్నించారు. ఈ ఘటనపై ఇరుపక్షాలు దూషించుకున్నాయి. ఆ తర్వాత సభ వాయిదా పడింది. ప్రస్తుత దేశాధ్యక్షుడు మ్యాకీ సాల్‌కు మూడోసారి పదవి కట్టబెట్టేందుకు ఓ ఆధ్యాత్మిక గురువు వ్యతిరేకంగా ఉన్నారు. ఎంపి అమీ దీనిని తప్పు పట్టారు. ఆమె వైఖరిపై ప్రతిపక్ష నేత మస్సాట అభ్యంతరం వ్యక్తం చేశారు. అందుకు స్పందించిన అమీ ముసిముసిగా నవ్వుతూ ఆయణ్ని వెక్కిరించారు. దాంతో, మస్సాట ఆగ్రహంతో ఆమె చెంపపై కొట్టారు. ఆ దేశంలో ఈ ఏడాది జులై నుంచే అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య రాజకీయ ఉద్రిక్తతలు మొదలయ్యాయి. ఆ నెలలో జరిగిన ఓ ఎన్నికలో అధికార పార్టీ ఓడిపోవడంతో ఈ పరిస్థితి నెలకొన్నదని పరిశీలకులు చెబుతున్నారు. ఆ దేశ అధ్యక్షుడి ఎన్నిక 2024లో జరగనున్నది.

# లూడో లో తనను తానే పణంగా పెట్టుకుని ఓడిపోయిన మహిళ!

**లక్నో, డిసెంబరు 5:** ఆన్‌లైన్ గేమ్స్‌కు అలవాటు పడిన కొందరు ఎంతదూరమైనా వెళ్తున్నారు. ముఖ్యంగా ఆన్‌లైన్‌లో జూదం ఆడేవాళ్లు తీవ్ర నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఓ మహిళ జూదానికి అలవాటుపడింది. డబ్బులు మొత్తం పోగొట్టుకుంది. చివరకు తనను తానే పణంగా పెట్టుకుని తన యజమాని వద్ద మరోసారి పందెం కట్టింది. అందులో ఓడిపోయి భర్తకు వదిలేసి అతనికి దగ్గరకు వెళ్లిపోవాల్సి వచ్చింది. ఉత్తరప్రదేశ్‌లోని ప్రతాప్‌గఢ్‌లో ఈ సంఘటన చోటు చేసుకుంది. రాజస్థాన్‌లోని జైపూర్‌లో పనిచేస్తున్న తన భర్త పంపిన డబ్బుతో రేణు అనే మహిళ జూదం ఆడేది. లూడో గేమ్‌కు బానిసైన ఆమె తన ఇంటి యజమానితో రోజూ ఆట ఆడేది. ఓ రోజు ఇద్దరూ ఆటలు ఆడుతూ బెట్టింగ్‌లు కడుతున్నప్పుడు ఆ మహిళ తన వద్ద ఉన్న డబ్బు మొత్తం పోగొట్టుకుంది. చివరకు తననే పణంగా పెట్టుకుంది. అందులో కూడా ఓడిపోయింది. ఈ విషయాన్ని రేణు తన భర్తకు ఫోన్ చేసి జరిగిన మొత్తం చెప్పింది. ఆమె భర్త ప్రతాప్‌గఢ్‌కు వచ్చి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ ఘటనను వివరిస్తూ సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం ఇప్పుడు వైరల్ అవుతోంది. తాను దేవ్‌కలిలో అద్దె ఇంట్లో ఉండేవాడినని రేణు భర్త పేర్కొన్నాడు. ఆరు నెలల క్రితం, అతను జైపూర్‌కు పని కోసం వెళ్లి తన భార్యకు డబ్బు పంపిస్తూనే ఉన్నాడు. ఆ మొత్తాన్ని రేణు జూదం కోసం ఉపయోగించింది. డబ్బు అయిపోయిన తర్వాత ఆమె లూడోలో పందెం కాసి తనను తాను కోల్పోయింది. ఈ దంపతులకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. మహిళ ఇప్పుడు ఇంటి యజమానితో కలిసి జీవిస్తోంది.



# విరామం లేకుండా పనిచేస్తున్నా విశ్రాంతి తీసుకోవాలని కోరిన సోదరుడు
## ప్రధానిమోడీతో సోదరుడు సోమాభాయ్‌మోడీ

**గాంధీనగర్, డిసెంబరు5:** గుజరాత్‌లో నేడు, రెండో, చివరి దశ ఎన్నికల పోలింగ్ కొనసాగుతోంది. ఈ క్రమంలోనే ప్రధాని నరేంద్రమోడీ అహ్మదాబాద్ లోని రాణిప్ ప్రాంతంలో తన ఓటు హక్కు వినియోగించుకున్నారు. ప్రధాని సోదరుడు సోమాభాయ్ మోడీ సైతం అదే పోలింగ్ కేంద్రంలో ఓటేశారు. అనంతరం ఆయన ఓ వార్తాసంస్థతో మాట్లాడుతూ ఆదివారం ప్రధాని మోడీ తమతో గడిపిన క్షణాలను గుర్తుచేసుకుని భావోద్వేగులయ్యారు. దేశం విరామం లేకుండా పనిచేస్తున్న నేపథ్యంలో కాస్త విశ్రాంతి కూడా తీసుకోవాలని సోదరుడిని కోరాను అని సోమాభాయ్ ఈ సందర్భంగా వెల్లడించారు. 2014 నుంచి జాతీయస్థాయిలో జరుగుతోన్న అభివృద్ధిని దేశ ప్రజలు విస్మరించలేరని, దాని ఆధారంగానే గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లో స్థానికులు ఓటేస్తారని అభిప్రాయపడ్డారు. ఈ క్రమంలోనే ప్రజలంతా బాధ్యతగా తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇదిలా ఉండగా గుజరాత్ తుది విడత పోలింగ్ వేళ ప్రధాని నరేంద్రమోడీ తన కుటుంబ సభ్యులను కలుసుకున్న విషయం తెలిసిందే. గాంధీనగర్‌లోని రైసన్ ప్రాంతంలో ఉంటున్న తన తల్లి హీరాబెన్ మోడీ నివాసానికి వెళ్లి ఆమె ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం కుటుంబసభ్యులతో మాట్లాడారు.

# భారత్ జోడో యాత్రలో అనూహ్య పరిణామం
## రాహుల్‌తో కలిసి నృత్యం చేసిన గెహ్లాట్, సచిన్ పైలట్!

**ఝులావర్,డిసెంబర్ 5 :** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర ఆదివారం సాయంత్రం మధ్యప్రదేశ్ నుంచి రాజస్థాన్ చేరుకుంది. ఈ యాత్ర సందర్భంగా రాజస్థాన్‌లో అనూహ్య పరిణామం జరిగింది. ఒకరికొకరు ఉప్పు, నిప్పుగా ఉండే ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్, మాజీ ఉపముఖ్యమంత్రి సచిన్ పైలట్ ఝులావర్‌లో జరిగిన భారత్ జోడో యాత్రలో ఒకే వేదికపై కనిపించారు.



వేదికపై గిరిజన నృత్య కళాకారులతో కలిసి రాహుల్ నృత్యం చేస్తుండగా, ఆయనతో వీరిద్దరూ కాలు కదిపారు. ఆ సమయంలో రాజస్థాన్‌కు చెందిన మరో కీలక నేత కమల్‌నాథ్ కూడా వేదికపై ఉన్నారు. రాహుల్ రాజస్థాన్ చేరుకోకముందు అశోక్ గెహ్లాట్, సచిన్ పైలట్ మద్దతుదారుల మధ్య ఆ రాష్ట్రంలో పోస్టర్ యుద్ధం జరిగింది. ఇరువురు నేతల మద్దతుదారులు పోటాపోటీగా పోస్టర్లు, కటౌట్లు ఏర్పాటు చేశారు. ఇటీవల ఎఐసిసి అధ్యక్ష స్థానానికి ఎన్నిక నిర్వహిస్తున్న సమయంలో ఇరు వర్గాల మధ్య విభేదాలు మరోసారి రచ్చకెక్కిన విషయం తెలిసిందే. గెహ్లాట్ కాంగ్రెస్ అధ్యక్షుడైతే పైలట్‌ను ఆ రాష్ట్రానికి ముఖ్యమంత్రిని చేయాలని ఆ పార్టీ అధిష్ఠానం యోచించినట్లుగా వార్తలొచ్చాయి. దాంతో, గెహ్లాట్ వర్గం అందుకు తీవ్ర నిరసన వ్యక్తం చేసింది. గెహ్లాట్‌ను ముఖ్యమంత్రిగా కొనసాగించాల్సిందేనని వారు పట్టుపట్టారు. ఒక వ్యక్తికి ఒకటే పదవి అన్న నిబంధనను ఆ సందర్భంగా రాహుల్ గుర్తు చేయడంతో గెహ్లాట్ వర్గం కంగారు పడింది. పైలట్‌ను ముఖ్యమంత్రిని చేయకుండా ఒత్తిడి చేసింది. పైలట్‌ను సిఎంను చేస్తానంటే తాము రాజీనామా చేస్తామని 90మందికిపూగా ఎమ్మెల్యేలు బెదిరించారు. అందుకు సంబంధించిన వాదోపవాదాలు జరుగుతుండగానే గెహ్లాట్ ఎఐసిసి అధ్యక్ష ఎన్నికకు తన అభ్యర్థిత్వాన్ని ఉపసంహరించుకుంటున్నట్లు ప్రకటించారు. దాంతో, గెహ్లాట్, పైలట్ వర్గీయుల మధ్య విభేదాలు తాత్కాలికంగా సద్దుమణిగాయి.

# ఒక్కరోజులో కరోనా కేసులు 224
## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,73,618

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, డిసెంబర్5:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశ వ్యాప్తంగా 224 కేసులు నమోదయ్యాయి. మృతుల సంఖ్య నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,73,618 కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,38,554 మంది కోలుకోగా 4434 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,630కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.80 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 81,35,977కి చేరగా, 79,87,277 మంది వరకు కోలు కున్నారు. 1,48,407మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 68,26,658కి చేరింది. అందులో 67,53,573 మంది కోలుకున్నారు.

# రెండోవిడత గుజరాత్‌లో 58.7%పోలింగ్
## మోడీ,అమిత్‌షా సహా ఓట్లువేసిన ప్రముఖులు

**అహ్మదాబాద్, డిసెంబరు 5:** గుజరాత్ అసెంబ్లీకి రెండో విడతగాసోమవారం జరిగిన పోలింగ్‌లో 58.7శాతం మంది ఓటర్లు తమ ఓటుహక్కు వినియోగించుకున్నారు. మొత్తం 93 సీట్లకుగాను రెండోవిడత సోమవారంపోలింగ్‌జరిగింది. రాష్ట్రంలోని అహ్మదాబాద్; వదోదర, ఉత్తర, మధ్య ప్రాంతంలోని 14జిల్లాలపరిధిలోని నియోజకవర్గాల్లో ఈ పోలింగ్‌జరిగింది. 2.5 కోట్లమంది ఓటర్లు ఈ పోలింగ్‌లోపాల్గొన్నారు. మొత్తం 833 మంది అభ్యర్థులు ఈ పోటీలో ఉన్నారు. వీరిలో అనేక మంది ప్రముఖులు కూడా ఉన్నారు. మొదటి దశలో 63.3శాతం ఓటింగ్‌ఝరిగిన గుజరాత్‌లో దక్షిణగుజరాత్; సౌరాష్ట్రల్లో పోలింగ్ ఆశాజనకంగా ముగిసింది. సాయంత్రం ఐదు గంటలవరకూ అందిన సమాచారం మేరకు 58.7శాతం నమోదయింది. పోలింగ్ గడువుముగిసాక క్యూలో నిలుచున్న ఓటర్లతోకలుపుకుంటే పోలింగ్‌శాతం మరికొంత పెరుగుతుందని అంచనా. ప్రముఖుల్లో గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్రపటేల్ ఘట్‌లోడియా స్థానంనుంచి పోటీచేస్తున్నారు. ఒబిసి నేత అల్పేష్‌ఠాకూర్, పటీదార్‌కోటా ఉద్యమనేత హార్దిక్‌పటేల్, దళిత హక్కులనేత జిగ్నేష్ మేవాని వంటిప్రముఖులు ఈ పోటీలో ఉన్నారు. ప్రధాని నరేంద్రమోడీ రెండోదశ పోలింగ్‌లో క్యూలో నిలుచుని ఓటుహక్కు వినియోగించుకున్నారు. మొత్తం రెండుదశలకుగాను రాష్ట్రంలో 51,782 పోలింగ్‌కేంద్రాలను ఏర్పాటుచేసారు. మోడీ ఓటుహక్కుసందర్భంగా నిర్వహించిన నడకను రోడ్‌షోగానే కాంగ్రెస్ విమర్శించింది. ఎన్నికల సంఘంవద్ద తాము ఫిర్యాదుచేస్తామని, మోడీ, అమిత్‌షాలు ఓటర్లకు అభివాదం తెలుపుతూ వచ్చారని, ఇదికూడా ఎన్నికల నియమావళిని ఉల్లంగించి నట్లేనని పేర్కొన్నారు. ఆమ్ ఆద్మీపార్టీ సిఎం అభ్యర్థి ఇసుదాన్ గాద్వి తన ఓటును అహ్మదాబాద్‌లో వినియోగించుకున్నారు. తమ పార్టీ వందసీట్లకు పైగా గెలుస్తుందని ఆయన ధీమా వ్యక్తంచేసారు. ప్రధానిమోడీ తల్లి హీరాబెన్‌మోడీ కూడా తన ఓటుహక్కును వినియోగించుకున్నారు. రాయసన్ ప్రైమరీ స్కూలులో తన ఓటువేసారు. అంతకుముందు మోడీ ఆయన తల్లిని నివాసంలోకలిసారు. ఇక కేంద్ర మంత్రి అమిత్‌షా తన ఓటును అహ్మదాబాద్‌లో వేసారు. మొదటిసారి ఓటర్లు ఎక్కువమంది పాల్గొనడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. అమిత్‌షా తన కుటుంబసభ్యులతోకలిసి వచ్చారు. వారిలో బిసిసిఐ కార్యదర్శి జైషాకూడా ఉన్నారు. ఎఎంసి సబ్‌జోనల్ కార్యాలయంలోని పోలింగ్ బూత్‌లో



వారు ఓట్లువేసారు. సిఎం అభ్యర్థి భూపేంద్రపటేల్, గవర్నర్ ఆనందిబెన్‌లు కూడా పోలింగ్‌లోపాల్గొన్నారు. సిఎం షిలాజ్ అనుపమ్‌స్కూలులో ఓటువేస్తే గవర్నర్ ఆనందిబెన్‌పటేల్‌కూడా ఇదే ప్రాంతంలో తమ ఓటుహక్కు వినియోగించుకున్నారు. బిజెపి అభ్యర్థి హార్దిక్‌పటేల్ మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో బిజెపి 150కుపైగా సీట్లు గెలుస్తుందని ప్రకటించారు.

# లాలూ కిడ్నీ మార్పిడి ఆపరేషన్ సక్సెస్



**పాట్నా,డిసెంబర్ 5:** ఆర్‌జెడి అధ్యక్షుడు లాలూప్రసాద్ యాదవ్‌కు కిడ్నీ మార్పిడి శస్త్ర చికిత్స విజయవంతంగా జరిగినట్లు ఆయన కుటుంబసభ్యులు వెల్లడించారు. లాలూకు సోమవారం సింగపూర్‌లో ఈ శస్త్ర చికిత్స జరిగింది. లాలూకు ఆయన పెద్ద కూతురు రోహిణి ఆచార్య కిడ్నీ దానం చేశారు. వీరిద్దరూ ప్రస్తుతం ఆరోగ్యంగా ఉన్నారని బీహార్ ఉప ముఖ్యమంత్రి తేజస్వీయాదవ్ ట్విటర్ ద్వారా తెలిపారు. తమ నాన్నగారిని ఆపరేషన్ థియేటర్ నుంచి ఐసియుకు షిఫ్ట్ చేశారని తేజస్వీ తెలిపారు. ఆస్పత్రిలో లాలూ ఉన్న వీడియోను కూడా తేజస్వీ ట్వీట్ చేశారు. కొన్నిరోజులుగా లాలూతోనే తేజస్వీ సింగపూర్‌లో ఉంటున్నారు. లాలూ క్షేమం కోసం ప్రార్థనలు చేసిన వారందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నానని తేజస్వీ ట్విటర్‌లో పేర్కొన్నారు. పాట్నాసహా బీహార్‌లోని పలు ఆలయాల్లో లాలూ క్షేమం కోరుతూ ఆయన అభిమానులు సామూహిక ప్రార్థనలు చేశారు. సింగపూర్‌కు చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌ను వివాహమాడి అక్కడే స్థిరపడిన లాలూ కుమార్తె రోహిణి తన కిడ్నీని తండ్రికి దానం చేయడానికి ముందుకు వచ్చి అందరి ప్రశంసలూ అందుకున్నారు. తన తండ్రి ఎందరికో ఆదర్శమని, ఆయన కోసం తాను ఏది చేయడానికైనా సిద్ధమని ఆమె ప్రకటించారు. కిడ్నీ మార్పిడికి ముందు రెడీ టు రాక్ అండ్ రోల్..విష్ మీ గుడ్ లక్ అంటూ రోహిణి ట్వీట్ చేశారు. ఆస్పత్రిలో తన తండ్రితో దిగిన ఫోటోను షేర్ చేశారు.



# జర్మనీలో భారతీయులకు విద్యా, ఉద్యోగాలు మరింత సులువు
## ఆ దేశ విదేశాంగ మంత్రి అన్నాలేనా బేర్‌బాక్

**బెర్లిన్, డిసెంబరు5:** భవిష్యత్తులో జర్మనీలో విద్యా, పరిశోధనలు, ఉద్యోగాలు చేయడం భారతీయులకు మరింత సులువకానుందని ఆ దేశ విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి అన్నాలేనా బేర్‌బాక్ పేర్కొన్నారు. ఆమె రెండు రోజుల పర్యటన నిమిత్తం భారత్ చేరుకొన్నారు. ఈ సందర్భంగా బేర్‌బాక్ మాట్లాడుతూ భారత్‌తో ద్వైపాక్షిక మొబిలిటీ అగ్రిమెంట్‌పై సంతకం చేయనున్నట్లు ప్రకటించారు. ఈ ఒప్పందంతో ఇరు దేశాల ప్రజల రాకపోకలు మరింత సులువు అవుతాయని వెల్లడించారు. భారత్ సందర్శన అంటే ప్రపంచంలో ఆరోవంతును చూసినట్లే అని పేర్కొన్నారు. వచ్చే యేడాదిలోగా భారత్ జనాభా చైనాను దాటేస్తుందన్నారు. ఇండో, పసిఫిక్ ప్రాంతంలో 21వ శతాబ్దంలో అంతర్జాతీయ విధానాలపై భారత్ స్పష్టమైన ముద్ర వేస్తుందని అభిప్రాయపడ్డారు. భారత్ 40 కోట్ల మంది ప్రజలను గత 15 ఏళ్లలో పేదరికం నుంచి బయటకు తీసుకొచ్చిందని, ఈ సంఖ్య ఐరోపా సమాఖ్య జనాభాతో సమానమన్నారు. భారత్ జి20 అధ్యక్ష బాధ్యతలపై అన్నాలేనా స్పందిస్తూ ప్రపంచవ్యాప్తంగా కీలక పాత్ర పోషించడానికి భారత్ సిద్ధమైంది. ఈ విషయాన్ని బాలీలో జరిగిన జి20 సదస్సులో భారత్ చూపించింది. ఉక్రెయిన్‌పై రష్యా చేస్తున్న యుద్ధాన్ని జి20 వ్యతిరేకించడంలో అద్భుత పాత్ర పోషించింది.

# భవన నిర్మాణాలు, కూల్చివేతలపై ఢిల్లీలో మరోసారి నిషేధం

**న్యూఢిల్లీ, డిసెంబర్ 5:** దేశ రాజధాని ఢిల్లీలో గాలి నాణ్యత క్షీణిస్తుండటంతో ఆ రాష్ట్ర ప్రభుత్వం మరోసారి కీలక నిర్ణయం తీసుకున్నది. రాజధాని పరిధిలో భవన నిర్మాణాలు, కూల్చివేతలపై తాత్కాలిక నిషేధం విధించింది. తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు నిషేధం అమల్లో ఉంటుందని అధికారులు తెలిపారు. అయితే, అత్యవసర ప్రాజెక్టుల నిర్మాణాలకు మినహాయింపు ఇచ్చారు. గత నెలలో రాజధాని ప్రాంతంలో గాలి స్వచ్ఛత రికార్డుస్థాయిలో క్షీణించింది. దాంతో భవన నిర్మాణాలు, కూల్చివేతలపై నిషేధం విధించాలని కేంద్ర ఎయిర్ క్వాలిటీ ప్యానెల్ ఢిల్లీలోని అధికారులకు సూచించింది.

దానిని అమలు చేయడంతో రోజుల వ్యవధిలోనే గాలి నాణ్యత మెరుగుపడటం గమనార్హం. అయితే, ఆ తర్వాత ఆ నిబంధనలను తొలగించారు. దాంతో, తిరిగి గాలి నాణ్యత క్షీణించింది. ఈ నేపథ్యంలోనే భవన నిర్మాణాలు, కూల్చివేతలపై తాజాగా నిషేధం విధించారు.

# 65 కోట్లు దాటేసిన ప్రపంచకరోనా కేసులు
## 66.46 లక్షలకు చేరుకున్న మృతులు

జెనీవా, డిసెంబరు 5: ప్రపంచదేశాల్లో కరోనా కేసులు 65 కోట్లు దాటేసాయి. సోమవారం నాటికి 65 కోట్ల లక్షా 26వేల 734 మందికి కరోనాసోకి 66.46,993 మంది చనిపోయినట్లు తేలింది. మరో 37,068 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 62.71 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.63 కోట్లమందివరకూ ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో 23.93కోట్లమందికికరోనాసోకి వారిలో 19.64 లక్షలమందిచనిపోయారు. మరో 7690 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 23.34 కోట్లకుపైగా నమోదుకాగా మరో 39.17 లక్షలమంది ఇప్పటికీమృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో 11.94కోట్లమందికిపైగ ఆకరోనా బాధితులుంటే వారిలో 15.65 లక్షలమంది చనిపోయారు. మరో 8717 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.48 కోట్లకుపైగా నమోదుకాగా మరో 30.88 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 20 కోట్లమందికి కరోనాసోకి 15 లక్షలమందిచనిపోయారు. రికవరీలు 19.09 కోట్లవరకూ ఉన్నాయి. మరో 77.47 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాడుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.54 కోట్లకుపైగా కరోనా కేసులునమోదుకాగా 13.36 లక్షలమంది చనిపోయారు. మరో 10,191 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.32 కోట్లకుపైగా నమోదుకాగా మరో 8,13 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.27 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 2,58,122 మందిచనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 4,35,326 మంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటంచేస్తున్నారు. ఇక 19 ద్వీపకల్పదేశాల్లో మొత్తం 1.31కోట్లకుపైగా కరోనా కేసులుంటే వారిలో 22,399 మందిచనిపోయారు. రికవరీలు 1.28 కోట్లకుపైగా నమోదుకాగా మరో 3,21,337 మంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు.

# రైతు అభివృద్ధే ముఖ్యమంత్రి కెసిఆర్ లక్ష్యం

## ఎక్సైజ్, క్రీడా శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్


బైరమోని రాములమ్మకు రైతు బీమా ప్రొసిడింగ్‌ను అందజేస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్, ఎమ్మెల్యేలు

**షాద్‌నగర్, డిసెంబరు 5, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రతి రైతు అభివృద్ధి చెందాలని, రైతు అభివృద్ధి చెందితేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ముఖ్యమంత్రి రైతుల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకొస్తున్నారని, సిఎం లక్ష్యం రైతు అభివృద్ధేనని ఎక్సైజ్, క్రీడా శాఖల మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. సోమవారం ఫరూఖ్‌నగర్ మండలం ఎలికట్టలోని రైతు వేదికలో సర్పంచి సాయిప్రసాద్‌యాదవ్, వ్యవసాయ శాఖ మండల అధికారి నిషాంత్‌కుమార్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రపంచ మృతిక దినోత్సవానికి మంత్రి శ్రీనివాస్‌గౌడ్, స్థానిక ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు.

ఎలికట్ట సర్పంచి మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌కు, ఎమ్మెల్యే అంజయ్యయాదవ్‌కు పూల మొక్కలను అందించి ఘనస్వాగతం పలికారు. మంత్రి శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ... నేడు రాష్ట్రంలో రైతులకు అమలవుతున్న ఉచిత కరెంటు, రైతు బీమా, రైతు బంధు వంటి పథకాలు దేశంలో మరే రాష్ట్రంలో అమలు కావడం లేదని గుర్తు చేశారు. రాష్ట్రం ఏర్పడక ముందు రైతులు ఎన్నో కష్టాలు అనుభ వించారని, నేడు తెలంగాణ రాష్ట్రం వచ్చాక రైతుకు అన్ని రకాల ప్రయోజనలు సమ కూర్చుతున్నాయని అన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందుతుంటే ఓర్వలేని ప్రధానమంత్రి తెలంగాణను అణగదొక్కాలని చూస్తున్నారని ఆయన మండిపడ్డారు. పాలమూరు – రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని పూర్తిచేసి ఉమ్మడి పాలమూరు జిల్లాను మరింత అభివృద్ధి చేసుకుందామన్నారు. అదేవిధంగా ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ మాట్లా డుతూ... నేడు తెలంగాణ దేశానికి ఒక దిక్సూ చిగా నిలిచిందంటే అది కేవలం ముఖ మంత్రి కెసిఆర్ వల్లనే అని ఆయన అన్నారు. రాష్ట్రం అన్ని వర్గాల అభివృద్ధికి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయని అన్నారు.

**ఎలికట్ట గ్రామ మహిళకు రైతు బీమా**

ఎలికట్ట గ్రామానికి చెందిన బైరమోని రాములమ్మకు రూ.5లక్షల రైతు బీమా ప్రొసిడింగ్ కాపీని మంత్రి శ్రీనివాస్‌గౌడ్, ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అందజేశారు. ఆమెతో మంత్రి శ్రీనివాస్‌గౌడ్ పలు విషయాలు మాట్లాడారు. అదేవిధంగా మరోరైతు తన సమస్యను మంత్రి దృష్టికి తీసుకురావడంతో ఆయన సానూకులంగా స్పందించారు.

# కేంద్ర స్కాలర్‌షిప్‌లకు దరఖాస్తు గడువు 31వ తేదీకి పెంపు

## ఇంటర్ బోర్డు కార్యదర్శి నవీన్‌మిట్టల్

**హైదరాబాద్, డిసెంబరు 5, ప్రభాతవార్త:** కేంద్ర మావన వనరుల అభివృద్ధి శాఖ అధ్వ ర్యంలో సెంట్రల్ సెక్టార్ స్కాలర్‌షిప్ స్కీమ్ కింద ఇచ్చే నేషనల్ స్కాలర్‌షిప్‌కి దరఖాస్తు చేసుకోవడానికి దరఖాస్తు గడువును మరొకసారి పొడిగించారు. విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవడానికి ఈ నెల 31 వరకు అవకాశం కల్పించారు. పెంచిన దరఖాస్తు గడువును విద్యార్థులు ఉపయోగించుకోవాలని ఇంటర్ బోర్డు కార్యదర్శి నవీన్ మిత్తల్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కొత్తగా దరఖాస్తు చేసుకునే వారితోపాటు రెన్యూవల్ చేసుకునే విద్యార్థులు కూడా పెంచిన గడువును ఉపయోగించుకోవాలన్నారు. కాలేజీ విద్యార్థులతోపాటు యూనివర్సిటీ విద్యార్థులకు కూడా దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉన్నట్టు తెలిపారు. విద్యాసంస్థల్లో వెరిఫికేషన్‌ను జవవరి 15 వరకు పొడిగించినట్టు తెలిపారు. ప్రాథమికంగా ఎంపిక కాబడిన 54,458 మంది వివరాలు ఇంటర్ బోర్డు అధికారిక వెబ్‌సైట్‌లో ఉన్నట్టు నవీన్ మిత్తల్ ప్రకటనలో పేర్కొన్నారు.


మంత్రి గంగుల కార్యాలయం ముట్టడిలో ఆర్.కృష్ణయ్య, గుజ్జకృష్ణ, నీలం వెంకటేష్ తదితరులు

# బిసి విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు తక్షణమే విడుదల చేయాలి

## బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపి ఆర్.కృష్ణయ్య

## మంత్రి గంగుల కార్యాలయాన్ని ముట్టడించిన విద్యార్థులు

**హైదరాబాద్, డిసెంబరు 5, ప్రభాతవార్త:** పెండిగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని బిసిసంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి.ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం బిసి విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో వివిధ ప్రభుత్వకళాశాలల విద్యార్థులు ఖైరతాబాద్‌లోని మంత్రి గంగుల కమలాకర్ కార్యాలయాన్ని ముట్టడించగా ఆర్.కృష్ణయ్య మద్దతు తెలిపారు. ఈసందర్భంగా లక్డీకపూల్‌నుంచి ఖైరతాబాద్‌లోని మంత్రి కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం అక్కడ పెద్దఎత్తున నినాదాలు చేశారు. ఈసందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ మంత్రి గంగుల కమలాకర్ బిసిహాస్టళ్లను పట్టించుకొని తనిఖీ చేయడం లేదని ..వెంటనే హాస్టళ్లను పరిశీలించి విద్యార్థుల సౌకర్యాలు మెరుగుపరచాలన్నారు.అలాగే బిసికమిషన్‌కు కూడా కమిషనర్ లేదని వెంటనే ఓఏఎస్ అధికారిని నియమించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ, యువజన సంఘం అధ్యక్షులు నీలం వెంకటేష్, సతీష్, అనంతయ్య, రాజ్‌కుమార్, చంటి ముదిరాజ్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లు, కల్వర్టులు యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరణ చేయాలి

## అధికారులతో విడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన మంత్రి ప్రశాంత్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 5:** రాష్ట్రంలో రోడ్లు అద్దంలా ఉండాలని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఇటీవల జరిగిన సమావేశంలో అదేశించారని రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి గుర్తు చేశారు. ఎర్రమంజిల్‌లోని ఆర్ అండ్ బీ కార్యాలయంలో అన్ని జల్లాల ఎస్‌ఈలు, ఈఈలతో మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి సోమవారంనాడు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. గత రెండు సీజన్లలో అధిక వర్షాల వల్ల దెబ్బతిన్న రోడ్లు,కల్వర్టులు యుద్ధ ప్రాతిపదికన పునరుద్దరణ చేయాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. నియోజకవర్గాల వారీగా ఎమ్మెల్యేలను సమన్వయం చసుకొని వారు ప్రతిపాదించిన రోడ్లు పరిగణలోకి తీసుకొని బాగు చేయాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పీరియాడికల్ రెన్యూవల్,ఫ్లడ్ డ్యామేజ్ రోడ్స్ కోసం ముఖ్యమంత్రి కెసిఆర్ రూ.2500 కోట్లు మంజూరు చేశారని వెల్లడించారు.

# వట్‌పల్లిలో స్కూల్ బస్ బోల్తా

## పలువురు విద్యార్థులకు తీవ్రగాయాలు

**వట్‌పల్లి, డిసెంబరు 5, ప్రభాతవార్త:** సంగారెడ్డి జిల్లా అందోల్ నియోజకవ్గం వట్‌పల్లి మండలం బిజిలిపురం పరిధిలో సోమవారం ఉదయం స్కూల్ బస్సు బోల్తాపడి విద్యార్థులకు తీవ్ర గాయాలయ్యాయి. ఈ విషయం విద్యార్థుల తల్లిదండ్రులకు చేర డంతో హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని తమ పిల్లలకు జరిగిన గాయాలను చూసి కన్నీరు పెట్టుకున్నారు. జోగిపేటకు చెందిన ఆక్స్ ఫర్డ్ స్కూల్ బస్సు మరవెల్లి విద్యార్థులను తీసుకొని వస్తుండగా బిజిలిపురం వద్ద బస్సు పెద్ద శబ్ధంతో బోల్తాపడింది. బిజిలిపురం గ్రామస్థులు పద్దె శద్భం విని బస్సు వద్దకు పరుగులు తీశారు. బస్సు లోనుండి కేకలు, రోదనాలు, అరుపులు ఒక్కసారిగా వివనబడంతో స్థానిక ప్రజలు బస్సు లోపల చూసేసరికి వారికి తగిలిన తీవ్ర గాయాలు, పలువురికి రక్తాలు కారడం చూసి కంటతడి పెట్టారు. అందులో ఉన్న విద్యార్థినీ, విద్యా ర్థులకు గాయాలు, రక్తాలు కారడం చూసి విద్యార్థులు బయందోళనకు గురైయ్యారు. ఈ స్కూల్ బస్సు ను నడుపుతున్న బస్ డ్రైవర్ బిజిపురం వద్ద నిర్లక్ష్యంతో అతీవేగంగా నడపడం వల్లే టర్నింగ్ వద్ద బస్సు బోల్తాపడినట్లు స్థానికులు తెలిపారు. బోల్తాపడిన బస్సు ను చూసి సమీపంలోని బిజిపురం గ్రామస్థులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని గాయాలైన విద్యార్థుల తల్లిదండ్రులకు వెంటనె సమాచారం అందించారు. తల్లిదండ్రులు సంఘటన స్థలానికి చేరుకొని గాయాలైన తమ పిల్లలను సంగారెడ్డిలోని ప్రైవేటు ఆసుపత్రులకు చేర్చి చికిత్స లు చేయిస్తున్నారు. మధుప్రియ, మనోజ్‌కుమార్, సిరిచెందన, శేషన్‌గౌడ్, లాల్‌ప్రసాద్, కె.నర్సింలు లకు తీవ్రగాయాలు కావడంతో వివిధ ఆసుపత్రులలో చికిత్స లు పొందుతన్నారు.

# లింగవివక్షరహిత సమాజ ఉద్యమ పోస్టర్ల విడుదల


లింగవివక్ష రహిత సమాజ ఉద్యమ పోస్టర్ల విడుదల చేస్తున్న సిసిఎస్ జాయింట్ సిపి గజారా వు భూపాల్ తదితరులు

**హైదరాబాద్, డిసెంబరు 5, ప్రభాతవార్త:** లింగవివక్ష రహిత సమాజం కోసం జాతీయ ఉద్యమం పురస్కరించుకుని సిసిఎస్ ఆధ్వర్యంలో సోమవారం లింగవివక్ష రహిత సమాజ ఉద్యమ పోస్టర్లు విడుదల చేశారు. సిసిఎస్ జాయింట్ సిపి గజారావు భూపాల్, అదనపు డిసిపి స్నేహ మెహ్రా, పరిపాలనా విభాగం ఎసిపి పూర్ణచంద ర్, ఎసిపి రవికుమార్ తదితరులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో షీ బృందాల పోలీసులు, మహిళా హెల్ప్ డెస్క్ సిబ్బంది, మై ఛాయిస్ ఫౌండేషన్ సమన్వయకర్తలు, చై ల్ట్ లైన్ సంస్థ నిర్వాహకులు, ఆషా కార్యకర్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా గజారావు భూపాల్ మాట్లాడుతూ లింగవివక్ష రహిత సమాజం కోసం అందరు పాటుప డాలని కోరారు. ఇలాంటి సమాజం వల్లే అందరికి న్యాయం జరుగుతుందని ఆయన అన్నారు.

# ఎసిబి వలలో అవినీతి సబ్‌రిజిస్ట్రార్

## రూ.50వేలు లంచం తీసుకుంటూ పట్టుబడిన వైనం

**తాండూరు, డిసెంబరు 5, ప్రభాతవార్త:** వికారాబాద్ జిల్లా తాండూరులోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంపై సోమవారం ఏసిబి అధికారులు దాడులు నిర్వహించారు. ఓ భూమి విషయంలో సేల్‌డీడ్‌ను క్యాన్సల్ చేసేందుకు మద్యవర్తి ద్వార సబ్ రిజిస్ట్రార్ జమీరోద్దీన్ రూ. 50వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబి అధికారులు వలపన్ని పట్టుకున్నారు. అవినీతి సబ్ రిజిస్ట్రార్‌తో పాటు మద్యవర్తిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు ఎసిబి డిఎస్పీ సూర్యనారాయణ తెలిపారు. ఇందుకు సబందించి ఏసీబీ డిఎస్పీ సూర్య నారాయణ తెలిపిన వివరాల ప్రకారం.. తాండూరు పట్టణానికి చెందిన టిఆర్ఎస్ నాయకుడు ఇర్షాద్ గత మూడేళ్ల క్రితం యాలాల మండల పరిధిలోని దౌలాపూర్ గ్రామానికి చెందిన హీర్యానాయక్‌కు సబందించిన ఒక ఎకరా 5గుంటల భూమిని రూ. 5లక్షలకు గతంలో ఇర్షాద్ పేరుపై అగ్రిమెంట్ డీడ్ చేయించుకున్నారు. అయితే, హీర్యానాయక్ తీసుకున్న డబ్బులు చెల్లించడంతో సెల్ డీడ్‌ను క్యాన్సల్ చేసేందుకు ఇర్షాద్ గత నెల 26న డాక్యుమెంట్ రైటర్ ద్వార సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సంప్రదించారు. ఈ విషయంలో సేల్‌డీడ్ క్యాన్సల్ చేసేందకు సబ్ రిజిస్ట్రార్ జమీ రోద్దీన్ మధ్యవర్తి ద్వారా బాధితుడు ఇర్షాద్‌కు రూ. 1లక్ష డిమాండ్ చేయడంతో రూ.50వేలకు ఒప్పందం కుదుర్చుకున్నారు. తాండూరు సబ్ రిజిస్ట్రార్ జమీరుద్దీన్ చేస్తున్న అవినీతిని ఇర్షాద్ ఏసీబి అధికారులను ఆశ్రయించాడు. సోమవారం సెల్ డీడ్ క్యాన్సల్ చేసేందకు రూ. 50వేలను డాక్యుమెంట్ రైటర్ వద్ద పనిచేస్తున్న జహీరుద్దీన్ ద్వార సబ్ రిజిస్ట్రార్ జమీరుద్దీన్‌కు ఇస్తుండగా వలపన్ని రెడ్‌హ్యాండెడ్ పట్టుకున్నట్లు ఏసీబి డిఎస్పీ సూర్యనారాయణ తెలిపారు.

## జ్యోతిషం పేరిట హైదరాబాద్ మహిళకు

# పంజాబ్ కేటుగాడు రూ.47 లక్షలకు టోకరా

● సిసిఎస్‌కు చిక్కిన మోసగాడు

**హైదరాబాద్, డిసెంబరు 5, ప్రభాతవార్త:** ఓవైపు టెక్నాలజి అన్ని విభాగాల్లో అగ్రగా మిగా పురోగమిస్తుండగా మరోవైపు జ్యోతిష్యులను నమ్ముతూ నిండా మునుగుతున్న అమాయకుల పరంపరం ఆగడం లేదు. తాజాగా హైదరాబాద్‌కు చెందిన ఓ మహిళను పంజాబ్‌కు చెందిన ఆన్‌లైన్ జ్యోతిష్యుడు 47 లక్షల రూపాయలకు పైగా మోసం చేసిన వైనం ఇది. అయితే తన సమస్యలను దూరం చేస్తానని నమ్మించి దండిగా డబ్బులు వసూలు చేసిన జ్యోతిష్యుడు చివరకు పత్తాలేకుండా పోవడంతో బాధితురాలు సిసిఎస్‌లో ఫిర్యాదు చేసింది.

ఈ ఫిర్యాదు మేరకు గోల్‌మాల్‌కు పాల్పడ్డ పంజాబ్‌కు చెందిన కేటుగాడిని కటకటాల్లో నెట్టారు. హైదరాబాద్‌కు చెందిన ఓ మహిళ తన ఇంట్లోని సమస్యలను దూరం చేసుకునేందుకు ఇన్‌స్టాగ్రాంలో జ్యోతిష్యుడి కోసం వెతుకుతుండగా పంజాబ్‌లోని మొహాలికి చెందిన లలిత్ (36) అనే వ్యక్తి తనను తాను ఆన్‌లైన్ జ్యోతిష్యుడుగా చెప్పుకుంటూ తారాసపడ్డాడు. ఇన్‌స్టాగ్రాంలో అతని సెల్‌ఫోన్ వుండడంతో బాధిత మహిళ మాట్లాడింది. అనంతరం సదరు మోసగాడు ఆమెను నమ్మించి మొదట 32 వేల రూపాయలను దుండుకుని ఆ తరువాత విడతల వారిగా 47 లక్షల రూ. 11,808 లను వసూలు చేశాడు. అయితే ఇంత డబ్బులు ఇచ్చినా బాధిత మహిళ సమస్యలు తీరకపోగా సదరు జ్యోతిష్యుడు పత్తాలేకుండా పోయాడు. దీంతో బాధితురాలు గత అక్టోబర్ నెల 19వ తేదీన సిసిఎస్‌లో ఫిర్యాదు చేసింది. ఈ ఫిర్యాదు మేరకు రంగంలో దిగిన సిసిఎస్ పోలీసులు ఈ గోల్‌మాల్‌కు పాల్పడింది పంజాబ్‌లోని మొహాలికి చెందిన లలిత్‌గా తేల్చారు. నిందితు డిని ఆదివారం నాడు అతనుండే ప్రాంతంలో అరెస్టు చేసి సోమవారం నాడు హైదరాబాద్‌కు తరలించి ఇక్కడి కోర్టులో హాజరు పరిచి రిమాండుకు తరలించారు. ఈ కే సులో నిందితుడి వద్ద రెండు సెల్‌ఫోన్లతో పాటు రెండు డెబిట్ కార్డులు, ఒక బ్యాంకు పాస్‌బుక్‌ను జప్తు చేశారు. ఎసిపి కెవిఎం ప్రసాద్ నేతృత్వంలోని పోలీసు బృందం ఇతన్ని అరెస్టు చేసింది.

# బిజెపి, టిఆర్ఎస్‌లవి కుమ్మక్కు రాజకీయాలు

● తెలంగాణలో బెంగాల్ తరహా రాజకీయాలు

● కొడంగల్ అభివృద్ధిపై మంత్రి కెటిఆర్ శ్వేతపత్రం విడుదల చేయాలి : పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి

**కొడంగల్/దౌల్తాబాద్, డిసెంబరు 5, ప్రభాతవార్త:** బిజెపి, టిఆర్ఎస్ పార్టీలు కుమ్మక్కు రాజకీయాలకు పాల్పడుతున్నాయని పిసిసి అధ్యక్షుడు, ఎంపి ఎనుముల రేవంత్‌రెడ్డి ఆరోపించారు. సోమవారం వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గ కేంద్రంలోని స్వగృహంలో మీడియాతో మాట్లాడారు. తెలంగాణలో ప్రస్తుతం బెంగాల్ తరహా రాజకీయాలు కొనసాగుతున్నాయని, అక్కడ ఎన్నికల ముందు అధికార బీజేపీ ఐటీ, ఇడి, సిబిఐల దాడులు మమతాబెనర్జీని అరెస్టు చేస్తున్నట్లు నాటకాలాడారని, ప్రస్తుతం తెలం గాణలో కూడ బెంగాల్ తరహా రాజకీయాలకు తెరలేపారని విమర్శిం చారు. కాంగ్రెస్ పార్టీని దెబ్బకొట్టాలనే దురుద్దేశంతో రెండు పార్టీలు ప్రయత్నిస్తున్నాయని వారి ఆటలు సాగవన్నారు. లిక్కర్ స్కాంలో కవిత పేరు వినపడుతున్నా నోటీసుల పేరుతో మభ్యపెడుతున్నారని, కేంద్రం ఎందుకు అరెస్టు చేయడం లేదని ప్రశ్నించారు. గాంధీ కుటుంబమే విచారణ సంస్థలను గౌరవిస్తున్నాయన్న ఆయన టిఆర్ఎస్, బిజెపి ఎం దుకు తప్పించుకుతిరుగుతున్నారని ప్రశ్నించారు. గాంధీ కుటుంబసభ్యుల కంటే కల్వకుంట్ల కుటుంభం గొప్పదేమి కాదన్నారు.మరోపక్క ఎమ్మెల్యేల ఎర కేసులో బీఎల్ సంతోష్ పేరు ఉండడంతో ఎక్కడ అరెస్టు చేస్తారోనని హైకోర్టును అశ్రయించినా టీఆర్ఎస్ ప్రభుత్వం వ్యతిరేకించక పోవడంతోనే ఆయనకు కోర్టులో స్టే లభించిందని పేర్కొన్నారు.కేంద్రం కవితను రాష్ట్రం బీఎల్ సంతోష్‌లను ఎందుకు అరెస్టు చేయడం లేదన్నారు.పాలమూరు సభలో సీఎం కేసీఆర్ సోల్లు పురాణం తప్ప కొత్తగా ఆయన చెప్పిందేమి లేదన్నారు.దొడ్లో గాడిదలు ఉన్నాయా లేదా అని చూసిపోయేలా సభ జరిగిందని ఎద్దేవా చేశారు.ఉమ్మడి రాష్ట్రంలో 5ఏళ్ళ పాటు తాను పోరాడి సాధించిన నారాయణపేట్–కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని సీఎం కేసీఆర్ తప్పిదాలతో ఆగిపోయిందని ధ్వజమెత్తారు. ఎనిమి దిన్నర టీఎంసీల కృష్ణా నది నికర జలాలతో రూ.1500 కోట్ల వ్యయంతో ఆయా నియోజకవర్గాల్లోని 1లక్ష07వేల ఎకరాలకు సాగునీరు అందించే ఎత్తిపోతల పథకం కేటీఆర్ దత్తత తీసుకోవడం వల్లే ఈ దుస్థితి ఏర్పడిందని విమర్శించారు.పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ఇప్పటివరకు ఎందుకు పూర్తి కావడం లేదన్నారు.సీఎం చెబుతున్న డబుల్ బెడ్‌రూం పథకంలో ఇప్పటి వరకు ఒక్క ఇల్లు మంజూరైనట్లు నిరూపిస్తే వచ్చే ఎన్నికల్లో ఓట్లు అడగనని, ఒకవేళ నిరూపించక పోతే టీఆర్ఎస్ నాయకులు ఓట్లు అడగరాదన్నారు. కొడంగల్ అభివృద్ధి కేవలం తన హయంలోనే జరిగిందన్న ఆయన కేటీఆర్ దత్తత తీసుకున్నాక కొత్తగా వచ్చిందేమి లేదన్నారు. కొడంగల్ మీదుగా క్రిష్ణ–వికారాబాద్ రైలే ్వలైన్, దౌల్తాబాద్, బొంరాస్‌పేట్‌లలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలు,కొడంగల్ రెవెన్యూ డివిజన్,సిమెంట్ ప్యాక్టరీల ఏర్పాటుకు తాను ఎంతో కృషి చేశానని,అవి పూర్తి చేస్తే రేవంత్‌రెడ్డికి ఎక్కడ పేరు వస్తుందోనన్న భయంతోనే వాటిని తొక్కిపెట్టారని ఆరోపించారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే రోడ్లపై చౌకబారు మాటలు మానుకొని కొడంగల్ అభివృద్ధి నిధులు వచ్చుడో ఎమ్మెల్యే చచ్చుడో అనేలా ఆమరణ దీక్ష చేపట్టాలన్నారు. గడిచిన 4 యేళ్లలో దత్తత తీసుకున్న కొడంగల్‌లో ఏం అభివృద్ధి చేశారో మంత్రి కేటీఆర్ శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కొడంగల్ అభివృద్ధిపై అసెంబ్లీలో నిర్దిష్టమైన ప్రకటన జరుగాలని లేని పక్షంలో గ్రామ గ్రామాన తెరాస తీరును ఎండగుతామన్నారు. సమావేశంలో పిసిసి ప్రతినిధి ఎండీ.యుసుఫ్, నాయకులు నందారం ప్రశాంత్, రాజేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


మీడియాతో మాట్లాడుతున్న పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి

# డబుల్‌బెడ్ ఇల్లు రాకుండా అడ్డుకున్న కౌన్సిలర్

## మనస్తాపంతో యువకుడు ఆత్మహత్య

**సిద్దిపేట రూరల్, డిసెంబరు 5, ప్రభాతవార్త :** డబుల్‌బెడ్ ఇల్లు రాకుండా కౌన్సిలర్ అడ్డు కోవడంతో మనస్తాపానికి గురై ఓ నిరుపేద యువకుడు పురుగుల మందు తాగి అత్మహత్యకు ఒడిగట్టిన సంఘటన సిద్దిపేట జిల్లా కలెక్టరేట్ అవరణలో సోమవారం జరిగింది. భార్య లలిత అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. సిద్దిపేట పట్టణంలోని గణేష్‌నగర్‌కు చెందిన శీలసాగరం రమేష్(35) అటో నడుపుకుంటు జీవిస్తున్నాడని తెలిపారు. కాగా గూడు లేక పోవడంతో డబుల్ బెడ్ రూం కోసం పలు మార్లు దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. తమకు డబుల్ బెడ్ రూం కేటాయించినట్లు లిస్టులో పేరు వచ్చినప్పటికీ వార్డు కౌన్సిలర్ ప్రవీణ్ అడ్డుపడుతూ పట్టా సర్టిఫికెట్ రాకుండా చేశాడని మనస్థాపానికి గురైన రమేష్ కలెక్టరేట్ అవరణలో పురుగుల మ ందు తాగుతూ అత్మహత్య చేసుకుంటున్నానని సెల్ఫీ వీడియో తీసి వాట్సా ప్‌లో పంపించారు. ఈ విషయం గమనించిన 108 సిబ్బంది వెంటనే అపస్మారక స్థితిలో ఉన్న రమేషన్‌ను చికిత్స నిమిత్తం ప్రభుత్వ అసుపత్రికి తరలించారు. అసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. కాగా అత్మహత్మ చేసుకుంటూ సెల్ఫీ తీసిన వీడియోలో కౌన్సిలర్ ప్రవీణ్‌తో పాటు మరో మాజీ ప్రజాప్రతినిధిపై పలు అరోపణలు చేశారు. రమేష్ సెల్ఫీ వీడియోలో చేసిన అరోపణలు వైరల్‌గా మారాయి. నా మృతికి కారణం కౌన్సిలరేనని అయన సెల్ఫీ వీడియోలో స్పష్టం చేశారు. రమేష్ మృతికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని కుటుంబీకులు డిమాండ్ చేస్తున్నారు. కాగా సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో సైతం రమేష్ ఫిర్యాదు చేసినట్లు తెలిసింది.

# వైద్య, ఆరోగ్య శాఖకు బడ్జెట్‌లో 10 శాతం నిధులు కేటాయించాలి

## యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయీస్ అసోసియేషన్ రాష్ట్ర మహాసభలో తీర్మానం

**హైదరాబాద్, డిసెంబరు 5, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం వైద్య, ఆరోగ్య శాఖకు బడ్జెట్ లో 10 శాతం నిధులను కేటాయించాలని తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయీస్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. వైద్య, ఆరోగ్య శాఖలో కాంట్రాక్ట్ వ్యవస్థను రద్దు చేయాలని ఎంప్లాయీస్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యాద నాయక్ డిమాండ్ చేశారు. తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయీస్ అసోసియేషన్ రాష్ట్ర 3వ మహాసభలు ఆదివారం, సోమవారం హైదరాబాద్‌లో జరిగాయి. మహాసభలో పలు తీర్మానాలు చేసినట్టు.. అలాగే నూతన రాష్ట్ర కార్య వర్గాన్ని ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షులుగా ఎండీ ఫసియోద్దీన్ ఎన్నిక కాగా.. రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కె యాద నాయక్ తిరిగి ఎన్నికయ్యారు. ఇప్పటి వరకు అధ్యక్షులుగా కొనసాగిన భూపాల్‌ను గౌరవాధ్యక్షులుగా, కోశాధికారిగా ఎ కవితను ఎన్నుకున్నారు.

60 మందితో నూతన రాష్ట్ర కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. మహాసభలో చేసిన తీర్మానాలను అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యాద నాయక్ మీడియాకు తెలిపారు. వైద్య, ఆరోగ్య శాఖలో కాంట్రాక్ట్ వ్యవస్థను రద్దు చేసి.. ప్రస్తుతం పనిచేస్తున్న కాంట్రాక్ట్ న అవుట్ సోర్సింగ్, నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగులను యధావిధిగా రెగ్యులరైజ్ చేయాలని తీర్మానం చేసినట్ట చెప్పారు. అలాగే ప్రజారోగ్య పరిరక్షణ కోసం బడ్జెట్‌లో 10 శాతం నిధులను కేటాయించాలన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను, ఆసుపత్రులను బలోపేతం చేయాలని.. పెండింగ్‌లో ఉన్న మూడు డీఏలను వెంటనే విడుదల చేయాలని తీర్మానం చేశారు. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు వేతనంతో కూడిన 240 రోజులప్రసూతి సెలవులను ఇవ్వాలని, 2వ పీఆర్‌సీని వెంటనే ప్రకటించి కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు కూడా వర్తింప చేయాలని తీర్మానం చేసినట్టు తెలిపారు. సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ స్కీమ్‌ను అమలు చేయాలన్నారు. వైద్య విధాన పరిషత్ ఉద్యోగులకు ట్రెజరీల ద్వారా వేతనాలు చెలిలనంచాలని, రెండవ ఏఎన్‌ఎంలకు పెండింగ్ ఏరియర్స్ ఇవ్వాలన్నారు. అన్ని కేడర్స్ ఉద్యోగులకు ప్రమోషనులన ఇవ్వాలని, ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని తీర్మానం చేశారు. నర్సింగ్ డైరక్టరేట్‌ను ఏర్పాటు చేసి నర్సింగ్ సిబ్బంది సమస్యలను పరిష్కరించాలని, ఆరోగ్యమిత్ర, ఆయుష్, ఆర్ఎన్‌టీసీపీటీ సాక్స్, అర్మన్ హెల్త్ సెంటర్స్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని తీర్మానం చేశారు. వైద్య, ఆరోగ్య శాఖలోని సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్తులో ఐక్య ఉద్యమాలు చేయాలని మహాసభలో తీర్మానం చేసినట్టు యాద నాయక్ చెప్పారు.

# కెఆర్ఎంబి ఆర్ఎంసి భేటీ

## తెలంగాణ గైర్హాజరు .. నివేదికపై సంతకం చేశాం: ఎపి ఇఎన్సీ నారాయణరెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 5:** కృష్ణా నదీ యాజమాన్య బోర్డు జలాశయాల పర్యవేక్షక కమిటీ సమావేశం సోమవారంనాడు జలసౌధలో ముగిసింది. కన్వీనర్ ఆర్కే పిళ్లై నేతృత్వంలో కమిటీ భేటీ నిర్వహించారు. ఈ భేటీలో ఆంధ్రప్రదేశ్ ఈఎన్సీ నారాయణరెడ్డి పాల్గొన్నారు. కానీ తెలంగాణ నుంచి ఎవరూ హాజరు కాలేదు. భేటీకి గైర్హాజరీ విషయమై ఆర్ఎంసీకి తెలంగాణ లేఖ రాసింది. శ్రీశైలం,సాగర్ రూల్‌కర్వ్,జల విద్యుత్ ఉత్పత్తి అంశాలపై చర్చించారు. నివేదికపై ఏపీ సభ్యుల సంతకాలను ఆర్ఎంసీ తీసుకుంది. ఆర్ఎంసీ... కెఆర్ఎంబీకి నివేదిక సమర్పించనుంది. కాగా. నారాయణరెడ్డి మీడియాతో మాట్లాడుతూ ఆర్ఎంసీ భేటీలో నివేదికపై సంతకం చేశామని, తెలంగాణ సభ్యులు హాజరైతే కొన్ని కొలిక్కి వచ్చేవని పేర్కొన్నారు. శ్రీశైలం,నాగార్జునసాగర్ నిర్వహణపై విధానాలు కొలిక్కి వచ్చేవని పేర్కొన్నారు. శ్రీశైలం జలవిద్యుత్ ఉత్పత్తిలోనూ ఇరు రాష్ట్రాల మధ్య స్పష్టత వచ్చేదని తెలిపారు. శాశ్వత ఆర్ఎంసీ కూడా ఏర్పాటు అయ్యేదని తెలిపారు. ప్రస్తుతం ఆర్ఎంసీ కొనసాగుతోందా లేదా అనే దానిపై ప్రస్తుతం స్పష్టత లేదన్నారు.

# మోడీ వల్లే భారత్‌కు జి-20 నాయకత్వం వచ్చిందనడం సరికాదు: సిపిఐ నారాయణ

**హైదరాబాద్, డిసెంబరు 5, ప్రభాతవార్త:** జీ–20 సమావేశానికి నాయకత్వం వహించే అవకాశం రోటేషన్‌లో భాగంగానే భారత్‌కు వచ్చిందని సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె నారాయణ అన్నారు. ప్రధాని మోడీ ఉండటం వల్లే ఈ అవశాకం వచ్చినట్టు బీజేపీ ప్రచారం చేసుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. జీ20 సదస్సులో మహిళా సాధికారత అనే అంశం ఉందని.. దేశంలో మహిళా రిజర్వేషన్ల బిల్లును అమోదించకుండా ఈ అంశంపై మాట్లాడే అర్హత భారత్‌కు లేదన్నారు. సంపూర్ణ మెజారిటీతో అధికారంలో ఉన్న బీజేపీ ఈ బిల్లు ఆమోదం పొందేలా చూడాలన్నారు. వందేళ్ల సీపీఐ ప్రయాణంలో భాగంగా పార్టీ సభ్యత్వ నమోదు చేపడతామని.. 10 లక్షల సభ్యత్వాలు టార్గెట్‌గా పెట్టుకున్నట్టు నారాయణ తెలిపారు.

## మాజీ డిప్యూటీ సిఎం దామోదర్ రాజనర్సింహా

# జన్మదిన వేడుకల్లో ఉద్రిక్తత

## టిఆర్ఎస్ కార్యకర్త బైకు తగులబెట్టిన కాంగ్రెస్ కార్యకర్తలు

## దామోదర్ రాజనర్సింహా దిష్టిబొమ్మ దగ్ధం

**జోగిపేట, డిసెంబరు 5, ప్రభాతవార్త:** మాజీ ఉపముఖ్యమంత్రి దామోదర్ రాజనర్సింహా జన్మదిన వేడుకల సందర్భంగా సోమవారం సంగుపేట వద్ద తీవ్రఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది. బైకు ర్యాలీ చేపట్టిన కాంగ్రెస్ కార్యకర్తలు సంగుపేటలోని ఓ పంక్షన్ హాలులో దామోదర్ జన్మదిన వేడుకలకు వెళ్తా మధ్యలో అందోలు సమీపంలో ఫ్లైఓవర్ కింద టిఆర్ఎస్ కార్యకర్తలతో వాగ్వాదానికి దిగి గొడవ చేయటంతోపాటు టిఆర్ఎస్ కార్యకర్తకు చెందిన ఓ బైకును తగులబెట్టడంతో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. సుమారు రెండు గంటలపాటు సంగుపేట వద్ద జాతీయ రహదారిపై తీవ్ర ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. దీంతో రెండువైపులా వాహనాల రాకపోకలు నిలిచి పోయాయి. మాజీ ఉపముఖ్యమంత్రి దామోదర్ రాజనర్సింహా, ఆయన కూతురు త్రిషల జన్మదిన వేడుకలు సోమవారంనాడు జోగి పేటలో నియోజక వర్గం కాంగ్రెస్ నాయకులు అట్ట హాసంగా నిర్వహిం చారు. జోగిపేట లోని వ్యవసాయ మార్కెట్ కమిటి నుంచి భారీ బైకు ర్యాలీని దామోదర్ రాజనర్సింహా ఆధ్వర్యం లో నిర్వహించి పట్టణంలోని క్లాక్‌టవర్ మీదుగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి చేరుకు న్నారు. అక్కడ ఆయనకు భారీ గజమాలను క్రేన్ ద్వారా వేసి అట్టహాసంగా ఆయన జన్మదిన వేడుకలు నిర్వహించారు. అక్కడినుంచి సంగుపేటలోని ఫంక్షన్‌హాలులో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకలకు ర్యాలీగా తరలివెళ్లారు. ఈ క్రమంలో అందోలు శివారులో జాతీయ రహదారికి చెందిన ఫ్లైఓవర్ కింద టిఆర్ఎస్ కార్యకర్తలు అందోలు ఎమ్మెల్యే చంటి క్రాంతికిరన్‌కు జన్మదినాన్ని పురస్కరించుకుని జెండాలు, ఫ్లెక్సీలను తీసుకుని వెళ్తుండటాన్ని గమనించి, కొందరు కాంగ్రెస్ కార్యకర్తలు వారితో వాగ్వాదానికి దిగారు. ఇది కాస్తా గొడవగా మారటంతో టిఆర్ఎస్ కార్యకర్తలపై దాడి చేయటంతోపాటు టిఆర్ఎస్ కార్యకర్తలకు చెందిన బైకును కాంగ్రెస్ కార్యకర్తలు దగ్ధం చేశారు.



## ఇండొనేసియాలో పేలిన భారీ అగ్నిపర్వతం

### ఆకాశంలో 15 కిలోమీటర్ల ఎత్తుకు విరజిమ్మిన బూడిద

**జకర్తా, డిసెంబరు 5:** ఇండోనేసియాలోని జావా ద్వీపంలో అతి ఎత్తయిన అగ్ని పర్వతం మౌంట్ సెమేరు ఆదివారం విస్ఫోటనం చెందింది. దాంతో, పెద్ద ఎత్తున లావా వెలువడింది. ఆకాశంలోకి 15 కిలోమీటర్ల ఎత్తు వరకూ బూడిదను విరజిమ్మింది. ఆ ప్రాంతంలో దట్టమైన పొగ కమ్ముకుంది. దాంతో, అధికారులు సోమవారం గరిష్టస్థాయి నాలుగో నెంబర్ హెచ్చరికలు జారీ చేశారు. చుట్టుపక్కల ఉన్న దాదాపు 2500మంది స్థానికుల్ని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. పేలుడు జరిగిన ప్రాంతం నుంచి లావా 12 కిలోమీటర్లమేర విస్తరించింది. కనీసం 17 కిలోమీటర్ల దూరంలో ఉండాలని స్థానికులకు అధికారులు సూచించారు. అయితే, అగ్ని పర్వతం పేలుడు వల్ల ఇప్పటివరకు ఎవరూ గాయపడలేదని అధికారులు తెలిపారు. ఈ అగ్ని పర్వతం బద్దలు కావడం ఇది వరుసగా మూడో ఏడాది. గతేడాది డిసెంబర్‌లో జరిగిన పేలుడు ఘటనలో 50మందికిపైగా మరణించారు. వేలాదిమంది నిరాశ్రయులయ్యారు. అగ్నిపర్వతం పేలిన తర్వాత జావాకు పశ్చిమ ప్రాంతాల్లో వరుసగా భూకంపాలు సంభవించాయి. గత నెలలో సంభవించిన భూకంపం వల్ల 300కుపైగా మరణించారు. 142 అగ్ని పర్వతాలతో కూడిన ఇండోనేసియాలో ప్రపంచంలోనే అత్యధిక జనాభా వీటి సమీపంలో నివసిస్తున్న దేశం.

# లక్ష మంది రైతులను పొట్టనపెట్టుకున్న పాపం కెసిఆర్‌దే

- తెలంగాణ బతుకులపై దాడి జరుగుతోంది
- ఫామ్ హౌజ్‌లో మొద్దు నిద్రపోతున్న సిఎం
- వికారాబాద్ మహాధర్నాలో రేవంత్‌రెడ్డి ఫైర్

**వికారాబాద్, డిసెంబరు 5, ప్రభాతవార్త:** తెలంగాణ వచ్చినప్పటి నుంచి లక్ష మంది రైతులను పొట్టపెట్టుకున్న పాపం కేసీఆర్ కే దక్కిందని టీపీసీసీ అధ్యక్షులు ఎ.రేవంత్‌రెడ్డి ఆరోపించారు. సోమవారం వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహాధర్నా కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టనున్న ఈ కార్యక్రమానికి మొదటి రోజు వికారాబాద్‌లో జరిగిన ధర్నా కార్యక్రమానికి టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఉద్యమ సమయంలో మన యాస, భాషపై దాడి జరుగుతుందన్నారు..ప్రస్తుత టీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మన బతుకులపై దాడి జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. మన కల్చర్.. అగ్రికల్చర్ అని, అలాంటి అగ్రికల్చర్ కార్పొరేట్ కు కట్టబెట్టాలని చూస్తున్నారని, మళ్లీ రైతుల్ని కూలీలుగా మార్చాలని కేసీఆర్ కుట్ర ఆరోపించారు. లిక్కర్ స్కాంలో ఉన్న వారిని గుంజుకొచ్చి జైల్లో పెట్టాలని ప్రధాని నరేంద్రమోదీని కోరుతున్నాని తెలిపారు. గతంలో కేంద్ర ప్రభుత్వం కుట్రపన్ని రాహుల్‌గాంధీ, సోనియాగాంధీలపై అభియోగం మోపితే..విచారణ సంస్థలకు సహకరించి వారిని గౌరవించారని గుర్తు చేశారు. ప్రస్తుతం బీఎల్ సంతోష్, ఎమ్మెల్సీ కవిత ఎందుకు విచారణకు హాజరు కావడంలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ పై కుట్ర చేసి సమస్యలపై చర్చ జరగకుండా చేస్తున్నారని మండిపడ్డారు. రైతు బీమా ఇస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్న కేసీఆర్, పంట నష్టానికి బీమా ఎందుకివ్వడం లేదని ప్రశ్నించారు. పంట బీమా ఇవ్వని కేసీఆర్ రైతుల చావులకు వెలకడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుకు సాయం చేయాలంటే రైతు చావాల్సిందేనా అని ఆవేదన వ్యక్తం చేశారు. 80వేల మంది రైతులకు రైతు బీమా వచ్చిందని వ్యవసాయ మంత్రి చెబుతున్నారని, ఐదేళ్లలో 80వేల మంది రైతులు చనిపోయారని ప్రభుత్వం ఒప్పుకున్నట్లే అవుతుందని పేర్కొన్నారు. రైతుల ం పొట్టన పెట్టుకున్న కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉండటానికి వీల్లేదని ఉద్ఘాటించారు. మోదీ తెలంగాణ రాష్ట్రాన్ని ఆక్రమించుకోవాలని చూస్తున్నారని, రాష్ట్ర పెట్టుబడుల ం గుజరాత్ తరలించుకుపోవాలని బీజేపీ కుట్ర చేస్తుందని ఆరోపించారు. ఇక్కడ జరిగే దాడులు గుజరాత్ లో ఎందుకు జరగడంలేదని ప్రశ్నించారు. ఇతర పార్టీల ంచి ఎమ్మెల్యేల కొ ంగోలు చేసిన కేసీఆర్..ఇప్పుడు దొంగ ఏడుపులు ఏడుస్తున్నారని ఆరోపించారు. ఎనిమిదేళ్ల కలిసున్న బీజేపీ,టీఆరెస్ లు ప్రస్తుతం డ్రామాలు చేస్తున్నాయని విమర్శించారు. 2015లో అన్యాయంగా తనను జైల్లో పెట్టి..నా కూతురు పెళ్లికి పోకుండా చేయాలని కుట్ర చేసిన కేసీఆర్..ఇవాళ నీ బిడ్డ ఇంటికి సీబీఐ వస్తుందని అన్నారు. మమ్మల్ని ముంచిన పాపం ఊరికే పోదు..పక్క పార్టీల పతనం చేస్తే అధికారం శాశ్వతం అ సుకున్నావ్..అదే ఉసురు నీకు తగిలి నీ పార్టీ పీలికలై పోతుందని జోస్యం చెప్పారు. ఆ బాధతో కేసీఆర్ కృంగి..కృశించిపోతావని శాపనార్థాలు పెట్టారు. గోదావరి జలాలు రంగారెడ్డి జిల్లాకు రాకుండా అడ్డుకున్నది కేసీఆర్ కాదా అని ప్రశ్నించారు. గోదావరి జలాలు కేసీఆర్ ఫామ్ హౌస్ ఉన్న మెదక్ జిల్లాకే పరిమితం చేశారని అన్నారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్ట్ నిలిపివేసి..70 శాతం పూర్తి అయిందని అంటావా..మూతి పండ్లు రాలగొడతా..అంటూ ఘాటుగా విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడం చారిత్రాత్మక అవసరమని, అందరికీ న్యాయం జరగాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని అన్నారు. ఎప్పుడైనా ఎన్నికలు రావొచ్చు అని, ఎన్నికలకు కార్యకర్తలంతా సిద్ధంగా ఉండాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే ధరణిని బంగాళాఖాతంలో కలిపేద్దాం అని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ప్రతి రైతుకు రెండు లక్షల రుణమాఫీ ఏక కాలంలో చేస్తామని హామీ ఇచ్చారు. మాజీ మంత్రి గడ్డం ప్రసాదకుమార్ మాట్లాడుతూ, ధరణి పోర్టల్ ఎత్తివేయాలని, రైతు రుణమాఫీ, రైతు బీమా ఇవ్వాలని, ఇతర రైతు సమస్యలు పరిష్కరించాలని కాంగ్రెస్ మహాధర్నా చేపట్టడం జరిగిందన్నారు. ఈ ధర్నా కార్యక్రమం మొదటగా వికారాబాద్ గడ్డపై నాంది పలికామని, ఇలాంటి ధర్నాలు రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగుతాయని స్పష్టం చేశారు. రైతులను కంట తడి పెట్టిస్తున్న కేసీఆర్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని, రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో మద్యం, డబ్బులకు లొంగకుండా కాంగ్రెస్‌పార్టీకి అధికారం కట్టబెట్టాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు టి.రామ్మోహన్‌రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుధాకర్‌రెడ్డి, ధారూరు మండల పార్టీ అధ్యక్షులు రఘువీరారెడ్డి, జడ్పీటీసీలు సంతోష, ధారాసింగ్, మున్సిపల్ మాజీ చైర్మన్ సత్యనారాయణ, సీనియర్ నాయకులు కిషన్‌నాయక్, కౌన్సిలర్ మురళి, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు శోభారాణి తదితరులు ఉన్నారు.



వికారాబాద్ కలెక్టర్ కార్యాలయం ముందు కాంగ్రెస్ మహాధర్నాలో మాట్లాడుతున్న పిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి

## పోలీసు శాఖ భూముల పరిరక్షణకు ప్రత్యేకంగా యాప్

### డిజిపి కార్యాలయంలో ప్రారంభించిన డిజిపి మహేందర్‌రెడ్డి

**హైదరాబాద్, డిసెంబరు 5, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఆయా ప్రాంతాలలో పోలీసు శాఖకు చెందిన భూములను పరిరక్షించేందుకు ప్రత్యేకంగా ఒక యాప్‌ను రూపొంది ంచారు. పోలీసు ల్యాండ్ ఇన్‌ఫర్మేషన్ సిస్టం పేరిట ఏర్పాటైన ఈ యాప్‌ను డిజిపి మహేందర్ రెడ్డి సోమవారం నాడు తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసు శాఖకు చెందిన భూములను జియో ఫెన్సి ంగ్ చేయనున్నట్లు తెలిపారు. దీనివల్ల ఎక్కడా పోలీసు శాఖ భూములు దురాక్రమణ కు గురికాకుండా చూసేందుకు వీలవుతుందని ఆయన తెలిపారు. కొత్త యాప్‌వల్ల పోలీసు భూములను జిల్లాలు, కమిషనరేట్ల వారిగా డిజిటల్ ల్యాన్డ్ రికార్డు చేయడం జరుగుతుందని ఇలాంటి ఏర్పాట్లు చేయడం ఇదే తొలిసారి అని ఆయన అన్నారు. పోలీసు ల్యాండ్ ఇన్‌ఫర్మేషన్ సిస్టంగా వ్యవహరించే ఈ విధానం వెబ్ అప్లికేషన్ ప్ర త్యేకమైన విధానంగా వుంటుందని ఆయన తెలిపారు. జియోస్పేషియల్ టెక్నాలజిని ఉపయోగించి తక్కువ సమయంలోనే పోలీసు భూముల రికార్డులను, సవ్యగా పార దర్శకంగా వుండేలా చూశామని డిజిపి తెలిపారు. ఇందులో డేటాబేస్, వెబ్ ఆధారిత జిఐఎస్ అప్లికేషన్‌గా అభివృద్ధి చేశామని ఆయన తెలిపారు. ఇందులో అన్ని జిల్లా లతో పాటు కమిషనరేట్లలోని పోలీసు భూముల రికార్డులను అక్కడి అధికారులు సవివరాలతో అందించారని ఆయన వెల్లడించారు. భూముల మ్యాప్‌లు కూడా ఇందు లో వున్నాయని ఆయన తెలిపారు. పోలీసు భూములతో పాటు పక్కనే వున్న రెవెన్యూ భూములు ఒకవేళ ఆక్రమణకు గురైతే వాటిని యాప్ వల్ల వెంటనే గుర్తించే అవ కాశం వుంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రే హౌండ్స్ అదనపు డిజిపి శ్రీనివాస్ రెడ్డి, ఫైర్ సర్వీస్ డిజి సంజయ్ కుమార్ జైన్, డిజిపి కార్యాల ఎస్టేట్ అధికారి వేణుగోపాల్‌లు పాల్గొనగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని యూనిట్ల అధికారులు వర్చువల్ ద్వారా పాల్గొన్నారు.

## ఎపి నుండి టిఎస్ చేనేతకు రూ.600 కోట్ల ఆర్డర్లు

**హైదరాబాద్, డిసెంబరు 5, ప్రభాతవార్త:** తెలంగాణ చేనేత కార్మికులకు చేతి నిండా పని దొరికింది. తెలంగాణ నుండి దుప్పట్లు, బెడ్ షీట్లు కొనుగోలు చేసేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముందుకొచ్చింది. ఇందులో భాగంగా తెలంగాణ నేత కార్మికులకు 600 కోట్ల రూపాయల మేర ఆర్డర్లు ఇస్తూ ఎపీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. తమ రాష్ట్రలోని ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ సంక్షేమ శాఖలకు చెందిన హాస్టళ్ల విద్యార్థుల కోసం 2.50 లక్షల బెడ్ షీట్లు, 55 వేల దుప్పట్లు కావాల్సి ఉందని ఆర్డర్‌లో పేర్కొంది. కాగా ఈ ఆర్డర్లకు అనుగుణంగా తెలంగాణ చేనేత సహకార సంస్థ టెస్కో ఈ నెల నుండే వస్త్రాలను తయారీ చేయించేందుకు నేత కార్మికులకు బాధ్యతలను అప్పగించనుంది. దీని నిమిత్తం టెస్కో వస్త్రాల తయారీ ప్రణాళికను రూపొందిస్తోంది. చేనేత సహకార సంఘాలతో పాటు, నేత కార్మికుల ద్వారా ఈ ఆర్డరును తయారు చేయించనుంది. ఈ ఉత్పత్తుల తయారీకి అవసరమైన నూలు, పాలిస్టర్, రంగులు, రసాయనాలు, ఇతర సాగ్రిని టెస్కో నేత కార్మికులకు అంద చేయనుంది.

## ఇంటర్ పరీక్ష ఫీజు గడువును 15 రోజులు పెంచాలి

### విద్యా శాఖ మంత్రి సబితకు టిపిజెఎంఎ వినతి

**హైదరాబాద్, డిసెంబరు 5, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మార్చి-2023లో ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు ఫీజు చెల్లించడానికి గడువును పొడిగించాలని తెలంగాణ ప్రైవేటు జూనియర్ కాలేజెస్ మేనేజ్‌మెంట్స్ అసోసియేషన్(టీపీజేఎంఏ) డిమాండ్ చేసింది. ఇంటర్మీడియట్ విద్యార్థులు వార్షిక పరీక్ష ఫీజు చెల్లించడానికి నవంబర్ 30తో గడువు ముగిసిందని.. కానీ రాష్ట్ర వ్యాప్తంగా 40 శాతానికిపైగా విద్యార్థులు ఇంకా ఫీజు చెల్లించలేదని.. ఈ నేపథ్యంలో అదనంగా రూ. 100 అపరాధ రుసుంతో కాకుండా పరీక్ష ఫీజు చెల్లింపుకు గడువును మరో 15 రోజులు పొడిగించాలని టీపీజేఎంఏ నేతలు సోమవారం విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డికి విజ్ఞప్తి చేశారు. అపరాధ రుసుం లేకుండానే ఇంటర్ వార్షిక పరీక్ష ఫీజును చెల్లించేలా ఉత్తర్వులు ఇవ్వాలని అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు గౌరి సతీష్ మంత్రికి విజ్ఞప్తి చేశారు.

# ప్రభుత్వ జూనియర్ కాలేజీల విద్యార్థులకు నీట్, జెఇఇ ఉచిత కోచింగ్

**రెగ్యులర్ క్లాసులకు ఇబ్బంది రాకుండా జనవరి, ఫిబ్రవరిలో ప్రారంభం**

**మార్గదర్శకాలు జారీ చేసిన ఇంటర్ విద్య కమిషనర్ నవీన్‌మిట్టల్**

**హైదరాబాద్, డిసెంబరు 5, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో చదివే ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం సైన్స్ విద్యార్థులకు నీట్, జేఈఈలో ఉచిత కోచింగ్ ఇవ్వాలని ఇంటర్ విద్య అధికారులు నిర్ణయించారు. ఇందుకు సంబంధించి ఎంపీసీ, బైపీసీ విద్యార్థుల్లో ఆసక్తి ఉన్న విద్యార్థులను ఎంపిక చేయాలని ఇంటర్ విద్య కమిషనర్ నవీన్ మిత్తల్ జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారులు(డీఐఈవో) నోడల్ ఆఫీసర్లను ఆదేశిస్తూ ప్రొసిడింగ్స్ జారీ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాల్లో నీట్, జేఈఈ ప్రవేశ పరీక్షలకు ఉచితంగా కోచింగ్‌ను ఇవ్వనున్నారు.

ఇందులో భాగంగా 2023లో నీట్, జేఈఈ పరీక్షలకు హాజరు కాబోయే విద్యార్థుల్లో ఆసక్తి ఉన్న విద్యార్థుల ఎంపిక ప్రక్రియను ఈ నెల నుంచే ప్రారంభించనున్నారు. డిసెంబర్ నెల చివరి నాటికి సిలబస్‌ను పూర్తిచేయనున్నారు. ఎంపిక చేసిన విద్యార్థులకు జనవరి, ఫిబ్రవరి నెలల్లో వారు ప్రస్తుతం చదువుతున్న కాలేజీలోనే వారికి ప్రత్యేకంగా జేఈఈ, నీట్‌పై శిక్షణ ఇస్తారు.

ఫిబ్రవరి చివరి వారంలో ప్రాక్టికల్ పరీక్షలు.. మార్చిలో వార్షిక పరీక్షలు జరుగుతాయి. ఫిబ్రవరిలో జేఈఈ, నీట్ పరీక్షలు రాసే విద్యార్థుల నుంచి ప్రవేశ పరీక్షను నిర్వహించి ప్రతి జిల్లాల్లో నుంచి,, గ్రూప్ వారీగా 50 మంది బాలికలు.. మరో 50 మంది బాలు రు ఉండేలాగా చూస్తారు. ఎంపిక చేసి వారికి రెసిడెన్షియల్ విధానంలో ఇంటెన్సీవ్ రెసిడెన్షియల్ సమ్మర్ కోచింగ్‌ను ఇవ్వనున్నారు. ఉచిత శిక్షణను రెసిడెన్షియల్ విధానంలో ఇవ్వనున్న నేపథ్యంలో మోడల్ స్కూల్స్‌లో గానీ లేదంటే ప్రభుత్వ జనరల్ రెసిడెన్షియల్ కాలేజీల్లోగానీ మైనారిటీ గురుకులాల్లోగానీ ఇవ్వనున్నారు. ప్రస్తుతం స్టేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఒకేషనల్ ఎడ్యుకేషన్(ఎస్ఐవిఈ)గా కొనసాగుతున్న డాక్టర్ ఆర్ జ్యోత్స్న కోఆర్డినేట్ చేస్తారని ప్రొసిడింగ్స్‌లో పేర్కొన్నారు.

## ప్రారంభమైన అతిపెద్ద రేడియో టెలిస్కోప్ నిర్మాణం

**లండన్, డిసెంబరు 5:** 21వ శతాబ్దంలోనే అతిపెద్ద ప్రాజెక్టుల్లో ఒకటైన ది స్క్వేర్ కిలోమీటర్ ఆర్రే పేరుతో అతిపెద్ద రేడియో టెలిస్కోప్ నిర్మాణం ప్రారంభమైంది. ఆస్ట్రేలి యాలో దీని నిర్మాణం ప్రారంభమైంది. నిర్మాణ పనుల్లో భాగంగా ఆస్ట్రేలియాలోని మార్చిసన్ ప్రాంతంలో 74 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో క్రిస్మస్ చెట్లలాంటివి దాదాపు లక్షకుపైగా యాంటెన్నాలను నిర్మించ నున్నారు. దక్షిణాఫ్రికా లోనూ దీని నిర్మాణం జరగనున్నది. 2028 వరకెల్లా ఈ టెలిస్కోప్‌ను అందుబాటులోకి తేవాలని లక్ష్యంగా నిర్ణయించారు. ఈ ప్రాజెక్ట్ ప్రధాన కార్యాలయం యుకెలో ఉంటుంది. ఖగోళంలో పలు మిస్టరీలను ఛేదించడంలో ఈ టెలిస్కోప్ ఉపయోగ పడుతుందని అంచనా వేస్తున్నారు. ఐన్‌స్టీన్ సిద్ధాంతాల్లోని వాస్తవాల్ని కూడా దీని ద్వారా తెలుసుకునే అవకాశమున్నదని భావిస్తున్నారు. స్థలం, కాలం సాపేక్షమన్నది ఐన్‌స్టీన్ సిద్ధాంతం. వేగంగా ప్రయాణిస్తే కాలం నెమ్మదిస్తుందని ఐన్‌స్టీన్ సూత్రీకరించారు. అంతేగాక ఈ టెలిస్కోప్ సాయంతో భూమిలాంటి నివాసయోగ్య గ్రహాలు విశ్వంలో ఇంకా ఎక్కడైనా ఉన్నాయా..? అన్నది కూడా స్పష్టం కానున్నట్లు భావిస్తున్నారు.

## పర్సనల్ రుణాల్లో ఎస్‌బిఐ రికార్డు

### ఛైర్మన్ దినేష్‌ఖారా

**హైదరాబాద్, డిసెంబరు 5, ప్రభాతవార్త:** పర్సనల్ రుణలను మంజూరు చేయడంలో ఎస్‌బిఐ రికార్డు సృష్టించింది. ఈ ఏడాది నవంబరు నెలాఖరు నాటికి 5 లక్షల కోట్ల రూపాయలను అధికమించి పర్సనల్ రుణాలుగా పంపిణీ చేసింది. మొత్తం బ్యాంకింగ్ రంగంలో ఇది ఒక మైలురాయిగా నిలుస్తోందని ఎస్‌బిఐ ఛైర్మన్ దినేష్‌ఖారా సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్‌బిఐ తీసుకున్న కీలక నిర్ణయాలు, వ్యూహాత్మక చర్యలు, డిజిటల్ వినియోగం పెంచడం వంటి కారణాలతో పర్సనల్ రుణాల విభాగంలో ఈ రికార్డు సాధ్యమైందన్నారు. బంగారం, ఆటో, విద్య, పెన్షన్ తదితర వాటికి ఏడాది కాలంలో లక్ష కోట్ల రూపాయల విలువైన రుణాలు ఇచ్చినట్లు వివరించారు. ప్రధానంగా తాము వ్యక్తిగత రుణాల విస్తరణకు వేతన జీవులతో పాటు, మెరుగైన ఆర్థిక ప్రొఫైల్ ఉన్న వారిపై దృష్టిసారించినట్లు వివరించారు. అలాగే గృహ రుణాల విభాగానికి సంబంధించి ఎస్‌బిఐ 7 లక్షల కోట్ల రూపాయలకు చేరుకుందన్నారు. ఇదే 2026-27 ఆర్థిక సంవత్సరం నాటికి 10 లక్షల కోట్ల రూపాయలకు చేరుకుంటుందని అంచనా వేస్తున్నట్లు చెప్పారు.

# సిరిసిల్ల నేతన్నల నైపుణ్యానికి అమెరికా చేనేత నిపుణురాలు అబ్బురం

- చేనేత పరిస్థితులు, నైపుణ్య రంగాలపై క్యారజాఫ్ అధ్యయనం



చీరెలను, చేనేత మగ్గాలను పరిశీలిస్తున్న క్యారజాఫ్

**సిరిసిల్ల బ్యూరో, డిసెంబరు 5, ప్రభాతవార్త:** అమెరికాకు చెందిన చేనేత నైపుణ్య నిపుణురాలు కైరాజాఫ్ సిరిసిల్లలో సోమవారం పర్యటించారు. అమెరికా ప్రభుత్వ పరిశోదన గ్రాండ్‌తో ఆసియా ఖండంలోని వివిధ దేశాల్లో చేనేత పరిస్థితులు నైపుణ్య రంగాలపైన సమగ్రమైన అధ్యయనం చేస్తున్న కైరా తన అధ్యయనంలో బాగంగా సిరిసిల్లలో పర్యటించారు. ఇప్పటికే పలు దేశాల్లో ఉన్న పరిస్థితులపైన అక్కడి చేనేత పరిశ్రమపైన ఆమె ఇతర నేత కార్మిక క్షేత్రాలు సిరిసిల్ల, సిద్దిపేట జనగామ లాంటి ప్రాంతాలలో పర్యటించారు. సిరిసిల్ల పట్టణంలో ఉన్న పలువురు చేనేత కార్మికుల మగ్గాలను వారు నేస్తుననన బట్టలను వారి చేనేత నైపుణ్యాలకు సంబందిచిన అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. చేనేత కళ నుంచి మరమగ్గాలవైపు సిరిసిల్ల నేతన్నలు మళ్ళిన చారిత్రాత్మక క్రమంపై ఆమె వివరాలను అడిగి తెలుసుకున్నారు. వినూత్నమైన చేనేత ఉత్పత్తులతో దేశ వ్యాప్తంగా ప్రచారంలోకి వచ్చిన హరిప్రసాద్‌ను కలిశారు. ఆయన రూపొందించిన వివిధ చేనేత ఉత్పత్తులను ప్రధానంగా అగ్గిపెట్టెలో పట్టేలా నేసిన చీరను చూసి ఆయె అబ్బుర పడ్డారు. ఇంత అద్భుతమైన ప్రతిభ నైపుణ్యం కలిగిన చేనేత కార్మికులను ఇంత వరకు తాను చూడలేదన్నారు. కైరా బృందం వెంట స్థానిక టెక్స్‌టైల్ ఎడి సాగర్‌తో పాటు నేత కార్మిక సంఘాల ప్రతినిధులున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మరమగ్గాలు, జౌళి అభివృద్ధి కార్పొరేషన్ అధ్యక్షులు గూడూరి ప్రవీణ్, సిరిసిల్ల మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళా చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

## బిజెపితో 'ఢీ'

పక్ష,ప్రతిపక్ష నేతలు ఇద్దరు హాజరు కావడ గమనార్హం. బిజెపిపై యుద్ధం కొనసాగిస్తున్న టిఆర్ఎస్ ఈసారి పార్లమెంట్ సమావేశాలను బైకాట్ చేయవచ్చునని ప్రచారం జరిగింది. కానీ ఎంపీల సమావేశంలో సిఎం కెసిఆర్ పార్లమెంట్‌కు హాజరు కావాలని ఎంపీలకు దిశానిర్ధేశం చేశారు. పార్లమెంట్‌లోనే తెలంగాణపై కేంద్రం చూపుతున్న వివక్ష పట్ల పోరాటం చేయాలని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రభుత్వాన్ని కూల్చేస్తానని స్వయంగా ప్రధాని నరేంద్రమోడీ అన్నారని, ఇది ఎంత వరకు సమంజసం? అని సిఎం కెసిఆర్ స్వయంగా ఒకరోజు ముందు మహబూబ్‌నగర్ జిల్లాలో బహిరంగ సభలో తెలిపారు. పశ్చిమ బెంగాల్‌లో మమతా బెనర్జీ ప్రభుత్వాన్ని ఉద్దేశించి ప్రధాని మాట్లాడుతూ 40 మంది ఎమ్మెల్యేలు తమతో టచ్‌లో ఉన్నట్లు చెప్పారని ఈ విధాఆలు ఎటువైపు దారి తీస్తున్నాయని,దేశంలో ఎక్కడో ఓ చోట తిరుగుబాటు రావాలని పేర్కొన్నారు. మా ఎమ్మెల్యేలను చీల్చే ప్రయత్నం చేసిన వారిని జైల్లో పెట్టామని పేర్కొన్నారు. ఎన్నో కలలతో సాధించుకున్న తెలంగాణపై కుట్రలు చేస్తే ప్రజలు ఎలా ఊరుకుంటారని పేర్కొన్నారు. ఒక రాష్ట్రం అభివృద్ధి చెందుతుంటే ఓర్వలేనితనంతో అడ్డంకులు సృష్టిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

## భూగర్భ జలశాఖలోని గెజిటెడ్ పోస్టులకు నేటి నుంచి దరఖాస్తుల స్వీకరణ

హైదరాబాద్, డిసెంబరు 5, ప్రభాతవార్త: రాష్ట్రంలోని భూగర్భ జల శాఖలోని గెజిటెడ్ పోస్టుల కోసం నేటి(మంగళవారం) నుంచి అభ్యర్థుల నుంచి దరఖాస్తులను స్వీకరించనున్నారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తులను ఈ నెల 27 సాయంత్రం 5 గంటల వరకు స్వీకరించనున్నట్టు తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్‌సీ) కార్యదర్శి అనితా రామచంద్రన్ సోమవారం తెలిపారు. భూగర్భ జల శాఖలోని గెజిటెడ్, నాన్ గెజిటెడ్ పోస్టుల భర్తీ కోసం టీఎస్‌పీఎస్‌సీ నవంబర్ 29న రెండు నోటిఫికేషన్లను జారీ చేసిన విషయం తెలిసిందే. 32 గెజిటెడ్ పోస్టులకు సంబంధించి నోటిఫికేషన్ నంబర్ 17/2022ను జారీ చేశారు.

## జర్నలిస్టులకు కులం, మతంతో సంబంధంతో లేకుండా ఆదుకోవాలి

### 'జర్నలిస్టు బంధు' ప్రకటించాలి: మందకృష్ణ మాదిగ

**హైదరాబాద్ (చిక్కడపల్లి), డిసెంబరు 5, ప్రభాతవార్త:** తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పనిచేసి స్వరాష్ట్ర సాధనలో భాగస్వాములైన జర్నలిస్టులకు కులం, మతంతో సంబంధంతో లేకుండా ఆదుకోవాలని, రైతుబంధు, దళితబంధు తరహాలో జర్నలిస్టులకు ప్రత్యేకంగా 'జర్నలిస్టు బంధు' ప్రకటించాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో మహాజన వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ నిర్వహించిన సమావేశంలో మందకృష్ణమాదిగ మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం నుంచి రాష్ట్ర ప్రభుత్వంలో సమాచార శాఖకు ప్రత్యేక మంత్రి, పూర్తిస్థాయి కమిషనర్ లేకపోవడం విచారకరమని అన్నారు. సమాచార శాఖ ముఖ్యమంత్రి వద్ద ఉండడం వల్ల జర్నలిస్టులు, జర్నలిస్టు సంఘాలు తమ సమస్యలను ప్రభుత్వానికి నేరుగా చెప్పుకోవడానికి అవకాశం లేకుండా పోతోందని అన్నారు. సిఎం కెసిఆర్ నాయకత్వంలో జర్నలిస్టు సంఘాలో ప్రతి ఆరు నెలలకు ఒకసారి జర్నలిస్టుల సమస్యలపై సమీక్షా సమావేశం నిర్వహించాలని కోరారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి అండగా ఉంటుందని, నూతనంగా ఏర్పాటైన మహాజన వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ జాతీయ మహాసభలను వచ్చే యేడాది ఫిబ్రవరి 23న హైదరాబాద్‌లో నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఈలోగా అన్ని జిల్లాల్లో, నియోజకవర్గాల్లో, మండల కేంద్రాల్లో నిర్మాణ కమిటీలు ఏర్పాటు చేస్తామని అన్నారు.


తెలంగాణ ప్రభుత్వం
నీటిపారుదల మరియు ఆయకట్టు అభివృద్ధి శాఖ
పర్యవేక్షక ఇంజనీర్ వారి కార్యాలయం,ఇరిగేషన్ సర్కిల్, జగిత్యాల

సవరణ: తేది: 01.12.2022న వార్త మరియు ది సౌత్ ఇండియా టైమ్స్ దినపత్రికలలో ప్రచురించబడిన పనులలోని టెండరు నోటీసు నం.17 నుండి 21/2022-23 తేది: 29.11.2022నకు సవరణ, పని పేరు: FDR-(Emergent Repairs) లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్-ఇరిగేషన్ డివిజన్ నం.4, ధర్మపురి పరిధిలో-(05) పనులు రూ.275.75 లక్షలు తేది: 01.12.2022 మ.3.00 గంటల నుండి తేది: 05.08.2022 మ.3.00 గంటల వరకు ప్రచురించబడిన టెండర్ నోటీసు గడువు తేది: 05.12.2022 మ.3.00 గంటల నుండి తేది: 12.12.2022 మ.3.00 గంటల వరకు పొడిగించబడినది. గమనిక: మిగతా వివరాలకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ tender.telangana.gov.in
సం/- సూపరింటెండింగ్ ఇంజనీర్, I&CADD ఇరిగేషన్ సర్కిల్, జగిత్యాల
DIPR.No.2530-DP/CL/Advt/1/2022-23, తేది: 05.12.2022

తెలంగాణ ప్రభుత్వం
అటవీ శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన

లేఖ నెం.762/2022/D1,తేది: 06.12.2022
2022-23 సంవత్సరంలో జగిత్యాల జిల్లాలో 1) వాచ్ టవర్ నిర్మాణం పని అంచనా విలువ రూ.19,62,000/- 2) రాయికల్ రేంజ్ పరిధిలో వాచ్ టవర్ నిర్మాణం పని అంచనా విలువ రూ. 12 లక్షలు పనుల కొరకు టెండర్లు ఆహ్వానించబడినవి. బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడింగ్: 06.12.2022. టెండర్ ముగింపు చివరి తేది: 16.12.2022. టెక్నికల్ బిడ్ తెరుచు తేది: 16.12.2022 సా.5.30గం. ప్రైస్ బిడ్ తెరుచు తేది: 17.12.2022 మ.3.00గం. వివరములను https://tender.telangana.gov.in. నుండి పొందగలరు.
DFO, Jagtial e-mail ID : dfoljagtial@gmail.com (9440810357/7989917418)
సం/-. చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్, బాసర సర్కిల్, నిర్మల్.
DIPR.No.2537-DP/CL/Advt/1/2022-23 తేది: 05.12.2022

తెలంగాణ ప్రభుత్వం
రోడ్లు మరియు భవనముల శాఖ
టెండరు ప్రకటన

ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్ ఫాం క్రింద 10 జిల్లాలలో 74 పనులకు 2022-23 సంవత్సరానికి ఇంజనీర్-ఇన్-చీఫ్ (R&B) స్టేట్ రోడ్స్ & CRN నిట్ నం. 3215-3/ నాన్ ప్లాన్ 2022-23/DCE(R)/EE-R/DEE-3/AEE-1/2022-23 తేది: 03-12-2022 ప్రకారం ఆన్‌లైన్ టెండర్లు కోరుతున్నారు. తదుపరి వివరాలు https://tender.telangana.gov.in. వద్ద 06-12-2022 తేది నుండి పొందవచ్చును. చివరి తేది: 14-12-2022.
సం/-. ఇంజనీర్-ఇన్-చీఫ్ (R&B), స్టేట్ రోడ్స్ మరియు CRN.
DIPR.No.2542-DP/CL/Advt/1/2022-23 తేది: 05.12.2022


# విద్యుత్‌కు పెరుగుతున్న డిమాండ్

**112.81 బిలియన్ యూనిట్లకు చేరిక**

**పెరిగిన 13.6 శాతం వినియోగం**

**దేశంలోనూ, రాష్ట్రంలోనూ ఇదే పరిస్థితి**

**తెలంగాణలోనూ 10171 మెగావాట్లకు చేరిన విద్యుత్**

**హైదరాబాద్, డిసెంబరు 5, ప్రభాతవార్త:** దేశంలోనూ, రాష్ట్రంలోనూ క్రమేపీ విద్యుత్ వినియోగం పెరుగుతోంది. ప్రస్తుతం రబీ సీజను ప్రారంభం కావడం, ఆర్థిక కార్యకలాపాలు మరింత మెరుగుపడిన నేపథ్యంలో విద్యుత్‌కు డిమాండ్ పెరుగుతోంది. కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ అధికారవర్గాల వివరాల ప్రకారం దేశ వ్యాప్తంగా గత నెలాఖరుకు విద్యుత్ వినియోగం 112.81 బిలియన్ యూనిట్లకు చేరుకుని 13.6 శాతం మేర రెండంకెల వృద్ధి రేటు నమోదైంది. విద్యుత్ వినియోగం ముఖ్యంగా బలమైన ఆర్థిక కార్యకలాపాల పెరుగుదలను చూసిస్తోందని విద్యుత్ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఉత్తర భారత దేశంలో హాటింగ్ ఉపకరణాల వినియోగం, రబీ పంటల సీజన్ ప్రారంభం కావడంతో ఆర్థిక కార్యకలాపాలు మరింత మెరుగుపడటం వల్ల విద్యుత్‌కు రానున్న నెలల్లో మరింత డిమాండ్ పెరుగుతుందని అంచనా వేస్తున్నాయి.

ప్రస్తుత రబీ సీజనులో పంటలకు నీటి పారుదల నిమిత్తం గొట్టపు బావులను నడపడానికి రైతులు విద్యుత్‌ను వినియోగిస్తున్నారు. గత ఏడాది నవంబరు నెలలో దేశ వ్యాప్తంగా 99.32 బిలియన్ యూనిట్ల విద్యుత్ వినియోగం జరగ్గా, ఈ ఏడాది నవంబరు నెలలో అది 112.81 బిలియన్ యూనిట్లకు పెరిగింది. విద్యుత్ వినియోగంలో ఈ పెరుగుదల బలమైన వృద్ధి, స్థిరమైన రికవరీని సూచిస్తుందని విద్యుత్ మంత్రిత్వ శాఖ అధికారులు భావిస్తున్నారు. దేశ వ్యాప్తంగా పారిశ్రామిక, వాణిజ్య కార్యకలాపాలు మరింత మెరుగయ్యే దృష్ట్యా రాబోయే నెలల్లో విద్యుత్ వినియోగంతో పాటు, డిమాండ్ కూడా అధిక వృద్ధిని సాధిస్తుందని అంచనా వేస్తున్నారు. ఇదే సమయంలో వచ్చే వేసవి కాలంలో విద్యుత్ ఉత్పత్తి, డిమాండ్ పట్ల రాష్ట్రాలు అప్రమత్తంగా ఉండాలని సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ హెచ్చరించింది. ఈ మేరకు ఎలక్ట్రిసిటీ అథారిటీ తాజాగా రాష్ట్రాలకు ముందస్తు జాగ్రత్తలు సూచించింది. ఈ ఏడాది ఏప్రిల్‌లో 215 గిగావాట్లు విద్యుత్ వినియోగం జరగ్గా, 2023 ఏప్రిల్ నెలలో విద్యుత్‌కు మరింత డిమాండ్ ఎక్కువగా ఉంటుందని భావిస్తోంది. గత ఏప్రిల్ కన్నా రానున్న ఇదే నెలకు 9 శాతం అధికంగా విద్యుత్‌కు డిమాండ్ పెరిగే అవకాశం ఉన్నట్లు అంచనా వేస్తోంది.

ఈ నేపథ్యంలో వచ్చే ఏప్రిల్ నెలలో దేశ వ్యాప్తంగా 230 గిగావాట్ల నుండి 239 గిగావాట్ల వరకూ విద్యుత్ డిమాండ్ పెరగవచ్చని లెక్క కట్టింది. ఇక తెలంగాణ విషయానికి వస్తే రాష్ట్రంలో విద్యుత్ వినియోగంలో క్రమేపీ పెరుగుదల చోటు చేసుకుంటోంది. రాష్ట్రంలో యాసంగి (రబీ) సీజను ప్రారంభమై వివిధ పంటలకు సంబంధించి నాట్లు, విత్తడం వంటి వ్యవసాయ కార్యకలాపాలు గత పది రోజులుగా ఊపందుకున్నాయి. మరోపక్క పారిశ్రామిక, ఐటీ రంగాలు పూర్తి స్థాయిలో పని చేస్తుండటంతో విద్యుత్ వినియోగంలో పెరుగుదల చోటు చేసుకుంటోంది. గత నెల 15వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా 9149 మెగావాట్ల విద్యుత్ వినియోగం జరగ్గా అది క్రమేపీ పెరుగుతూ వస్తోంది.

21వ తేదీకి 9220 మెగావాట్లు, 25వ తేదీకి 9656 మెగావాట్లు, 30వ తేదీకి 9953 మెగావాట్లు, ఈ నెల 1వ తేదీకి 10041 మెగావాట్లు ఉండగా ఇప్పుడది 10171 మెగావాట్లకు విద్యుత్ వినియోగం పెరిగింది. వచ్చే వేసవి సీజన్‌లో పీక్ డిమాడ్ 17 వేల మెగావాట్లకు చేరుకున్నా విద్యుత్ సరఫరాకు ఎటువంటి ఇబ్బందులూ లేకుండా మందస్తుగా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలంగాణ ట్రాన్స్‌కో వర్గాలు వెల్లడించాయి.

# ఫ్యూచర్ ఆఫ్ యంగ్ ఇండియా అవార్డు అందుకున్న రామ్‌చరణ్



మెగా పవర్‌స్టార్ రామ్‌చరణ్‌ను ఫ్యూచర్ ఆఫ్ యంగ్ ఇండియా అవార్డు వరించింది.. ఈ అవార్డు వేడుకకు హాజరైన వారితో మెగాపవర్‌స్టార్ రామ్‌చరణ్ ముచ్చటించారు. చిరంజీవి బ్లడ్ బ్యాంకు తన తండ్రి మెగాస్టార్ చిరంజీవి బ్రెయిన్ చైల్డ్ అని అన్నారు. చరణ్ మాట్లాడుతూ, ఈ అవార్డును మా నాన్నకు అంకితం చేస్తున్నానని అన్నారు. 2007లో నేను సినిమా పరిశ్రమయలో అడుగుపెట్టి నపుడు మా నాన్న నాతో చెప్పిన మాటలు గుర్తు కొస్తు న్నాయని అన్నారు. దర్శకు లను, నిర్మాతలను గౌరవిం చాలి..అయితే వారికన్నా ముందు మన కోసం పని చేసేవారి బాగోగులు చూసు కోవాలని సూచించారని, ఆ మాటలను శ్రీరామరక్షగా భావిస్తున్నాని అన్నారు. ఎప్పటికీ ఆచరిస్తాను అని అన్నారు.. 1999లో చిరంజీవి బ్లడ్‌బ్యాంకు ఏర్పాటుచేయటానికి గల కారణాన్ని గుర్తుచేసుకున్నా రాయన.. సాంకేతికంగా ఇంత పురోభివృద్ధి చెందినా, వైద్యపరంగా మెరుగైన సదుపాయాలు అందుబాటులో ఉన్నా, దగ్గరవ్యక్తి ఒకరు సరైన సమయంలో రక్తం అందక కన్నుమూయటం చిరంజీవిగారిని కలచివేసిందనానరు. ఆ వేదన నుంచిపుట్టిందే చిరంజీవి బ్లడ్ బ్యాంకు అని అన్నారు. తన అభిమాన గణాన్ని రక్తదానం దిశగా ప్రోత్సహించారని, మెగాస్టార్ రక్తదానం చేసిన వారికి తనతో ఫొటోదిగే అవకాశాన్ని కల్పిస్తూమరింత మందిలో ఉత్సాహం నింపారన్నారు.. దాదాపు 75వేల మంది సినీ కార్మికులకు కోవిడ్ ప్యాండమిక్ సమయంలో చిరంజీవి రామ్‌చరణ్ అందించిన సేవలను నిర్వాహకులు గుర్తుచేసుకున్నారు.. సినిమా ఇండస్ట్రీలోని ప్రతి ఒక్కరి సపోర్ట్ వల్లనే ఇంత సాధ్యమైందని చరణ్ పేర్కొన్నారు. ఇదే సందర్భంలో రామ్‌చరణ్ ఆర్‌ఆర్‌ఆర్ మూవీ గురించి ప్రస్తావించారు. ఆర్‌ఆర్‌ఆర్ అంత పెద్ద సక్సెస్ కావటానికి కారణం మనస్ఫూర్తిగా పనిచేసిన ప్రతి ఒక్కరూ అన్నారు. దంగల్,తారే జమీన్‌ఫర్, త్రిపుల్ ఆర్ లాంటిసినిమాలు మన ఒరిజినల్ అంటెప్ట్ అని, హాలీవుడ్ సినిమాలకు కాపీ కాదని అన్నారు. భారతదేశంలో పుట్టిన ఆర్‌ఆర్‌ఆర్ తరహా కథల కోసం వరల్డ్ మూవీ లవర్స్ వేచిచూస్తున్నారని రామ్‌చరణ్ పేర్కొన్నారు.

## '18 పేజీస్' నుంచి క్రేజీ సాంగ్

వరుస హిట్ సినిమాలను నిర్మిస్తున్న జీఏ2 పిక్చర్స్‌లో రాబోతున్నతదుపరి చిత్రం 18పేజీస్.. నిఖిల్ సిద్ధార్థ్, అనుపమ పరమేశ్వరన్ నటిస్తున్నారు. ఈసినిమాను బన్నీవాసు నిర్మిస్తున్నారు. మెగానిర్మాత అల్లు అరవింద్ సమర్పిస్తున్నారు.. ఇటీవల కార్తికేయ సినిమాతోపాన్‌ఇండియా హిట్ అందుకున్న హీరో నిఖిల్ సిద్ధార్ధ్, అనుపమ జంటగా నటిస్తున్న ఈచిత్రానికి పాన్‌ఇండియా డైరెక్టర్ సుకుమార్ కథను అందించారు.. ఆయన శిష్యుడు కుమారి 21ఎఫ్ చిత్ర దర్శకుడు సూర్యప్రతాప్ పల్నాటి ఈచిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు.. ఇటీవల ఈచిత్రం టీజర్, నన్నయ్య రాసిన అనే పాటకు మంచి స్పందన వచ్చింది. ఈ తరుణంలో 18పేజీస్ చిత్రం నుంచి తమిళస్టార్



హీరో శింబు పాడిన టైం ఇవ్వు పిల్ల కొంచెం ఇవ్వు.. శ్రీమణి రచించిన ఈ పాటను శింబు ఆలపించారు.. నీకు కొంచెమైనా గ్లిటే లేదా.. లాంటి లిరిక్స్ యూత్‌ను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. నన్నయ్యరాసిన లాంటి క్లాస్ మేలొడీ తర్వాత వచ్చిన ఈ క్రేజీ సింగిల్ అంత పెద్ద హిట్ అవుతుందని అని అర్ధమవుతోంది.. మేకర్స్ ఇటీవల టైం ఇవ్వుపిల్ల కొంచెం .అనే పాట హుక్ స్టెప్ ప్రోమోను రిలీజ్ చేశారు. గ్రాండ్ విజువల్స్‌తో యూత్‌కు కనెక్ట్ అయ్యేవిధంగా ఈపాట ఉండబోతోంది.. అలాగే ఈపూర్తిపాటను సోమవారం విడుదల చేశారు. ఇదివరకే ఎన్టీఆర్ బాద్‌షాకు డైమండ్ గర్ల్, మంచు మనోజస్ పోటుగాడికి బుజ్జి పిల్ల.. , రామ్‌పోతినేని వారియర్‌కు బుల్లెట్ సాంగ్‌ను పాడిన శింబు ఇపుడు నిఖిల్ నటిస్తున్న ఈచిత్రానికి టైం ఇవ్వు పిల్ల.. అనే పాటను పాడారు. .వాటి మాదిరిగానే ఈ పాటకూడ పెద్దహిట్ అవ్వబోతోదని అర్ధమవుతోంది.. మంచి అంచనాలను నెలకొల్పిన ఈ చిత్రాన్ని క్రిస్మస్‌కానుకగా డిసెంబర్ 23న రిలీజ్ చేస్తున్నట్టు మేకర్స్ ప్రకటించిన సంగతి తెలిసిందే.

# అందిరికీ నచ్చుతుందని భావిస్తున్నా

నాగార్జున సాగర్ ఏరియాలోజరిగిన నిజఘటనల ఆధారంగా వీకెండ్ పార్టీ అనే చిత్రం రాబోతోంది.. వీకెండ్ పార్టీ నవలను అమరుడు డాక్టర్ బోయ జంగయ్యరచించారు. బోయ జంగయ్య కుమారుడు బోయ చేతన్‌బాబు ఈచిత్రాన్నినిర్మిస్తున్నారు. అమరేందర్ దర్శకత్వం

## 'వీకెండ్ పార్టీ' ఆడియో వేడుకలో చంద్రబోస్



వహిస్తునానరు. ఈచిత్రంలో ప్రధాన పాత్రగా బాహుబలి ప్రభాకర్, అక్షిత్ అంగీరస, రమ్య రాజ్, రమ్యనాని, సిరి, ప్రియా ,గుంటూరు విజయ్, గీతాసింగ్, డిడి ఎనివాస్, కిట్టయ్య హరిశ్చంద్ర, శరత్‌కుమార్, నిట్టల, జయనాయుడు, రమణిసిద్ధ, శ్రీమణి, లలితారాజు, ప్రధానపాత్రలో నటించారు.. వెంకట్ వేముల ఎడిటర్‌గా పనిచేస్తున్నారు.. ఈమూవీ ఆడియో ఆవిష్కరణ సోమవారం ఫిల్మ్‌ఛాంబర్‌లో జరిగింది.. సుచిత్రచంద్రబస్, చంద్రబోస్, కాసర్ల శ్యాం, ప్రముఖ జర్నలిస్టులు వినాయకరావు, ప్రభు, సంతోషం సురేష్ కొండేటి ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. పాటల రచయిత చంద్రబోస్ మాట్లాడుతూ, నా స్ఫూర్తితో వచ్చిన సదా చంద్ర పాటలు రాయటానికి వచ్చి సంగీతం కూడ అందించారని అన్నారు. కాసర్ల శ్యామ్ సోదరుడి వంటివాడని, అమర్ చేతన్ ఇలా అందరూ నాకు ఆప్తులే అన్నారు. పల్లెటూరి గురించి రాసిన పాట ప్రేక్షకులందరికీ నచ్చుతుందని ఆశిస్తున్నానని అన్నారు. నా శ్రీమతి సుచిత్ర ఈ పాటలకు కొరియోగ్రఫీ చేశారని, సినిమా అందరికీ నచ్చుతుందని భావిస్తున్నానని అన్నారు.. కార్యక్రమంలో సుచిత్రా చంద్రబోస్, కాసర్ల శ్యామ్, సంగీత దర్శకుడు సదా చంద్ర, డైరెక్టర్ అమరేందర్, నిర్మాత చేతన్, సురేష్ కొండేటి,సీనియర్ జర్నలిస్టు వినాయకరావు తదితరులు మాట్లాడారు.

# కల్యాణ వైభోగమే!



బబ్లీ బ్యూటీ హన్సికా మొట్వాని, తన బిజినెస్ పార్టనర్, తన చిరకాల ప్రియుడు సోహైల్ కథూరియాను వివాహం చేసుకున్నారు.. ఆదివారం రారతి వీరి వివాహ వేడుక ఘనంగా జరిగింది. జైపూర్‌లోని చారిత్రక ముండోతా కోట వీరి పెళ్లికి వేదికైంది.. కుటుంబ సభ్యులు,



సన్నిహితులు, స్నేహితుల సమక్షంలోఈ జంట ఒకటైంది.. హన్సికా మోట్వాని,సోహైల్ కథూరియా పెళ్లి ఫొటోలు ఇపుడు సోషల్ మీడియాలోవైరల్ అవుతున్నాయి.. హల్దీ, మెహందీ, సంగీత్ వేడుకలకు సంబంధించిన ఫొటోలు ప్రస్తుతం నెటిజన్లను ఆకట్టుకుంటున్నాయి.. ఈ పెళ్లిఫొటోల్లో హన్సిక చాలా అందంగా కన్పిస్తున్నారు.

# నేహాశెట్టి బర్త్‌డే స్పెషల్

## 'బెదురులంక 2012' పోస్టర్ రిలీజ్



కార్తికేయ గుమ్మకొండ హీరోగా నటిస్తున్న చిత్రం 'బెదురులంక 2012' క్లాక్స్ దర్శకత్వం వహిస్తున్నారు. లౌక్య ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకాలపై ప్రొడక్షన్ నెంబర్ 3గా రవీంద్ర బెనర్జీ ముప్పానేని నిర్మిస్తు న్నారు. ఈచిత్రానికి సి.యువరాజ్ చిత్ర సమర్పకులు. ఈచిత్రంలో కార్తికేయ సరసన డిజె టిల్లు ఫేమ్‌నేహాశెట్టి హీరోయిన్‌గా నటిస్తు న్నారు.. కాగా సోమవారం ఆమె పుట్టినరోజు సందర్భంగా ఈ సంద ర్భంగా సినిమాలో ఫస్ట్‌లుక్ విడు దల చేశారు. బెదురులంక 2012లో చిత్ర పాత్రలో నేహావెట్టి కన్పించ నున్నట్టు యూనిట్ పేర్కొంది.. పెర్ఫామెన్స్‌కు స్కోప్ ఉన్న పాత్ర ఆమెచేస్తున్నారని తెలియజేసింది.. దర్శకుడు క్లాక్స్ మాట్లాడుతూ, సంప్రదాయబద్దంగా కన్పించే మోడ్రన్ అమ్మాయి చిత్ర.. పైకిత బార్బ్ బొమ్మలా కన్పింస్తుందని కానీ, లోపల ఆర్డ్‌ఎక్స్ బాంబ్ లాంటి మనస్తత్వం ఆమెది. అందంగా కన్పిస్తూ అభినయంతో నేహాశెట్టి ఆకట్టుకుంటారు.. కార్తికేయ, నేహ కాంబినేషన్. వాళ్లిదరి సీన్స్ అందరినీ ఆకట్టుకుంటాయి. డ్రామెడీ జానర్ చిత్రమిది.. ఒక ఊరు నేపథ్యంలో వినోదం.. మానవ భావోద్వేగాలతో కూడిన కథతో సినిమా రూపొందిస్తున్నామని అన్నారు.. చిత్ర నిర్మాత బెన్నీ ముప్పానేని మాట్లాడుతూ, మా హీరోయిన్‌నేహాశెట్టి గారికి పుట్టినరోజు శుభాకాంక్షలు.. సినిమాలో ఆమె రోల్‌చాలా బావుంటుంది.. కార్తికేయ, నేహాశెట్టి కాంబినేషన్ చాలా కలరఫుల్‌గా ఉంటుందన్నారు.. వినోదాత్మక చిత్రమన్నారు. చిత్రీకరణ దాదాపు పూర్తి కావొచ్చిందన్నారు. త్వరలో సినిమా కంప్లీట్ అవుతుందని అన్నారు. పోస్ట్‌ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు. కొత్త ఏడాదిలో చిత్రాన్ని విడుదల చేస్తున్నామని తెలిపారు.. థియేటర్లలో ప్రేక్షకులు కొత్త సినిమా చూస్తారని, డ్రామా, కామెడీ, యాక్షన్, ఎమోషన్స్ సినిమాలో మెయిన్ హైలెట్స్ అవుతా యన్నారు. కార్తికేయ, నేహాశెట్టి జంటగా నటిస్తున్న ఈసినిమాలో అజయ్ ఘోష్, రాజ్‌కుమార్ కసిరెడ్డి, శ్రీకాంత్ అయ్యంగార్, ఆటోరామ్ ప్రసాద్, గోపరాజు రమణ, ఎల్బీ శ్రీరామ్, సత్య, సురభి ప్రభావతి , కిట్టయ్య, అనితానాద్, దివ్య నార్ని తదితరులు నటిస్తున్నారు.

# పనిని ఎంజాయ్ చేయటమే నాకు తెలుసు..



మాస్ మహారాజా రవితేజ, కమర్షియల్ మేకర్ త్రినాధరరావు నక్కిన మాస్‌అండ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ ధమాకా.. రవితేజ సరసన టాలీవుడ్ ఫేవరేట్ హీరోయిన్ శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తున్న ఈచిత్రాన్ని టిజి విశ్వప్రసాద్ భారీగా

**ధమాకాలో వింటేజ్ రవితేజను చూస్తారు**
**-'ధమాకా' సంగీత దర్శకుడు భీమ్స్ సిసిరోలియో**

నిర్మిస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ,అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ పతాకాలపై రూపొందుతున్న ఈచిత్రానికి వివేక్ కూచిబొట్ల సహనిర్మాత. ఇప్పటికే విడుదలైన ధమాకా పాటలు, టీజర్ అద్భుతమైన స్పందనతో సినిమాపై భారీ అంచనాలు పెంచేశాయి.. డిసెంబర్ 23న ధమాకా ప్రపంచ వ్యాప్తంగా విడుదల అవుతున్న సందర్భంగా చిత్ర సంగీత దర్శకుడు బీమ్స్ సిసిరోలియో మీడియాతో చిత్ర విశేషాలను తెలిపారు..

**ధమాకా మ్యూజిక్ ఇంపాక్ట్ ఎలా ఉంటుంది?**

ధమాకా నుంచి విడుదలైన ప్రతి పాటకు అద్భుతమైన స్పందన వచ్చింది. ప్రతి పాట మిలియన్స్ కొలదీ వ్యూస్‌ను సాధించాయి.. ఆడియెన్స్ స్పందన చూస్తుంటే ధమాకాకి కచ్చితంగా రీసౌండ్ వస్తుందనే నమ్మకం ఉంది.

**రవితేజతో బెంగాల్ టైగర్ చేశారు.. అది బ్లాక్‌బస్టర్ అయ్యింది.. ఇపుడు రెండో సినిమా విషయంలో ఒత్తిడి ఫీలయ్యారా?**

ఒత్తిడి లేదండీ..పనిని ఎంజాయ్ చేయటమే నాకు తెలుసు.. రవితేజగారు నాకు రెండో సారి అవకాశం ఇవ్వటం చాలా హ్యాపీగాఉంది.. రవితేజగారు నాకు గొప్ప నమ్మకాన్ని ఇచ్చారు.. వందేళ్ల తర్వాత కూడ దీన్ని మర్చిపోను.. బెంగాల్ టైగర్‌కు మించి ఆల్బమ్ ధమాకా.

**రవితేజ మాస్ మహారాజా కదా.. ఆయనకి మ్యూజిక్ ఇచ్చినపుడు ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటారు?**

రవితేజగారి కోసం సెపరేట్ పాటలుచేయాల్సిన అవసరం లేదు. ఆయన్నిచూస్తే చాలుపాటలు పుడతాయి.. అది పొగడ్త కోసం చెప్పే మాట కాదు.. ఆయన్నిచూసుకుంటూ వచ్చిన విధానం ఆయన ఎదిగొచ్చిన నేపథ్యం చూస్తే మనకి అర్ధమవుతుంది. ఆయన మన ఇంట్లో మనిషిలా ఉంటారు. మన ఇంట్లో ఉన్న వ్యక్తి హీరో అయితే ఎలా ఫీలవుతామో ఆయన్ని చూస్తే అదేఫీలింగ్ వస్తుంది.. రవితేజగారి కటౌట్ చూసినా పాటలు పుడతాయి.. పాటలే కాదు.. ఆయన్ని చూస్తే ప్రేమ భక్తి పుడతాయి... నాకు చాలా ధైర్యాన్ని ఇచ్చారు ఆయన.. నిజానికి పాటలు చేశానని చెప్పటం కంటే ఈసినిమాకు రవితేజ గారి పూజ చేశానేమో అన్పిస్తుంది. రవితేజ లాంటి స్టార్ ఉండటం మన అదృష్టం.

**ధమాకా కథ పరంగా మీకు నచ్చిన అంశాలు?**

ఈచిత్రంలో ఊహించని మలుపులతో సాగే కథనం ఉంటుంది.. దర్శకుడు త్రినాధరావు నక్కిన సినిమాలు మనం చూశాం.. ఆయన మీద మనకి ఒక విశ్వాసం ఉంది.. ఆ విశ్వాసాన్ని నిలబెట్టే చిత్రమిది..

**ఇందులో క్లాస్ మాస్ రెండు పాత్రలు కాబట్టి ఆల్బమ్‌ను కూడ అలా డిజైన్ చేసుకున్నారా;? రవితేజతో ఒక పాటకు హమ్ చేయించినట్టు ఉన్నారు?**

అవును. రెండు పాత్రలకు తగ్గట్టు పాటలు డిజైన్ చేశాం.. కిక్ సినిమాలో ఒరేయ్‌అజామూ.. లగెత్తరో.. అని రవితేజగారు చెప్పిన డైలాగ్ చాలా పాపులర్ . ధమాకాలో పాటలు చేస్తున్న పుడు పాట చివరలో ఏదో ఒక మెరుపు ఉండాలన్పించింది..పాటలోచివర్లో ఓ సిసిరోలియో ఏరా అపుడే అపేశావ్ ఇంకోసారి దరువేసుకో.. అనే డైలాగ్‌ను మొదట డైరెక్టర్‌గారితో ఆన్పిం చాను.. ఇది రవితేజగారితో అన్పించాలి..ఆయన్ని ఏదో రకంగా ఒప్పించాం.. ఆయన అంత బిజీషెడ్యూల్‌లోకూడ స్టూడియోకి వచ్చి అది పాడారు..

**కొత్తగా చేయబోతున్న సినిమాలు?**

కెరీర్‌లోకొంత గ్యాప్ వచ్చిన మాట వాస్తవమే.. అయితే ఈ గ్యాప్‌ను ఫుల్‌ఫిల్ చేసే విధంగా ఒక పదిహేను సినిమాలు చేస్తున్నాను.. ధమాకా 23న వస్తోంది.. వచ్చే ఏడాది ఏప్రిల్ లోగా మరోపది సినిమాలువస్తాయి.


# నయనతార హారర్ థ్రిల్లర్ 'కనెక్ట్'

నయనతార నాయికగా నటించిన హారర్ థ్రిల్లర్ కనెక్ట్ సినిమాను యూవీ క్రియేషన్స్ తెలుగు ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తోంది.. ఈచిత్రాన్ని రౌడీ పిక్చర్స్ పతాకంపై విఘ్నేష్ శివన్ నిర్మించారు. దర్శకుడు అశ్విన్ శరవణన్ ఈచిత్రాన్నిరూపొందించారు. .హారర్‌థ్రిల్లర్ మూవీస్ రూపొందించటంలో దర్శకుడు అశ్విన్ శరవణన్ స్పెషలిస్టు.. నయనతార నాయికగా ఆయన రూపొందించిన మయూరి సినిమా తెలుగులో విజయం సాధించింది.. అలాగే తాప్సీ నాయకగా శరవణన్ తెర



కెక్కించిన గేమ్ ఓవర్ కూడ సూపర్‌హిట్‌అయ్యింది... కనెక్ట్ చిత్రాన్ని కూడ ఆయన ఇంతే ఆసక్తి కల్గించేలా రూపొందించినట్టు తెలుస్తోంది.. ఇటీవల నయనతార పుట్టినరోజు సందర్భంగా విడుదల చేసిన కనెక్ట్ టజీర్‌కు మంచి స్పందన వచ్చింది. ఈచిత్రానిన ఈనెల22న తెలుగులో గ్రాండ్‌గా విడుదల చేయనున్నారు. ఈమేరకు యూవీ క్రియేషన్స్ సన్నాహలు చేస్తోంది.. ఈసినిమా నుంచి ఇప్పటి వరకు రిలీజ్ చేసిన టీజర్, పోస్టర్లు మూవీ చూడాలనే ఆసక్తిని కల్గిస్తున్నాయి.. అనుపమ్ ఖేర్‌తోపాటు సత్యరాజ్, వినయ్ రాయ్, హనియ, నఫీస కీలకపాత్రల్లో నటిస్తున్నారు. పృధ్వీ చంద్రశేఖర్ సంగీతం అందిస్తున్నారు.

## తేజ, ఆనంది ఆర్ట్స్ క్రియేషన్స్ 'అహింస'



వెండితెరపై వైవిధ్యమైన ప్రేమ కథలను ఆవిష్కరించి ఘన విజయాలను సాధించిన క్రియేటివ్ జీనియస్ తేజ, అభిరామ్ అరంగేట్రం చేస్తున్న యూత్‌ఫుల్, యాక్షన్ ఎంటర్ టైనర్ అహింస. ఈచిత్రం త్వరలో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఆనంది ఆర్ట్స్ క్రియేషన్ బ్యానర్‌పై పి.కిరణ్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన అహింస ఫస్ట్‌లుక్, టీజర్‌కు మంచి స్పందన వచ్చింది. అలాగేఆర్పీ పట్నాయక్ సంగీతం అందిస్తున్న ఈచిత్రంలోని నీతోనే నీతోనే.. కమ్మ గుంటదే.. పాటలు చార్ట్ బస్టర్స్‌గా నిలి చాయి.. తాజాగా త్వరలోనే ఈసినిమాను విడు దల చేస్తు న్నట్టు తెలుపుతూ రెండు కొత్తపోస్టర్లను విడుదల చేశారు.. అభిరామ్ యాక్షన్ ఇంటెన్స్ లుక్‌లో కన్పిస్తున్న ఈ పోస్టర్లు అందరినీ ఆకట్టుకుంటున్నాయి. ప్రస్తుతం ఈచిత్రం పోస్ట్‌ప్రొడక్షన్ పనులు చివరి దశకు చేరుకున్నాయి. ఈచిత్రం త్వరలోనే థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది.



## సోషల్ మీడియాలో తెగ వైరల్!

'కంచె' భామ ప్రగ్యా జైస్వాల్ అందరికీ సుపరిచితమే.. ఈ భామ తొలి సినిమా తోనే అందరి దృష్టిని ఆకర్షించింది.. హీరోయిన్‌గా మంచి విజయాలను సొంతం చేసుకుంది.. టాలీవుడ్‌లో టాప్ హీరోయిన్‌గా పేరు దక్కించుకుంది కూడ.. ఇదిలా ఉండగా అందాల విందు విషయంలో ఈ ముద్దుగుమ్మ బాలీవుడ్, సౌత్‌స్టార్ హీరోయిన్స్‌తో ఒకింత పోటీ పడుతూనే ఉంది.. తాజాగా ఈ భామ తన అందచందాలతో కుర్రకారు బాప్‌రే అనుకునేలాచేసింది.. తాజాగా ఈ ఫొటోలు సోషల్ మీడియాతో వైరల్ అవుతున్నాయి..

## మీసాల రాజు మీసాలు ఎవరు తీశారు?

జాలరిపేట అనే మత్స్యకారుల కాలనీకి కొత్తగా వచ్చిన పోలీసు మీసాల రాజు మీసాలు ఎవరు తీసేశారనేది ఆసక్తికరం.. ఓ డ్రైవర్, అహంకారంతో కూడిన బాగా డబ్బున్న అతని యజమాని, వైజాగ్‌లో శక్తివంతమైన పోలీసు, ఈ ముగ్గురి పాత్రల చుట్టూ కథ తిరుగుతుంది.. మంచి కంటెంట్‌తో వస్తున్న చిత్రమిది.. కోటి పాత్రలో ఆనంద్ రవి, కరుణగా హరీష్ ఉత్తమన్, మీసాల



రాజుపాత్రలో శత్రు, మీనాక్షిగా కిశోరీ దత్రక్, దేవుడు పాత్రలో రాజా రవీంద్ర, సిఐ కృష్ణపాత్రలో గిరిధర్, ముత్యంగా జబర్దస్త్ ఇమ్మాన్యుయేల్, సుజాతగా ఇందు కుసుమ, వీరభద్రమ్ పాత్రలో ప్రసన్నకుమార్, కరుణ అసిస్టెంట్ పాత్రలో ఆర్కేనాయుడు ప్రధానపాత్రల్లో నటిస్తున్నారు.. ఈ చిత్రానికి నాయుడు సురేంద్రకుమార్ పీఆర్వోగా వ్యవహరిస్తున్నారు.. ఫుల్‌బాటిల్ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై మ్యాంగో మీడియా సమర్పణలో రాబోతోంది.. ఈచిత్రానికి ఆనంద్ రవి కథ, స్క్రీన్‌ప్లే అందిస్తుండగా, శ్రీపతి కర్రి దర్శకత్వం వహిస్తున్నారు. పెళ్లకూరు సమన్యరెడ్డి నిర్మాతగా ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.

కట్‌లెట్ కావాలా? వడలు చేయాలా? పాయసం.. ఏం చేయాలన్నా అవి లేవు.. ఇవి లేవు అని సాకులు వెతకాల్సిన పనిలేదు. ఇంట్లో కాసిని అటుకులు ఉంటే చాలు. ఇన్‌స్టెంట్‌గా ఏ రుచులైనా సొంతం చేసుకోవచ్చు. ఆరోగ్యానికి ఆరోగ్యం.. రుచికి రుచి .



# అటుకుల రుచులు

**కట్‌లెట్..**

**కావాల్సినవి :** అటుకులు-కప్పు, ఉడికించిన బంగాళాదుంపలు-అరకప్పు, సన్నగా తరిగిన వెల్లుల్లి పలుకులు అరచెంచా, ఉల్లిపాయముక్కలు-నాలుగు చెంచాలు, కొత్తిమీర తురుము-రెండు చెంచాలు, కార్న్‌ఫ్లోర్-రెండు చెంచాలు, పచ్చిమిర్చి ముక్కలు-అరచెంచా కారం-పావుచెంచా, తరంమసాలా - పావుచెంచా, జీలకర్రపొడి-పావుచెంచా, ఉప్పు-తగినంత, ఆమ్‌చూర్‌పొడి-పావుచెంచా, నూనె-తగినంత.



**తయారీ:** రెండు చెంచాల అటుకులు తీసి పక్కన పెట్టుకొని తక్కినవాటిని నీళ్లుపోసి శుభ్రం చేసుకోవాలి. నీళ్ల వార్చేసి వాటిల్లో ఉడికించిన బంగాళాదుంప ముక్కలు, వెల్లుల్లి పలుకులు, ఉల్లి పాయముక్కలు, కొత్తిమీర, పచ్చిమిర్చి వేసి కలపాలి. ఇప్పుడు కారం, గరంమసాలా, జీలకర్రపొడి, ఆమ్‌చూర్‌పొడి, ఉప్పు వేసికలుపుకోవాలి. చివరిగా మొక్కజొన్న పిండి కూడా వేసుకొని బాగా కలిపి.. పిండిని చిన్న ముద్దలుగా చేసుకొని కట్‌లెట్ మాదిరిగా ఒత్తుకోవాలి. ముందు పక్కన పెట్టుకొన్న అటుకుల్ని మిక్సీలో బరకగా ఆడించుకోవాలి. ఈ పొడిని కట్‌లెట్లకి పైపైన అద్దుకోఆలి. ఇప్పుడొక పాన్‌లో కొద్దిగా నూనె తీసుకుని ఈ కట్‌లెట్లని రెండువైపులా ఎర్రని రంగులోకి వచే ్చంతవరకూ వేయించుకోవాలి. టొమాటో సాస్‌తో తింటే. కరకరలాడుతూ భలే రుచిగా ఉంటాయి.

**ఎర్ర అటుకుల ఉప్మా:** **కావాల్సినవి :** ఎ ర్ర అటుకులు-కప్పు, ఉల్లిపాయ-ఒకటి, క్యారెట్ తురుము-మూడు చెంచాలు, పచ్చిమిర్చి- నాలుగు, నూనె-రెండు చెంచాలు, ఉప్పు-తగినంత, అల్లం తురుము-అరచెంచా.

**తాలింపుకోసం :** నూనె-చెంచా, ఆవాలు-అరచెంచా, మినపప్పు-చెంచా, సెనగపప్పు-రెండు చెంచాలు, కరివేపాకు-ఒక రెబ్బ.



**తయారీ :** ఎర్ర అటుకుల్ని నీళ్ల పోసి శుభ్రం చేసి.. ఓ పావుగంటపాటు పక్కన పెట్టేయాలి. ఈ లోపు స్టౌ వెలిగించి కడాయి పెట్టుకుని నూనె పోసి వేడెక్కాడ ఆవాలు, మినపప్పు, సెనగపప్పు, కరివేపాకు వేసి వేయించు కోవాలి. ఇందులో తడిపి పెట్టుకున్న ఎర్ర అటుకులు వేసి కలుపుకోవాలి. మూతపెట్టి రెండు నిమిషాలు ఉడికించుకుని దింపేయడమే చివరిగా అవసరం అయితే కాస్తంత నూనె వేసుకుంటే ఎర్ర అటుకుల ఉప్మా సిద్ధం.

**పాయసం...** **కావాల్సినవి :** నెయ్యి-రెండు చెంచాలు, జీడిపప్పులు-ఎనిమిది, ఎండు ద్రాక్షలు-పది, అటుకులు-అరకప్పు, పాలు-రెండు కప్పులు, బెల్లం-అరకప్పు, నీళ్లు-మూడు చెంచాలు, పచ్చ యాలకులు-మూడు. అదనంగా రెండు చెంచాల అటుకులు, రెండు చెంచాల కొబ్బరిపొడి లేదా ఐదు జీడిపప్పులు తీసుకోవాలి.

**తయారీ :** ఒక పాత్రలో బెల్లాన్ని మూడు చెంచాల నీళ్లను వేసి కరిగించుకుని బుడగలు వస్తున్నప్పుడు స్టౌ కట్టేసి పక్కన పెట్టుకోవాలి. బెల్లం కరిగితే చాలు.. తీగ పాకం రావాల్సిన అవసరం లేదు. అదనంగా తీసుకున్న జీడిపప్పులు, అటుకుల్ని మిక్సీలో మెత్తగా పొడి చేసుకోవాలి. ఇప్పుడు స్టౌ వెలిగించి ఒక పాన్ తీసుకుని అందులో నెయ్యి వేసి వేడిచేసుకోవాలి. జీడిపప్పులు, ఎండుద్రాక్షల్ని నేతిలో వేయించుకుని పక్కన పెట్టుకోవాలి. ఆ నేతిలోనే అటుకులు వేసి దోరగా వేయించుకోవాలి. ఇందులో మిక్సీ పట్టిన అటుకులు పొడిని కూడా వేసుకుని మంచి వాసన వచే ్చంతవరకూ రెండు నిమిషాల పాటు వేయించుకోవాలి. ఇందులో పాలు పోసుకుని అటుకులు మెత్తబడేంతవరకూ ఉడికించుకోవాలి. అలాగే పాలు అడుగంటకుండా చూసుకుని, యాలకులు వేసుకోవాలి. అప్పుడు కరిగించిన బెల్లాన్ని వడకట్టి పెట్టుకుని ఆ మిశ్రమాన్ని పాలకు కలుపుకోవాలి. చివరిగా జీడిపప్పులు ఎండు ద్రాక్షలు వేసుకుంటే సరిపోతుంది.

**ఇన్‌స్టెంట్ దోసె....** **కావాల్సినవి :** అటుకులు-కప్పు, బొంబాయి రవ్వ-అరకప్పు, పెరుగు-పావుకప్పు, వంటసోడా-చిటికెడు, ఉప్పు-తగినంత, నూనె-తగినంత.

**తయారీ :** ఒక పాత్రలో అటుకులు, బొంబాయి



రవ్వ కలిపి నానబెట్టుకోవాలి. బొంబాయి రవ్వని వేయించుకోవాల్సిన అవసరంలేదు. ఓ పావుగంటపాటు నానిన తర్వాత.. వాటిని చేత్తో మెదుపుకొని మిక్సీలో మెత్తగా గ్రైండ్ చేసుకోవాలి. ఆ తర్వాత ఈ మిశ్రమానికి పెరుగు కలుపుకోవాలి. దీనిలో వంటసోడా వేసి ఓ పదినిమిషాలు పాటు ఉంచితే దోసెలు వేసుకోవడానికి పిండి సిద్ధమైనట్టే, అయితే పెనంపై వేసిన తర్వాత దోసెల పిండిలా ఎక్కువ స్ప్రెడ్ చేయకుండా ఉంటే బాగా వస్తాయి. ❑

# దేశ ప్రధానిని కలిసే స్థాయికి..

ఆవిడ ఒకప్పుడు సాధారణ గృహిణి. ఏదైనా చేయాలన్న తపన, ఓ సృజనాత్మక ఆలోచన, ఓ సదాశయం.. ఆమెను వ్యాపారవేత్తను చేశాయి. ఎంతో మందికి ఉపాధి కల్పించడమే కాదు. దేశ ప్రధానిని కూడా కలిసే స్థాయికి ఎదిగారావిడ.. ఇదంతా తనకెంతో ఇష్టమైన పనస వల్లే అంటున్న జెయిమీ సాజీ స్ఫూర్తి గూర్చి తెలుసుకుందాం..



జెయిమీకి చిన్నప్పటి నుంచి పనస కాయలంటే ఇష్టం. వీళ్లది కేరళలోని వయనాడు. అక్కడ వేసవి వచ్చిందంటే చాలు పనసకాయల దిగుబడి ఎక్కువ. ఆ తర్వాత ఎక్కడ చూసినా వాటి గింజలే కనిపించేవి. జెయిమీ పనస గింజలతో రకరకాల వంటకాలు చేసేవారు. వాటి రుచికి అంతా ఫిదా అయ్యేవారు. ఈ గింజల్ని వృథా కాకుండా చేయాలన్న ఆలోచననే తనను వ్యాపారవేత్తగా మార్చింది.

**నేలపాలు కాకూడదని..** 'ఎమ్మే చదివినా ఉద్యోగం చేయాలనుకోలేదు. పిల్లల పెంపకంలో బిజీగా ఉండేదాన్ని. వాళ్లు పెద్దవాళ్లై స్థిరపడ్డాక ఏదైనా చేయాలనిపించింది. ఓసారి ప్రభుత్వం శిక్షణా తరగతులు నిర్వహిస్తుంటే వెళ్లా. అక్కడ పనసగింజల వల్ల ఆరోగ్య ప్రయోజనాల్ని తెలుసుకున్నా. వీటిలో యాంటీ ఆక్సిడెంట్స్, ప్రొటీన్లు, ఏ విటమిన్, ఐరన్ వంటి పోషకాలుంటాయి. ఇవి రక్తహీనతను దూరం చేస్తాయి. చర్మం అనారోగ్యాలకు, శిరోజాల సమస్యలకూ పరిష్కారాన్నిస్తాయి. గింజల్ని పారేయడం వల్ల ఈ పోషకాలన్నీ నేలపాలవు తున్నాయని ఉసూరుమని అనిపించేది. వీటి రుచిని అందరికీ చూపించాలని 'జాక్ ఫ్రెష్' బ్రాండ్‌ను ప్రారంభించా' అని వివరించారు జెయిమీ.

**ఉత్పత్తులు..** ఆవిడ మొదలుపెట్టిన జాక్ ఫ్రెష్ బ్రాండ్ ఏడాది తిరిగే సరికి 'హోలీక్రాస్ ఇండస్ట్రీస్'గా ఎదిగింది. పనస గింజలతో కాఫీపొడి, ఇన్‌స్టెంట్ పాయసం, దోశమిక్స్, ఇడియాప్పం మిక్స్, స్టీం కేక్ మిక్స్.. ఇంకా 15 రకాల ఉత్పత్తులు చేస్తున్నారు. 'ఈ గింజల రుచి అందరికీ నచ్చుతుంది. కానీ వీటిని శుభ్రపరిచి, పొడి చేసి వంటకాలు చేయాలంటే కుదరకపోవచ్చు. అదే మా ఉత్పత్తులతో అయితే ఏవైనా క్షణాల్లో చేసుకోవచ్చు. సీజన్‌లో పనసపండుతో జామ్, ఆరబెట్టి చేసే పనస చిప్స్, హెల్త్‌డ్రింక్ మిక్స్ వంటివీ చేస్తున్నాం. ఈ ఉత్పత్తులన్నీ కనీసం ఓ ఏడాది నిల్వ ఉంటాయి. సామాజిక మాధ్యమాల ద్వారా మార్కెటింగ్ చేశాం. మాకు ఇప్పుడు దేశవ్యాప్తంగా వినియోగదారులున్నారు. ఏటా 50 టన్నులకుపైగా పనస గింజలతో ఉత్పత్తులు చేస్తున్నాం. 100కిపైగా రైతులు మాకు పనస గింజలు విక్రయిస్తూ ఆదాయాన్ని పొందుతున్నారు. 20మందికి పైగా మహిళలు మావద్ద ఉపాధి పొందుతున్నారు' అంటోన్న జెయిమీ గత నెలలో ప్రధాని మోదీని కూడా కలిశారు. త్రిశూర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమానికి ఎంపికయ్యారామె. దీనిద్వారా రూ.25 లక్షల నిధులనూ అందుకున్నారు. అంతేకాదు. ప్రధానిని కలుసుకోవడానిక ఇఎంపికైన అయిదుగురిలో ఒకరిగా నిలిచారు. దేశవిదేశాల్లో తన ఉత్పత్తులను విస్తరించడమే లక్ష్యమంటున్న జెయిమీ ప్రస్థానం స్ఫూర్తిదాయకం కదూ. ❑



# క్షమించడం నేర్పించండి !

తన పిల్లల జీవితం ఆడుతూ పాడుతూ సాగిపోవాలని ప్రతి తల్లీ కోరుకుంటుంది. ఒత్తిడి ఎరుగని అలాంటి జీవితాన్ని ఇవ్వాలనుకుంటే క్షమించడం నేర్పమంటున్నారు నిపుణులు.

◗ మీకిద్దరు పిల్లలున్నారు. చిన్నోడి బొమ్మ పెద్దోడు తీసుకున్నాడు. చిన్నవాడు ఏడ్చి గోల చేసినా ఇవ్వలేదు. మీరు బుజ్జగించో, బెదిరించో తిరిగి ఇప్పించారు. సారీ కూడా చెప్పించారు. అది అంతటితో ముగిస్తే సరే! కానీ అసలెందుకు తీసుకున్నావని గొడవ పెట్టుకుంటే తనని ఏడ్పిస్తున్నాడని చిన్నవాడు పెద్దవాడిపై ద్వేషం పెంచుకుంటే? ఇద్దరి మధ్యా సఖ్యత ఎప్పటికీ సాధ్యం కాదు. పైగా కోపం పిల్లల్లో మానసిక ఒత్తిడికీ కారణం అవుతుందట. సాధారణంగా మనం ఇళ్లలో 'క్షమాపణ' అడగడం నేర్పిస్తాం. అంటే చేసిన తప్పు ఏమిటో తెలిసేలా చేస్తాం. అది సరిపోదు. 'క్షమించడాన్నీ' నేర్పించాలి.

◗ సరేలే చిన్న విషయమని వదిలేయడం, నాది నాకు తిరిగొచ్చిందిగా చాలు.. క్షమించడం వెనకున్న పరమార్థమిదేగా! ఈ లక్షణం అలవడటం పిల్లల్లో పరిపక్వతకు నిదర్శనం. అంతేకాదు ప్రతి విషయాన్నీ అవతలి వ్యక్తి కోణం నుంచి కూడా ఆలోచించే నైపుణ్యం అలవడుతుంది. ఇవి బంధాన్ని బలపరచడమే కాదు మానసిక ప్రశాంతతా చేకూరుస్తాయి. అందుకే ఈ లక్షణాన్ని చిన్నతనం నుంచే నేర్పించమంటున్నారు నిపుణులు.

◗. పిల్లల గొడవే తీసుకోండి. ఒకరికి సారీ చెప్పమనీ, మరొకరికి సారీ చెప్పాడుగా క్షమించెయ్ అనీ ఊరుకోవద్దు. తీసుకోవడానికి కారణం అడుగుతూనే క్షమ వల్ల లాభాలను చెప్పగలగాలి. ఇలా చేస్తుంటే వాళ్లే నెమ్మదిగా ఆలోచించడం మొదలుపెడతారు. అయితే ఇది ఏం చేసినా సర్దుకుపోయేలా



ఉండకూడదు. అందుకే తనెంత బాధ పడ్డాడో చెబుతూనే క్షమించడానికి కారణాన్నీ వివరించమనండి. అప్పుడే మళ్లీ మళ్లీ తప్పు చేయకుండా ఉంటారు. దేనికి క్షమించాలి. ఏ విషయంలో అవతలి వ్యక్తికి దూరంగా ఉండాలన్న దానిపైనా స్పష్టత ఇచ్చినవారవుతారు.

◗ ఎన్ని చెప్పినా మీరూ పాటిస్తుంటేనే పిల్లలూ మిమ్మల్ని అనుసరిస్తారు. చిన్న చిన్న వాటికి కోప్పడినా.. వాళ్ల సారీ చెప్పగానే 'సరే.. క్షమించేశా' అన్న మాట తప్పక ఉపయోగించండి. అప్పుడే వాళ్లపై బలమైన ముద్ర పడుతుంది.

# చేతుల అందానికి..

◗ ఒక స్పూన్ రోజ్‌వాటర్‌లో రెండుచుక్కలు గ్లిజరిన్ కలిపి స్నానం చేసిన తర్వాత చేతులకు మర్దన చేసుకుంటే



నలుపుపోయి నున్నగా, తెల్లగా ఉంటాయి. ◗ పెదాలు పగిలి నల్లగా వుంటే ఒక చుక్క గ్లిజరిన్ వేలుమీద వేసుకొని పూసారంటే (పెదాలమీద) పగుళ్ల పోయి గులాబీలాగా ఉంటుంది.◗ గులాబీరేకుల రసాన్ని ముక్కుల్లో పిండినచో తల నొప్పి తగ్గుతుంది.◗ రాత్రినిద్రపోయేటప్పుడు ఒక పువ్వురేకులను తింటే మోషన్ ఫ్రీగా అవుతుంది. శరీరానికి బలం, కండరాలకు శక్తిని కలగజేస్తుంది.◗ నేలమీదగానీ, ఇంకెక్కడైనాకాని నూనె ఒలికితే చేతులు జిడ్డుగా ఉండకుండా ఉండాలంటే, ఆ నేను ఒలికినచోట టేబుల్‌సాల్టును చల్లండి. పది, పదిహేను నిమి షాలు పాటుంచి, తర్వాత తుడిస్తే నూనె మరకలు కన్పించవు.

◗ మీ బంగారునగలు క్లీన్ చేయాలంటే, ఒక స్టీలు గిన్నెలో ఒక చిటికెడు పసుపు, కొద్దిగా బ్లూ డిటర్జెంట్ పౌడర్ సరిపడ నీరు పోసి దానిలో నగలు వేసి, బాయిల్ అయ్యాక టూత్‌బ్రష్‌తో బ్రష్‌చేస్తే కొత్త వాటిలా తళతళలాడ్తాయి.

◗ కరేపాకు నిల్వ ఉండాలంటే ఒక సీసాలో వేసి మూతపెడితే నిల్వ ఉంటుంది.


చెలి చిట్కా



భోజనాల బల్లమీద ఈగలు ముసురుతుంటే ఉప్పు, పసుపు కలిపిన నీళ్లలో ముంచిన వస్త్రంతో తుడిచి చూడండి. ❑

# ఈ నూనెలతో నిగారింపు

అందంగా కనిపించేందుకు ఎన్నో ప్రయత్నాలు చేస్తుంటాం. ఇందుకోసం బ్యూటీ పార్లకీ వెళ్తుంటాం. బదులుగా ఈసారి ఈ వంటింటి పదార్థాల నూనెలను ఉపయోగించి చూడండి.మార్పు మీకే కనిపిస్తుంది.



◗ రెండు కప్పుల ఉసిరిపొడిలో కప్పు పెరుగు, అరచెక్క నిమ్మరసం కలిపి తలకు ప్యాక్ వేస్తే వెంట్రుకలు మృదువుగా మారతాయి. దాంతో పాటు చుండ్రు సమస్య తగ్గుతుంది.

◗ అరకప్పు నువ్వుల నూనెలో గుప్పెడు గులాబీ రేకలు, చెంచా మెంతులు వేసి మరిగించండి. ఈ మిశ్రమాన్ని ఒంటికి నలుగులా రాసి మర్దన చేస్తేసరి. ఇలా రోజూ చేస్తుంటే చర్మ ఛాయ మెరుగుపడుతుంది.

◗ పావు కప్పు బాదం ముద్దకు కొద్దిగా వట్టివేళ్లపొడి, చెంచా కస్తూరి పసుపు, రెండు చెంచాల ఆముదం కలిపి పేస్ట్‌లా చేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని మెడ, చేతులు, ముఖానికి రాసి చేతుల్ని నీళ్లతో తడుపుతూ మృదువుగా మర్దన చేయాలి. ఇలా చేస్తే మృతకణాలు తొలగి చర్మం నునుపుగా మారుతుంది. అంతో పాటు చుండ్రు సమస్య తగ్గు తుంది. ◗ కోడిగుడ్డు తెల్ల సొనలో కాస్త ఆలివ్ నూనె, చెంచా నిమ్మరసం వేసి బాగా గిలకొట్టాలి. దాన్ని జుట్టు కుదుళ్ల నుంచి చివర్ల వరకూ పట్టించి అరగంటయ్యాక కడిగేస్తే చాలా పోషణ అందుతుంది. వెంట్రుకలు రాలే సమస్య తగ్గుతుంది. ◗ బయట ఎక్కువగా తిరిగే వారు. ఇంటికి వచ్చాక బొప్పాయి గుజ్జులో కొన్ని పాలు కలిపి ముఖానికి ప్యాక్ వేసుకుంటే.. చర్మానికి ఉపశమనంకలుగుతుంది. ముడతలు రావు. ❑

# చిన్న పిల్లలై పోదామా !

అందరం అలా కూర్చొని చిన్ననాటి కబుర్లు పంచుకుంటోంటే తెలియకుండానే ముఖంపై చిరునవ్వు వచ్చేస్తుంది కదూ! కొత్త దుస్తులు ప్రయత్నించాలన్నా, స్నేహితులకు సమయం కేటాయిద్దామన్నా మనకు గుర్తొచ్చేది పనే! ఏమంటే.. ఇంకా చిన్న పిల్లలమా అని మనకు మనమే సర్ది చెప్పేసుకుంటాం. కాస్త బాధ్యతల్ని పక్కన పెట్టి మనలోని పిల్లల్ని తట్టిలేపుదామా?

**కారణం లేకుండా ..** చివరిసారి బాగా ఆనందించిన సందర్భమేది? చాలాసేపు పట్టిందా? మనకు ఉత్సాహం, పట్టలేని సంతోషం కావాలంటే ఒక గట్టి కారణం కావాలనుకుంటున్నాం. మంచి ర్యాంకు, ఉద్యోగం, భర్త, పిల్లలు, వాళ్ల ర్యాంకులు ఇలా ఆనందంగా ఉండాలంటే ఏదో సాధించాలి అనుకోవడమూ సమస్యే. చిన్నారులను చూడండి. అవతలి వారి పలకరింపు కూడా వాళ్లలో నవ్వులు పూయించగలదు. కాబట్టి, వాళ్లని అనుసరించి ప్రతిదానిలో ఆనందాల్ని వెతుక్కోండి.



**చెప్పేయండి..** భయం తెలియ నప్పుడు చుట్టూ ఆనందమే. పెరిగేకొద్దీ ఎవరేమనుకుంటారో అనే భయాన్ని పెంచేసుకుని ఆందోళన చెందుతుంటాం. ఇవన్నీ ఆలోచిస్తూ కూర్చొంటే మన ఆలోచనల్ని పంచుకునే తీరికెక్కడిది? చిన్నతనాన్ని గుర్తుచేసుకోండి. ఎప్పుడైనా ఇలా ఆలోచించామా? లేదు కదా! తిరిగి పాటించేయండి.

**మర్చిపోదాం ...** మనసుల మధ్య గోడలు పిల్లలకు తెలియదు. కోపం, గిల్లికజ్జాలు ఏవైనా కొదిద్దసేపే! ఎందుకంటే సారీ చెప్పేయగానే మన ఫ్రెండేగా అనేసుకుంటాం, క్షమించేస్తాం. అక్కడ కోపాన్ని వాళ్లపై ప్రేమ జయిస్తోంది. ఇప్పుడేమో అహం అడ్డొస్తుంది. నేనే ఎందుకు తగ్గాలనుకుంటాం. ఇంట్లో వాళ్ల విషయంలో అలా ఆలోచించం కదా! అందరి విషయంలోనూ అలాగే ఉంటే సరి. మనసుకెంత హాయో మీరే గమనిస్తారు.

**ఈ క్షణం ..** ఆకలేస్తే అమ్మ చుట్టూ తిరగడం, ఏదైనా కావాలనిపిస్తే నాన్నను కాకా పట్టడం, తోబుట్టువులతో ఆటలు. ఎంత సింపుల్ జీవితం పిల్లలది. రేపేమిటన్న బెంగే ఉండదు వాళ్లకి. మనమే.. రేపు గురించి ఆలోచిస్తూ ఈ రోజు మరచిపోతుంటాం. కడుపున పుట్టిన వాళ్లకోసం, ఇంటికోసం అంటూ కూడబెడుతూనే కూర్చోవద్దు. జాగ్రత్త మంచిదే. ఈ దగ్గరికొచ్చే సరికే అన్నీ అనవసరం అనుకోవద్దు. స్నేహితుల్ని కలవండి. టూర్ వేయాలనిపించిందా వెళ్లండి. నచ్చింది తినండి. అన్నిసార్లూ కుదరకపోయినా కొన్ని సార్లయినా ఆ సంకెళ్లను తొలగించుకుంటేనే జీవితాన్ని అనుభవించినట్లు, చేద్దామా మరి? ❑

# వేప.. శ్రీమహాలక్ష్మి !

శతాయుర్వజ్ర దేహాయ
సర్వసంపత్కరాయచ
సర్వారిష్ట వినాశాయ
నింబకుసుమ భక్షణం !!

ఆరోగ్యమే మహా భాగ్యం.. అందుకే వేప లక్ష్మీ స్వరూప మైంది. చెట్టంతా చేదైనా ఎన్నో ఔషధ విలువలు నిక్షిప్తం చేసుకుని ఇంటింటా ఉండాల్సిన దైవ వృక్షమైంది. అత్యంత ప్రాచీన కాలం నుంచి భారతీయుల జీవనంలో ముఖ్యభాగమైన వేపను గురించిన విశేషాలు వరాహ మిహిరుడు, శుశ్రుతుడి రచనల్లో చరక సంహితలో మనకు కనిపిస్తాయి. వేపను లక్ష్మీ స్వరూపంగా భావించడం వెనుక ఓ పురాణగాథను చెబుతారు. ఓసారి శివపార్వతులు ఏకాంతంగా ఉన్న సమయంలో అగ్నిదేవుడు అక్కడకు వచ్చాడు. దీంతో కోపోద్రిక్తురాలైన పార్వతీదేవి 'మా ఏకాంతానికి భంగం కలిగించింది దేవతలే. వాళ్లంతా వృక్షాలుగా మారిపోవుదురుగాక అని శపించింది. దీంతో దేవతలంతా వివిధ వృక్షాలుగా అవతరించారు. వారిలో శ్రీమహావిష్ణువు



అశ్వత్థవృక్షంగా, ఆయన దేవేరి లక్ష్మీదేవి వేపచెట్టుగా మారినట్లు కథనం. వేపకు సంస్కృతంలో నింబ వృక్షం అని పేరు. ఇంకా అరిష్ట, క్రిమిఘ్న, పిచుమర్ద అనే పేర్లున్నాయి. ఆరోగ్యాన్ని ప్రసాదించడంలో సూర్యభగవానునితో సమానమైన శక్తి ఉంది. కాబట్టి రవిసన్నిభ అనే పేరు వచ్చింది. తన నీడ వల్ల శ్రమను దూరం చేస్తుంది. కాబట్టి సుమన అనే పేరు వచ్చినట్లు కథనం. బహిరంగ ప్రదేశాల్లో, పెరట్లో, తోటల్లో అయిదు చెట్లు ఉండాలని వరాహ మిహిరుడు పేర్కొన్నాడు. అందు లో వేప ఒకటి, అశోక, శిరీషం (దిరిసెన), పున్నాగ (పొన్న), ప్రియాంగు.. మిగిలిన చెట్లు, వీటిలో వేటికవే ఎన్నో ప్రయోజ నాలనిస్తాయి. ఉగాది నాటి విధుల్లో నింబ కుసుమ (వేప పువ్వు) భక్షణం ప్రధానమైందని చెబుతారు. ❑

ఆధ్యాత్మికం

## మెస్సీ కొడుకు మహాతుంటరి!

**దోహా:** ఖతార్‌లోజరుగుతున్న అంతర్జాతీయ ఫుట్‌బాల్‌టోర్నీలో అర్జంటీనాస్టార్ లియోనల్ మెస్సీ కొడుకు అల్లరికింగ్ అయ్యాడు. ఆస్ట్రేలియాతోజరిగిన ప్రీక్వార్టర్స్ మ్యాచ్‌కు మెస్సీ భార్య ఆంటోనలిలా రొక్కుజో తన కుమారుడితో హాజరయింది. మ్యాచ్‌లో 35వ నిమిషంలో మెస్సీ గోల్‌చేసినపుడు కొడుకుతో సంతోషం పంచుకున్న ఆంటోనిలా మెస్సీకి ఫ్లైయింగ్‌కిస్



ఇచ్చింది. అయితే ఆ తర్వాత కాసేపటికే మెస్సీ కొడుకు తనలోని తుంటరితనాన్ని బైటికి తీసాడు. నోటిలో ఉన్న చూయింగ్ గమ్‌ను బయటకు తీసి ఎదురుగా ఉన్న ఫ్యాన్స్‌పైకి విసిరేసాడు. ఈ చర్యతో షాక్ తిన్నవాళ్లు వెనక్కితిరిగిచూడడదా చేసింది మెస్సీ కొడుకు అని తెలుసుకుని ఏమీ అనలేకపోయారు. అయితే తల్లి ఆంటోనిలా రొక్కుజోమాత్రం కొడుక్కి చీవాట్లుపెట్టింది. ఇందుకు సంబంధించినవిడియో ఇపుడు సోషల్‌మీడియాలో వైరల్ అయింది. ఫ్యాన్స్ ఫన్నీకామెంట్స్ వెల్లువెత్తించారు. మెస్సీ వారసుడు అంటున్నారు. ఆతడి లక్షణాలు ఒక్కటికూడా రాలేదు. పిల్లాడి వల్ల చాలా ముప్పు వెంటనే స్కూలుకు పంపిం చేయండి వాళ్ల నాన్నకనిపించేసరికి ఆతనిపై వేద్దామనుకున్నాడు.

కానీ మిస్ అయిపోయింది అంటూపే ర్కొన్నారు. ఇకప్రీక్వార్టర్స్‌లో ఆస్ట్రేలియాను 2:1తేడాతోఓడించిన మెస్సీ జట్టు ఈనెల 10న జరగనున్న క్వార్టర్‌ఫైనల్‌లో నెదర్లాండ్స్‌తో తలపుడుతుంది. ఇకాస్ట్రేలియాతో మ్యాచ్ మెస్సీ కెరీర్‌లో వెయ్యోమ్యాచ్. ఈమ్యాచ్‌లో గోల్‌చేసిన మెస్సీదిగ్గజం మరడోనారికార్డు బద్దలుకొట్టాడు.

## పీలే రికార్డుబ్రేక్‌చేసిన ఎంబాపే



**దోహా:** ఖతార్‌వేదికగాజరుగుతున్న ఫిఫా వరల్డ్‌కప్ నాకౌట్‌మ్యాచ్‌లు రికార్డులతో హోరెత్తిపోతున్నాయి. ప్రీక్వార్టర్‌ఫైనల్‌లో ఫ్రాన్స్ స్టార్‌ప్లేయర్ కిలియన్ ఎంబాపే డబుల్ గోల్స్‌తో చెలరేగాడు. ఈ టోర్నీలో ఆతడు ఇప్పటికే ఐదు గోల్స్ కొట్టాడు. గత టోర్నీలో నాలుగుసాధించాడు. ఫిఫా వరల్డ్‌కప్స్‌లో అత్యధిక గోల్స్‌చేసిన ఆటగాళ్ల జాబితాలో అర్జంటీనా దిగ్గజం డీగో మర డోనా, పోర్చుగల్ కెప్టెన్ క్రిస్టియానో రొనా ల్డోలను అధిగమించాడు. ప్రస్తుతం అర్జంటీనా స్టార్ లియోనల్ మెస్సీతో కలిసి జాయింట్‌గా 9 గోల్స్‌తో ఉన్నాడు. ఈ రికార్డుతో పాటు బ్రెజిల్ దిగ్గజం పీలేపేరిట 60ఏళ్లుచెక్కుచెదరకుండా ఉన్న మరో రికార్డునుకూడా ఎంబాపే బ్రేక్‌చేసాడు. అదేమిటంటే 24 ఏళ్లలోపే ప్రపంచకప్ టోర్నీల్లో ఎక్కువ గోల్స్‌చేసిన ఫుట్‌బాలర్‌గా రికార్డుసాధించాడు. పీలే 24 ఏళ్లలోపు మూడు గోల్స్‌సాధించాడు. ఈ రికార్డు 60 ఏళ్లుగా చెక్కుచెదరలేదు. ఇపుడు ఎంబాపే 23 ఏళ్లకే తొమ్మిది గోల్స్‌తో కొత్తచరిత్ర రాసాడు. ఆతనితోపాటు ఒలివర్ గిరౌడ్‌కూడా ఓగోల్‌సాధించడంతో ప్రీక్వార్టర్ ఫైనల్‌లోఫ్రాన్స్ 3:1తో పోలెండ్‌జట్టును ఓడించింది. ఒలివర్ గిరౌడ్ 44వ నిమిషంలో గోల్‌సాధించగా ఎంబాపే 74, 91వ నిమిషంలో రెండు గోల్స్ రాబట్టాడు. పోలెండ్ తరపున రాబర్ట్ లావెండోస్కీ అదనపు సమయం తొమ్మిదోనిమిషంలో ఏకైక గోల్ అందించాడు.




## తొలిటెస్ట్‌లో ఇంగ్లండ్

# అద్భుత విజయం

## 74 పరుగుల తేడాతో పాక్ ఓటమి

**రావల్పిండి:** పాకిస్థాన్‌లోజరిగిన తొలిటెస్టులో ఇంగ్లండ్‌జట్టు అద్భుత విజయం సాధించింది. చివరిరోజు విజయం ఇరుజట్లమధ్య ఊగిసలాడింది. చివరికి ఇంగ్లండ్ పుంజుకుని పాక్ ఫ్యాన్స్‌కు నిరాశమిగిల్చింది. 74 పరుగులతో ఇంగ్లండ్ విజయం సాధించింది. భారీ స్కోర్లు నమోదయిన ఈ మ్యాచ్‌లో దూకుడుగా ఆడిన ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్‌లో 657 పరుగులుచేసింది. తొలిరోజే నలుగురు బ్యాటర్లు సెంచరీలతో 506 పరుగులుచేసి ప్రపంచరికార్డు సాధించింది. పాక్ కూడా తొలి ఇన్నింగ్స్‌లో ధీటుగానే బదులిచ్చింది. 579 పరుగులుచేసి ఆలౌట్ అయింది. ఆజట్టులో ముగ్గురు బ్యాటర్లు సెంచరీలుచేసారు. 78 పరుగులు తొలి ఇన్నింగ్స్ ఆధిక్యంతో రెండో ఇన్నింగ్స్ మొదలుపెట్టిన ఇంగ్లీస్‌జట్టు 35.5 ఓవర్లలోనే 264 పరుగులుచేసి నాలుగోరోజు ఇన్నింగ్స్ డిక్లేర్‌చేసింది. ఇదొక సాహసమనే చెప్పాలి. టి20 ప్రపంచకప్ విశ్వవిజేతగా పాజిటివ్ మైండ్‌తో పాక్ గడ్డపై అడుగుపెట్టిన ఇంగ్లండ్ జట్టు ఈ టెస్టులో విజయంపై అలా తన ఆత్మవిశ్వాసం ప్రకటించింది. 364 పరుగుల లక్ష్యంతో చివరి ఇన్నింగ్స్ ప్రారంభించిన పాకిస్థాన్ నాలుగోరోజు ఆటముగిసేసమయానికి 80 పరుగులుచేసి రెండు కీలక వికెట్లు కోల్పోయింది. చివరిరోజు పాకిస్థాన్ విజయానికి 263 పరుగులు అవసరం కాగా ఇంగ్లండ్ గెలవాలంటే 8 వికెట్లు పడేయాల్సిన పరిస్థితి. చివరిరోజు ఆట ఆరంభంలోనే ఇమామ్ ఉల్‌హక్ వికెట్‌తీసిన ఇంగ్లండ్ బౌలర్లు పాక్‌ను ఒత్తిడిలోకి నెట్టారు. అయితే ఆ తర్వాత రిజ్వాన్ 46, షకీల్ 76 జోడీ నాలుగో వికెట్‌కు 87 పరుగులు జోడించి సవాల్‌విసిరింది. తర్వాత రిజ్వాన్, షకీల్ ఇద్దరూ 22 పరుగుల వ్యవధిలో ఔట్ కావడంతో 198 పరుగులకే ఐదు వికెట్లు నష్టపోయి పాక్ ఒత్తిడిలోపడింది. తర్వాత అజహర్ ఆలీ, ఆఘా సల్మాన్‌లు జాగ్రత్తగా ఆడినట్లే కనిపించినా తర్వాత తడబడ్డారు. చివరిరోజుచివరి సెషన్‌లో ఇంగ్లండ్‌పేసర్లు అద్భుతంగా బౌలింగ్‌చేసారు. బ్యాటింగ్ పిచ్‌పై బంతిని ఇరువైపులా స్వింగ్ రాబట్టి ఫలితం సాధించారు. ఇంగ్లండ్ జట్టును గెలుపు తీరాలకు చేర్చారు. ఆ జట్టు ప్రధానపేసర్లు ఆండర్సన్, రాబిన్సన్ తలో నాలుగు వికెట్లు తీసి పాక్‌జట్టు పతనం శాసించారు. పాక్ గడ్డపై ఇంగ్లండ్‌కు ఇది కేవలం మూడో టెస్టుమ్యాచ్ కావడం విశేషం. అత్యంత నిస్సారమైన పిచ్‌పై ఇంగ్లండ్ సాహసంచేసి విజయం సాధించింది. పది వికెట్లకు తగినంతసమయం కావాలనేప్రయత్నంలో గెలుపును పణంగా పెట్టేందుకు సిద్ధం అయ్యారు. అనుకున్న సమయంలో చివరి వికెట్‌ను నేలకూల్చి గెలుపుసంబరాల్లో మునిగిపోయారు. నరాలుతెగే ఉత్కంఠమధ్య పాకిస్థానీ ప్రేక్షకులు ఓటమి భారంతో తల్లడిల్లారు.

## అండర్19 జట్టుకెప్టెన్‌గా షెఫాలీవర్మ



**న్యూఢిల్లీ:** ఐసిసి మహిళల అండర్19 ప్రపంచ కప్ అరంగేట్రసీజన్‌లో పాల్గొనే భారత జట్టును బిసిసిఐ ప్రకటించింది. 15 మంది సభ్యులతో కూడిన జట్టుకు టీమిండియా యువ బ్యాటర్ షెఫాలీవర్మను అండర్19 మహిళల జట్టు కెప్టెన్‌గా ఎంపికచేసింది. ఇప్పటికే షెఫాలివర్మ అంతర్జాతీయ క్రికెట్‌లో అరంగేంట్రం చేసి టి20 ప్రపంచకప్‌కూడా ఆడేసింది. అయితే ఆమె వయసు ఇంకా 19 ఏళ్లుపూర్తికాకపోవడంతో బిసిసిఐ అండర్19 జట్టుకు ఎంపికచేసింది. షెఫాలీ మాదిరే సీనియర్ వికెట్‌కీపర్ రిచాగోష్ సైతం జట్టులోస్థానం దక్కించుకుంది. వైస్ కెప్టెన్‌గా శ్వేతా సెహ్రావత్ ఎంపిక కాగా తెలంగాణ అమ్మాయి గొంగడి త్రిషకు అవకాశం దక్కింది. ఐసిసి అండర్19 ప్రపంచకప్‌లో భాగంగా తొలి ఎడిషన్‌లో 16 జట్లు పాల్గొంటాయి. దక్షిణాఫ్రికా వేదికగా 2023 జనవరి 14నుంచి 29వరకూ ఈ టోర్నీ జరుగుతుంది. గ్రూప్‌డిలో టీమిండియాతోపాటు దక్షిణాఫ్రికా, యుఎఇ, స్కాట్లాండ్‌లున్నాయి. ఒక్కోగ్రూపునుంచి టాప్3లో నిలిచిన జట్లు సూపర్‌సిక్స్ రౌండ్‌లో ఎంట్రీకి ఇస్తాయి. ప్రతిగ్రూపుండి మొదటి రెండుస్థానాల్లో నిలిచిన జట్లు జనవరి 27న జరగనున్న సెమీఫైనల్స్‌కు చేరుకుంటాయి. ఈ మెగా టోర్నీకి ముందు దక్షిణాఫ్రికా వేదికగా ఆ జట్టు అండర్19 జట్టుతో షెఫాలీసేన ఐదు మ్యాచ్‌ల టి20 సిరీస్ ఆడనుంది. ఈ సిరీస్‌కు సంబంధించిన జట్టునుకూడా బిసిసిఐ ప్రకటించింది. దక్షిణాఫ్రికాతో టి20కి ఎంపికైన జట్టు షెఫాలివర్మ, శ్వేతా సెమ్రావత్, రిచాగోష్, గొంగడి త్రిష, సౌమ్యతివారి, సోనియా మెహ్దియా, హర్లీగాలా, హర్షితా బసు, సోనం యాదవ్, మన్నత్ కశ్యప్, అర్జనాదేవి, పర్షవిచోప్రా, టిటాస్ సధు, పలక్‌నాజ్, షబ్నమ్ ఎండి, షికా, నజ్లా, యశశ్రీలున్నారు. ఇక అండర్19 ప్రపంచ కప్‌జట్టులో షెఫాలీ, శ్వేతా సెహ్రావత్; రిచాఘోష్, గొంగడి త్రిష, సైమ్యతివారి, సోనియా మోహ్దియా, హర్లీగాలా, హర్షితా బసు, సోనమ్ యాదవ్;మన్నత్ కశ్యప్, అర్చనాదేవి, పర్షవిచోప్రా, టిటాస్‌సధు, ఫలక్‌నాజ్, షబ్నమ్ ఎండిలున్నారు.





## వన్డేసిరీస్‌నుంచి పంత్‌ను రిలీజ్‌చేసిన బిసిసిఐ

**ఢాకా:** బంగ్లాదేశ్‌తో తొలివన్డేలో భారత జట్టు వికెట్‌కీపర్‌గా కెఎల్‌రాహుల్ వ్యవహరించాడు. అప్పటివరకూ రిషబ్‌పంత్ ఈమ్యాచ్‌లో ఆడతాడని అంతా అనుకున్నారు. కానీ టాస్ సమయంలో పంత్ ఆడటంలేదని తేలింది. పంత్‌గురించి తనకు కూడా ముందుగా ఎలాంటి సమాచారం లేదని ఈసందర్భంగా రాహుల్ వెల్లడించాడు. నాక్కూడా ఈ విషయం డ్రెస్సింగ్ రూమ్‌లోనే తెలిసింది. సడెన్‌గా పంత్ ఆడటంలేదని చెప్పారు. తనను రిలీజ్‌చేస్తున్నామని చెప్పారు. ఎందుకు ఏమిటి అనే కారణాలు నాకు తెలీదు. ఈ ప్రశ్నలకు మెడికల్‌టీమ్ అయితే సరైన సమాధానం ఇస్తుందన్నాడు. అదేసమయంలో ఏడాదిగా తాముఎక్కువ వన్డేలు ఆడలేదని, ఆడినవాటిలో తాను నాలుగైస్థానాల్లో బ్యాటింగ్‌చేసానన్నాడు. అలాగే వికెట్‌కీపింగ్‌చేసే విషయంలో తాను ఎప్పుడూ సిద్ధంగా ఉంటానని, జట్టు ఎప్పుడు ఆబాధ్యతలు తీసుకోమన్నా తీసుకుంటానన్నాడు. మ్యాచ్‌కుముందు డ్రెస్సింగ్‌రూమ్‌లోనే పంత్ ఆడటంలేదని అందరికీ తెలిసిందన్న రాహుల్ నాకు డ్రెస్సింగ్‌రూమ్‌లో కూడా పంత్‌కనిపించలేదు. ఏమైందని అందరూ అడిగామని, అప్పుడే ఆతడిని రిలీజ్‌చేసినట్లు తెలిసిందని, మేం మ్యాచ్‌పై ఫోకస్‌పెట్టాల్సి ఉన్నందున ఎక్కువగా చర్చించలేదన్నాడు. టాస్‌ముగిసిన తార్వతనే బిసిసిఐ పంత్ ఆడటంలేదన్న ప్రకటన విడుదలచేసింది. మెడికల్‌సమస్య కారణంగా పంత్ ఈ వన్డేసిరీస్ ఆడటంలేదని, టెస్టుసిరీస్‌నాటికి జట్టుతోకలుస్తాడని బిసిసిఐ వెల్లడించింది. ఆతడి స్థానంలో ఇషాన్‌కిషన్ ఉన్నప్పటికీ రాహుల్‌కు కీపింగ్ ఛాన్స్ ఇచ్చారు.

## మూడు నెలల గరిష్టానికి సేవల రంగం

**న్యూఢిల్లీ, డిసెంబరు 5:** ద్రవ్యోల్బణ ఒత్తిళ్లు నెమ్మదిస్తున్న తరుణంలో ఈ యేడాది నవంబరు నెలకు సంబంధించి భారత సేవల రంగ కార్యకలాపాలు పుంజుకున్నాయి. బలమైన దేశీయ డిమాండ్ కారణంగా నవంబర్‌లో సేవల రంగ పిఎంఐ సూచి మూడు నెలల గరిష్టస్థాయికి చేరుకుందని ఓ సర్వే తెలిపింది. నవంబర్‌లో ఎస్‌అండ్‌పి గ్లోబల్ ఇండియా సర్వీసెస్ పర్చేజింగ్ మాన్యు ఫారింగ్ ఇండెక్స్ (పిఎంఐ) వ్యాపార కార్యకలాపాల సూచి 56.4 పాయింట్లకు మెరుగు పడింది. అంతకుముందు అక్టోబర్‌లో పిఎంఐ సూచి 55.1 పాయింట్లుగా నమోదైంది. గత మూడు నెలల్లో కొత్త ఆర్డర్లు వరుసగా 16వ నెలలోనూ గణనీయంగా, వేగవంతంగా పెరగడం, సానుకూల గిరాకీ, అమ్మకాలు ఊపందుకోవడంతో పిఎంఐ సూచి బలమైన వృద్ధిని సూచిస్తోందని సర్వే పేర్కొంది. ప్రస్తుత త్రైమాసికంలో డిమాండ్ పెరగడంతో ఈ రంగంలో



ఉపాధి పెరిగిందని గ్లోబల్ మార్కెట్ ఇంటిలిజెన్స్ ఎకనమిక్స్ అసోసియేట్ డైరెక్టర్ పొలియానా డి లిమా అన్నారు. సాధారణంగా పిఎంఐ సూచి 50కిపైగా ఉంటే వృద్ధిగానూ, 50కి దిగువన ఉంటే క్షీణతగానూ పరిగణిస్తారనే విషయం విదితమే. ఇదే సమయంలో ఇన్‌పుట్ ఖర్చులు గణనీయంగా పెరిగాయని సర్వే పేర్కొంది. గతనెల ఈయేడాది జులై తర్వాత అత్యధికంగా నిర్వహణ ఖర్చులు పెరిగాయని నివేదిక తెలిపింది. రాణా ఖర్చులతో పాటుఇంధన, ఆహార, ప్యాకేజింగ్, ప్లాస్టిక్, విద్యుత్ ఉత్పత్తులకు ఎక్కువ వ్యయం నమోద యినట్లు కంపెనీ వెల్లడించింది.

## ఇక ఔషధాలపై క్యూఆర్ కోడ్: కేంద్రం ఆదేశాలు

**న్యూఢిల్లీ, డిసెంబరు 5:** ప్రస్తుతం ఎందులోనైనా నకిలీల బెడద పెరిగిపోతోంది. ఈ నకిలీల బెడద మందుల్లో కూడా ఉంది. ఈ మధ్య చాలా మెడిసన్స్ నకిలీవి వస్తున్నాయి. నకిలీపై




ఉక్కుపాదం మోపడానికి కేంద్రం ఓ నిర్ణయం తీసుకుంది. అదే ఔష ధాలపై క్యూఆర్ కోడ్ ముద్రించాలని నిర్ణయించింది. ఇందుకు సంబంధించి ఫార్మా కంపెనీలకు ఆదేశాలు జారీచేసింది. మందులపై క్యూఆర్ కోడ్ ముద్రించడం 2023 ఆగస్టు 1 నుంచి అమల్లోకి రానుంది. ఔషధాలను తయారుచేసే అన్ని ఫార్మా కంపెనీలకు ప్రభుత్వం ఈ ఉత్తర్వులు ఇచ్చింది. దీంతో మార్కెట్‌లో విక్రయిస్తున్న నకిలీ మందులను నియంత్రించవచ్చని కేంద్రం పేర్కొంది. ప్రస్తుతం కేవలం 300 పెద్ద ఫార్మా కంపెనీలను మాత్రమే తమ మందులపై బార్‌కోడ్‌లు పెట్టాలని కేంద్రం ఆదేశించింది. ఇందులో అల్లెగ్రా, డోలో, ఆగ్మెంటిన్, సారిడాన్, కాల్పోల్, థైరోనార్మ్ వంటి బ్రాండ్ పేర్లు ఉన్నాయి. ఈ తర్వాత క్రమంగా అన్ని కంపెనీలకు విస్తరించాలని నిర్ణయించింది. జూన్ 2022 నెలలో, ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఈ విషయంపై వారి అభిప్రాయాన్ని కోరుతూ ఒక నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. అనంతరం ప్రజల నుంచి వచ్చిన సూచనల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నారు. డ్రగ్ అండ్ కాస్మెటిక్స్ చట్టంలోని రూల్ 96లోని హెచ్2 ప్రకారం, ఇప్పుడు 300 ఔషధ కంపెనీలు తమ ప్రాథమిక, ద్వితీయ శ్రేణిలో బార్‌కోడ్ లేదా క్యూఆర్ కోడ్‌ను ఉంచాల్సిందే. ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక ప్రకారం, ప్రపంచంలోని మధ్యతరగతి, తక్కువ-ఆదాయ దేశాలలో నకిలీ మందుల వ్యాపారం చాలా వేగంగా అభివృద్ధి చెందుతోంది. ఇది ప్రజల ఆరోగ్యంపై చాలా చెడు ప్రభావం చూపుతుంది. అందుకే ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. మందులపై వచ్చే క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయడం వల్ల ఔషధం పేరు, సాధారణ పేరు తెలుస్తుంది. బ్రాండ్‌పేరు, ఫార్మా కంపెనీ పేరు, చిరునామా, డ్రగ్ బ్యాచ్ నంబర్, ఔషధం ఏ రోజు తయారు చేశారు, ఔషధం చివరి గడువు తేదీ, ఫార్మాస్యూటికల్ కంపెనీ లైసెన్స్ నంబర్ తెలుస్తుంది.

## అమెజాన్ టార్గెట్ 20వేల మంది ఉద్యోగులు!

**వాషింగ్టన్, డిసెంబరు 5:** ఇ-కామర్స్ దిగ్గజం అమెజాన్ మరో బాంబు పేల్చింది. టాప్ మేనేజర్లు సహా 20వేల మందికి ఉద్వాసన పలికేందుకు సిద్ధమవుతున్నట్లు తెలిసింది. గత నెలలో ఉద్యోగుల తొలగింపు ప్రక్రియ ప్రారంభించిన అమెజాన్, కార్పొరేట్, టెక్నాలజీ పని చేస్తున్న సుమారు 10వేల మంది ఉద్యోగులను తగ్గించాలని యోచిస్తున్నట్లు పలు నివేదికలు చెబుతున్నాయి. దీనికి రెట్టింపు సంఖ్యలో పింక్ స్లిప్ ఇవ్వవచ్చని అంచనా వేస్తున్నారు. తాజా నివేదికల ప్రకారం రిటైల్, క్లౌడ్ కంప్యూటింగ్ బిజినెస్ దెబ్బతో రానున్న రోజుల్లో అమెజాన్ ఉద్యోగులపై వేటు వేసేందుకు సన్నద్ధమవుతోంది. డిస్ట్రిబ్యూషన్ సెంటర్ వర్కర్లు, టెక్నాలజీ సిబ్బంది, కార్పొరేట్ ఎగ్జిక్యూటివ్‌లతో సహా రాబోయే నెలల్లో కంపెనీ అంతటా 20వేల మంది ఉద్యోగులను తొలగించాలని అమెజాన్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఆర్థిక మాంద్యం, ఆదాయల క్షీణత నేపథ్యంలో వ్యయ నియంత్రణ చర్యల్లో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నాట్లు సమాచారం. తొలగించే ఉద్యోగులకు 24 గంటల ముందు నోటీసు జారీచేయడంతో పరిహార ప్యాకేజ్‌ను సెటిల్ చేయనున్నారు. మెటా, ట్విట్టర్ వంటి టెక్ దిగ్గజాలు లేఆఫ్ స్ప్రీకి వెళ్లిన తర్వాత అమెజాన్ కూడా ఉద్యోగులను తొలగిస్తుందని న్యూయార్క్ టైమ్స్ తెలిపింది. అమెజాన్ 20వేల మంది ఉద్యోగులను తగ్గించినట్లయితే కార్పొరేట్ సిబ్బందిలో 6శాతం తొలగించినట్లు అవుతుంది. తొలగించాల్సిన ఉద్యోగుల సంఖ్యపై ఎటువంటి వివరాలను వెల్లడించకుండా తొలగింపులు జరుగుతున్నాయని నవంబరు 17న సిఇఒ అయిన ఆండీ జాస్సీ ధృవీకరించారు.

## ఐపిఒకు ఆర్ఆర్ కేబుల్!

**ముంబై, డిసెంబరు 5:** స్టాక్ మార్కెట్లకు క్రమంగా ఐపిఒల తాకిడి పెరుగుతోంది. తాజాగా ఆర్ఆర్ కేబుల్ త్వరలో ఇన్వెస్టర్ల కోసం ఐపిఒను తీసుకురానుంది. ఆర్ఆర్ కేబుల్ అనేది ఆర్ఆర్ గ్లోబల్ గ్రూప్ కంపెనీ. ఇటీవల ఈ కంపెనీ ఐపిఒ కోసం మార్కెట్ నియంత్రణ సంస్థ సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబి)కి పత్రాలను సమర్పించింది. ఇప్పుడు ఈ ఐపిఒ ద్వారా సెబి కోట్ల విలువైన ఐపిఒని తీసుకురావడానికి సన్నాహాలు చేస్తోంది. కంపెనీ ఐపిఒ 2023 సంవత్సరంలో వస్తుందని ఆర్ఆర్ కేబుల్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీగోపాల్ కాబ్రా తెలిపారు. ఈ ఐపిఒ 2023-24 ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసకం నాటికి వస్తుందని భావిస్తున్నారు. ఐపిఒ ద్వారా మార్కెట్ నుంచి రూ.11వేల కోట్లు సమీకరించాలని కంపెనీ లక్ష్యంగా పెట్టుకుంది. అ ఐపిఒ వచ్చే యేడాది అక్టోబరు-నవంబరు 2023లో వచ్చే అవకాశం ఉంది. ఇందుకోసం కంపెనీ వచ్చే యేడాది మే నాటికి అన్ని పత్రాలను మార్కెట్ రెగ్యులేటర్‌లకు సమర్పించనుంది. 2021-22 ఆర్థిక సంవత్సరంలో కంపెనీ ఆదాయాలు రూ.4,800 కోట్లు కావడం విశేషం. ఇదే సమయంలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఈ ఆదాయం 25శాతం పెరగవచ్చు. అనేక రాష్ట్రాల్లో ఆర్ఆర్ కేబుల్ వ్యాపారం కొనసాగుతోంది. గుజరాత్, కేరళ, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, పంజాబ్, హర్యానాలో ఈ కంపెనీకి ఎక్కువగా ప్రెసెన్స్ ఉంది. ఈ కంపెనీ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలలో తన వ్యాపారాన్ని విస్తరించాలనుకుంటోంది.




## ఫ్లాట్‌గా ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, డిసెంబరు 5:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం రోజంతా ఒడుదుడుకుల్లో కొనసాగి చివరికి ఫ్లాట్‌గా ముగిసాయి. సెన్సెక్స్ స్వల్ప నష్టాల్లో ముగియగా, నిఫ్టీ మాత్రం స్వల్ప లాభాల్లో ముగిసింది. ఉదయం 62,865 పాయింట్ల వద్ద ప్రారంభమైన సెన్సెక్స్ ఓ దశలో 350 పాయింట్లు నష్టపోయి 62,507 పాయింట్లకు చేరింది. చివరిక 33.90 పాయింట్లు నష్టపోయి 62,834.60 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా కేవలం 4.90 పాయింట్లు పెరిగి 18,701 పాయింట్ల వద్ద నిలిచింది. సెన్సెక్స్‌లో టాటా స్టీల్, ఎన్‌టిపిసి, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, ఇండస్ ఇండ్ బ్యాంకు, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. రిలయన్స్ ఇండస్ట్రీస్, టెక్ మహీంద్రా, డాక్టర్




రెడ్డీస్, యాక్సిస్ బ్యాంకు, భారతీ ఎయిర్‌టెల్ వంటి షేర్లు స్వల్ప నష్టాల్లో ముగిసాయి. ఆటో, ఐటి, ఫార్మా రంగాల్లో అమ్మకాలు జోరందుకున్నాయి. అదేవిధంగా ప్రభుత్వ రంగ బ్యాంకులు, రియాల్టీ, మెటల్ షేర్లలో కొనుగోళ్ల మద్దతు కనిపించింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ 58పైసలు క్షీణించి రూ.81.79 వద్ద స్థిరపడింది. మరోవైపు రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా మూడు రోజుల మానిటరీ పాలసీ కమిటీ సమావేశంపై ఇన్వెస్టర్లు దృష్టిపెట్టారు.

## వాణిజ్యం

### చమురు ధరలు పై పైకి

**ముంబై, డిసెంబరు 5:** రష్యా విక్రయించే చమురు ధరలపై జీ-7 దేశాలు విధించిన ఆంక్షలు సోమవారం నుంచి అమల్లోకి వచ్చాయి. దీంతో చమురు ధరల్లో ఒక శాతం మేరకు పెరుగుదల కనిపించింది. ఆసియా ట్రేడింగ్‌లో సోమవారం బ్రెంట్ క్రూడ్ పీపా ధర 86డాలర్లకుపైగానే ట్రేడయింది. ఒకదశలో ఇది 2.4 శాతం వరకు పెరిగి, ఆ తర్వాత తగ్గింది. ఇక వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియట్ చమురు ఫ్యూచర్ 1.1శాతం ధర పెరిగింది. మరోవైపు ఒపెక్ దేశాలు మాత్రం చమురు ఉత్పత్తి పెంచేందుకు సానుకూలంగా లేవు. గతంలో నిర్ణయించిన ప్రకారమే ఉత్పత్తి తగ్గించేందుకు కట్టుబడి ఉన్నట్లు ప్రకటించాయి. దీంతో రోజుకు 20 లక్షల పీపాల చమురు



ఉత్పత్తి కోత పడడం ఖాయమైంది. ఇది ప్రపంచ డిమాండ్‌లో రెండుశాతానికి సమానం. ఒపెక్ చమురు తగ్గింపు నిర్ణయంపై అక్టోబర్‌లోనే అమెరికాలోని శ్వేతసౌధం అసంతృప్తి వ్యక్తం చేసింది. ఒపెక్‌ప్లస్ దేశాలు రష్యాతో కలిశాయని ఆరోపించింది. మరోవైపు చైనాలో ఆందోళనల కారణంగా జీరో కొవిడ్ పాలసీలో మార్పులకు అక్కడి ప్రభుత్వం సానుకూలంగా ఉండడం చమురు మార్కెట్‌లో డిమాండ్‌కు కారణమైంది. రెండు రోజుల క్రితమే జీ-7 దేశాలు సమావేశమై రష్యా చమురుకు గరిష్టంగా 60 డాలర్లు చెల్లించాలని నిర్ణయించాయి. కానీ ఒపెక్ నిర్ణయం, చైనాలో మారుతున్న పరిస్థితులు జీ-7 దేశాల నిర్ణయం అమలుకు పెనుసవాలుగా మారనున్నాయి. ఉత్పత్తి తగ్గి, డిమాండ్ పెరిగి రష్యా నుంచి చమురు ఎగుమతి నిలిచిపోతే ధరలు మరింత పెరిగే ప్రమాదం ఉంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.